# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 92 | మంగళవారం 1-04 -2025 | పేజీలు : 12 | వెల-6


## పార్టీలో యువతకు ప్రాధాన్యం



**కష్టపడిన కార్యకర్తలకు తగిన గుర్తింపు**
**టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్**
**'ఎలమంచిలి' కేడర్‌తో సమావేశం**

"తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఇస్తాం. నేను ఇక్కడి వచ్చింది భరోసా ఇవ్వడానికి కాదు. సమస్యలను పరిష్కరించేందుకే వచ్చాను." అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మానవ వనరులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. సోమవారం అచ్యుతాపురంలోని జరిగిన తెలుగుదేశం పార్టీ ఎలమంచిలి నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైసీపీ విధ్వంస పాలనపై అందరం కలసికట్టుగా




కంచ గచ్చిబౌలి భూములు మావే: సర్కార్.. కాదు మావే: హెచ్‌సీయూ
534 ఎకరాలను 2004లోనే సర్కారుకు స్వాధీనం చేసిన వర్సిటీ
బదులుగా గోపనపల్లిలో 397 ఎకరాలు హెచ్‌సీయూకిచ్చిన సర్కారు
అప్పట్లోనే ఐఎంజీకి.. న్యాయ వివాదాలు.. ప్రభుత్వ భూములేనన్న సుప్రీం
తర్వాత ఆ భూములు టీజీఐఐసీకి.. స్వాధీనం చేసుకోవాలని సూచన
వర్సిటీ రిజిస్ట్రార్ సమ్మతితో నిరుడు సర్వే.. హద్దుల గుర్తింపు: ప్రభుత్వం
టీజీఐఐసీ చెప్పేదంతా అబద్ధం.. సర్వే జరగలే.. హద్దులూ గుర్తించలే
వెనక్కి తీసుకోవాలంటే కమిటీ ఆమోదం తప్పనిసరి: వర్సిటీ రిజిస్ట్రార్
నాడు భూములు అమ్మొద్దన్నవ్.. నువ్వు చేస్తోందేంటి రేవంత్?: కేటీఆర్

ప్రభుత్వం వేలం వేయాలనుకుంటున్న కంచ గచ్చిబౌలి భూములపై రగడ కొనసాగుతోంది! రాత్రి పగలు తేడా లేకుండా దాదాపు 50





## చోడవరం ఏఎంసీ పీఠం

# ఎవరికో?



**చైర్మన్ పదవి రేసులో పలువురు ఆశావహులు**
**తమకు అవకాశం ఇవ్వాలని 'రోలుగుంట' నేతల వినతి**
**చోడవరం మండలం నుంచి ఎమ్మెల్యే..**
**బుచ్చెయ్యపేట నుంచి రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్.**
**రావికమతం మండలం నుంచి ఎమ్మెల్సీ..**
**ఏ పదవీ లేని రోలుగుంటకు ఏఎంసీ చైర్మన్ కేటాయించాలని విన్నపం**

కూటమి ప్రభుత్వం ఇటీవల రాష్ట్రంలోని పలు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు (ఏఎంసీ) చైర్మన్‌లను నియమించగా వాటిల్లో అనకాపల్లి జిల్లాలో ఎలమంచిలి, నర్సీపట్నం వున్నాయి. ఇంకా అనకాపల్లి, చోడవరం, మాడుగుల, పాయకరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చైర్మన్‌లను నియమించాల్సి వుంది. మలి విడతలో ఈ కమిటీలకు పాలకవర్గాలను నియమిస్తారన్న సమాచారంతో ఆయా నియోజకవర్గాల్లో ఈ పదవుల కోసం పలువురు ఆశావహులు ఎదురుచూస్తున్నారు. చోడవరం నియోజకవర్గంలో నాలుగు మండలాలు వుండగా, రోలుగుంట మినహా మిగిలిన మూడు మండలాల నుంచి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కార్పొరేషన్ చైర్మన్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అందువల్ల నియోజకవర్గస్థాయి పదవి అయిన మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తమకు అవకాశం ఇవ్వాలని రోలుగుంట మండల నాయకులు కోరుతున్నారు.

ఐదేళ్ల క్రితం వరకు చోడవరం వ్యవసాయ మార్కెట్ పరిధిలో చోడవరం,మాడుగుల నియోజకవర్గాలు వుండేవి. గత వైసీపీ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఒక మార్కెట్ కమిటీ ఉండాలన్న ఉద్దేశంతో 2020లో చోడవరం నుంచి మాడుగులను విడదీసి ప్రత్యేకంగా మార్కెట్ కమిటీని ఏర్పాటు చేసింది. రెండు నియోజకవర్గాలకు విస్తరించి ఉన్న సమయంలో చోడవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ల నియామకంలో చోడవరం మండలం, లేదంటే మాడుగుల నియోజకవర్గం నేతలకే ప్రాధాన్యం లభించింది. వచ్చింది. టీడీపీ హయాంలో చోడవరం మండలానికి చెందిన పూతి కోటేశ్వరరావు, మజ్జి గౌరీశంకరరావు, వైసీపీ హయాంలో గూనూరు శంకరరావు, ఏడువాక సత్యారావు, దేవరాపల్లి మండలానికి చెందిన కిలపర్తి భాస్కరరావులకు పదవి లభించింది. ఈ నేపథ్యంలో చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు చోడవరం మండలానికి చెందిన వారు. బుచ్చెయ్యపేట మండలానికి చెందిన బత్తుల తాతయ్యబాబు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా వున్నారు.

-మిగతా2లో

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి నారా లోకేశ్



అనకాపల్లి నుంచి అచ్యుతాపురం వరకు
14 కి.మీ. పొడవైన రోడ్డు విస్తరణ
నేడు శంకుస్థాపన చేసిన నారా లోకేశ్
యువగళం పాదయాత్ర సమయంలో
స్థానిక ప్రజల విజ్ఞప్తి
వారి వినతిని గుర్తుంచుకుని నిర్మాణ
పనులకు శ్రీకారం చుట్టిన లోకేశ్
రూ.347 కోట్ల వ్యయంతో రోడ్డు
విస్తరణ

వివరాలు 2లో




# భూ దందాలో బాస్‌లు

జిల్లాల్లో అసైన్డ్ చట్టాన్ని కాపాడాల్సినవారే అడ్డగోలుగా వ్యవహరించారు. ఫ్రీహోల్డ్ అధికారాన్ని అడ్డుపెట్టుకుని లక్షలాది ఎకరాల భూములను నాడు వైసీపీ పెద్దలకు దోచిపెట్టారు. వైసీపీ ప్రభుత్వ చివరి ఏడునెలల కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా 13,59,805 ఎకరాల భూములను జిల్లా కలెక్టర్లు ఫ్రీ హెూల్డ్ చేశారు. ఇందులో 5,74,306 ఎకరాలకు చట్టాలను ఉల్లంఘించి మరీ , జిల్లాల్లో కీలక పోస్టుల్లోని కొందరు ఐఏఎస్ అధికారులు నిషేధ విముక్తి కల్పించారని రెవెన్యూ విచారణలో తేలింది. ఇందులో 2.64 లక్షల ఎకరాలకు అసలు రెవెన్యూ రికార్డులే లేకపోవడం గమనార్హం. ఇందులో ఏదో గ్యాంబ్లింగ్ జరిగి ఉండొచ్చని, లోతైన విచారణ చేస్తే వాస్తవాలు వెలుగుచూస్తాయంటూ రెవెన్యూశాఖ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించింది.

వివరాలు 2లో



అసైన్డ్ చట్టాన్ని కాపాడాల్సిన ఐఏఎసలే నాడు
అడ్డగోలుగా దోచిపెట్టారు
వైసీపీ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గారు
ఎక్కడంటే అక్కడ సంతకాలు పెట్టారు
పీవోటీ చట్టం, జీవో 596ల ఉల్లంఘన
ఏడు నెలల్లోనే 13,59,805 ఎకరాలకు 'విముక్తి'
5,74,306 ఎకరాల్లో ఉల్లంఘనల గుర్తింపు
ఇందులో రికార్డుల్లోనే లేని 2.64 లక్షల ఎకరాలు
13 జిల్లాల్లో అక్రమాలు.. టాపలో 4 సీమ జిల్లాలు
లోతైన విచారణ జరిపితే మరిన్ని వాస్తవాలు
ప్రభుత్వానికి రెవెన్యూ శాఖ సిఫారసు

## రాష్ట్రంలో రెండే రెండు బంగారు కుటుంబాలు ఉన్నాయి:



చంద్రబాబు ఎంత సంపద
సృష్టించారో చెప్పాలన్న అంబటి
పీ4 పేరుతో అందరినీ ఏప్రిల్ ఫూల్
చేశారని వ్యాఖ్య
రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కుటుంబాలే
బంగారు కుటుంబాలని విమర్శ

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మరోసారి విమర్శలు గుప్పించారు. సంపద స ృష్టిస్తామని చంద్రబాబు చెప్పారని... ఈ తొమ్మిది నెలల పాలనలో ఎంత సంపద స ృష్టించారో చెప్పాలని అన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలోని పథకాలకు కూడా

# భూదందాలో బాస్‌లు

జగన్ అండ్ కో పెట్టిన భయమో, మరేమో తెలియదుగానీ, గత ప్రభుత్వంలో కొందరు అధికారుల భూ అక్రమాలు శ్రుతి మించి సాగాయి. నాడు నేతలు కోరుకున్న భూములను అసైన్డ్ కింద చూపించి ఫ్రీ హోల్డ్ చేశారు. రికార్డులే లేని భూములను సైతం అసైన్డ్ కోటాలో నిషేధం నుంచి విడిపించారు. అసైన్డ్ చట్టాన్ని కాపాడాల్సిన అధికారులే నేతల కొమ్ముకాసి విలువైన భూములకు స్వేఛ్ఛ కల్పించారు.. ఇది ఎవరో చెబుతున్న మాట కానేకాదు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వ హయాంలో భూముల అక్రమాలపై సమగ్ర విచారణ జరిపిన రెవెన్యూశాఖ తాజాగా సర్కారుకు అందించిన నివేదికలో పేర్కొన్న వాస్తవాలివి. తహసీల్ధార్ స్థాయి నుంచి జిల్లాకు సూపర్‌బాసలు గా ఉన్న ఐఏఎసల వరకు కొందరు ఈ భూ అక్రమాల్లో తిలాపాపం తలాపిడికడు చందంగా పాత్రను పోషించారని రెవెన్యూశాఖ నిగ్గుతేల్చింది. గత జగన్ ప్రభుత్వ హయాంలో చివరి ఏడునెలల కాలంలో అసైన్డ్ భూములపై రైతులకు హక్కులు ఇచ్చేందుకు తీసుకొచ్చిన ఫ్రీ హోల్డ్ విధానంలో భారీగా అక్రమాలు జరిగిన విషయాన్ని రెవెన్యూశాఖ ఇటీవలే బయటపెట్టిన సంగతి తెలిసిందే. లోతైన విచారణ చేయగా, జగన్ ప్రభుత్వంలోని ఆరుగురు మంత్రులు, తహసీల్దార్, ఆర్డీల పాత్ర బయటపడింది. ఇదేకాదు, ఆనాడు జిల్లాకు సూపర్‌బాసలుగా పనిచేసిన కొందరు ఐఏఎసల పాత్రపైనా స్పష్టమైన ఆధారాలు బయటకొచ్చాయి. వైసీపీ నేతల రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి వేలాది ఎకరాల అసైన్డ్, ప్రభుత్వ భూములు పరాధీనం కావడంలో వారి వైఫల్యం, ఉద్దేశపూర్వక తప్పులు ఉన్నాయని రెవెన్యూశాఖ సర్కారుకు పంపిన నివేదికలో పేర్కొంది.

**కంచే చేను మేసింది.** రాష్ట్రంలో అసైన్డ్, ఇనాం, చుక్కల భూమి, షరతుగల పట్టా భూముల విషయంలో ప్రతి జిల్లా, డివిజన్, మండల స్థాయిలో గత ప్రభుత్వంలో అక్రమాలు జరిగాయి. అందులో 13 జిల్లాల పరిధిలో భారీగా అక్రమాలు చోటుచేసుకోగా, అందులో నాలుగు జిల్లాలు అగ్రస్థానంలో నిలిచాయి. ఊహించని అక్రమాలతో శ్రీ సత్యసాయి జిల్లా టాప్‌లో నిలవగా, దాని తర్వాతి స్థానం అన్నమయ్య జిల్లాదే. చిత్తూరు, తిరుపతి ఆ తర్వాతి వరసలో ఉన్నాయి. ఏతావాతా రాయలసీమలోనే అసైన్డ్ అక్రమాలు కోకొల్లలుగా చోటుచేసుకోవడం గమనార్హం. శ్రీకాకుళం, విజయనగరం, గుంటూరు, నెల్లూరు జిల్లాల పరిధిలోని కొన్ని డివిజన్లు, మండలాల్లో కూడా అక్రమంగా భూములను ఫ్రీ హోల్డ్ చేశారు. అయితే, పైన పేర్కొన్న టాప్ జిల్లాల్లో మాత్రం అతి భారీగా, లక్షల ఎకరాలను నిషేధ జాబితా నుంచి తొలగించారు. పేదలకు మేలు చేస్తున్నామనే పేరుచెప్పి నాటి వైసీపీ ప్రభుత్వంలోని కొందరు పెద్దలు, నేతలు భూములను దండుకున్నారు. ఇందుకు నాటి ప్రభుత్వంలో జిల్లాల్లో కీలక పోస్టుల్లో సూపర్‌బాసలుగా ఉన్న ఐఏఎస్ అధికారుల పాత్ర ఉందని తాజాగా నిర్ధారణ అయింది. ఆంధ్రప్రదేశ్ అసైన్‌మెంట్ చట్టం(పీఓటీ) -1977, రిజిస్ట్రేషన్ చట్టం- 1908, భూ ఆక్రమణ చట్టం-1905, చుక్కల భూము ల చట్టం-2017లను అమలు చేయాల్సింది ఆ అధికారులే. అయితే, రాజకీయ నేతల ఒత్తిళ్లు, బెదిరింపులకు తలొగ్గి చట్టాల అమలును నీరుగార్చారని రెవెన్యూశాఖ తేల్చింది.

**నిబంధనలకు నీళ్లు..** 2023 సెప్టెంబరు నుంచి 2024 మార్చి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 13,59,805 ఎకరాల భూములను ఫ్రీ హోల్డ్ చేశారు. అయితే, ఇందులో 5, 74,306 ఎకరాలు పీఓటీ చట్టానికి విరుద్ధంగా, జీవో 596ను ఉల్లంఘించి నిషేధ విముక్తి కల్పించారని రెవెన్యూ విచారణలో తేలింది. ఇందులో 2.64 లక్షల ఎకరాలకు అసలు రెవెన్యూ రికార్డులే లేవు. అయినా ఆ భూములను అసైన్డ్ కోటా కింద లెక్కేసి ఫ్రీ హోల్డ్ చేశారని విచారణలో బయటపడింది. కలెక్టర్ల ఉత్తర్వులు లేకుండానే 60వేల ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేశారు. అంటే ఈ విషయం కలెక్టర్‌లకు తెలిసే జరిగిందా? లేదా? 36వేల ఎకరాలను విస్తీర?ంతో సంబంధం లేకుండా 22(ఏ) నుంచి తొలగించారు. చట్టంలోని ప్రధాన అంశం 20 ఏళ్ల పూర్వంగ భూములకే ఫ్రీ హోల్డ్ కల్పించాలని. కానీ, రాష్ట్ర వ్యాప్తంగా 38వేల ఎకరాలను, ఆ కండీషన్ పరిధిలో లేకున్నా నిషేధ జాబితా నుంచి తొలగించారని తాజా నివేదికలో రెవెన్యూశాఖ పేర్కొంది. అంటే, ఇవన్నీ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు దగ్గరుండి పర్యవేక్షించడంతోపాటు, పరిశీలించాల్సిన అంశాలు. కలెక్టర్ ఉత్తర్వులు లేకుండా 60వేల ఎకరాలను నిషే? ద జాబితా నుంచి తొలగిస్తుంటే వారు జిల్లాల్లో ఏం చేసినట్లు? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రెవెన్యూశాఖ నివేదిక ప్రకారం 13 జిల్లాల్లో భారీగా అక్రమాలు జరిగాయి. అందులో 4 జిల్లాల్లో శ్రుతి మించేశారు. సత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఫ్రీ హోల్డ్ భూముల విషయంలో అధికారులు కళ్లు మూసుకున్నారా? వైసీపీ నేతలకు రాసిచ్చేశారా? అన్నట్లుగా అక్రమాలున్నాయి.

**కలెక్టర్లది బాధ్యత కాదా?** ఫ్రీ హోల్డ్ చేసే ప్రతి అసైన్డ్ భూమికీ రికార్డు పక్కాగా ఉండాలి. భూమి పొందిన లబ్ధిదారు(అసైనీ) పొజిషన్‌లో ఉండాలి. ఆ భూమి 20 ఏళ్ల క్రితమే అసైన్‌మెంట్ చేసి ఉంటే చట్టప్రకారం ఫ్రీ హోల్డ్ కు అర్హత ఉన్నట్టు. నిషేధ భూముల జాబితా 22 (ఏ) అమలు, పర్యవేక్షణ బాధ్యతలు జిల్లాలో ఐఏఎసలకే ఉన్నాయి. దీనిపై రెవెన్యూశాఖ 2023 డిసెంబరులో జీవో 596 జారీ చేసింది. అందులోనూ జిల్లా స్థాయిలో కీలక పోస్టుల్లో ఉన్న ఐఏఎసలకే అధికారాలు కట్టబెట్టారు. నిజానికి, జిల్లా స్థాయిలో భూ ముల అంశంలో కలెక్టర్ అంటే జేసీనే. భూములను ఫ్రీ హోల్డ్ చేయడంలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా పర్యవేక్షించుకోవాల్సిన బాధ్యత వారిదే. కానీ తాజా రెవెన్యూ విచారణలో 2.64 లక్షల ఎకరాల భూమికి రికార్డులు లేకున్నా ఫ్రీ హోల్డ్ చేశారు.

# రాష్ట్రంలో రెండే రెండు బంగారు కుటుంబాలు ఉన్నాయి

పాతర వేశారని మండిపడ్డారు. పీ4 పేరుతో రాష్ట్ర ప్రజలందరినీ చంద్రబాబు ఏప్రిల్ ఫూల్ చేశారని చెప్పారు. పేదలను మరింత పేదలుగా చేస్తున్నారని విమర్శించారు. మెడికల్ సీట్లను డబ్బున్నోళ్లకు ఇస్తున్నారని దుయ్యబట్టారు. వైద్య కళాశాలలు, గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లు, పోర్టులను ప్రైవేటు పరం చేస్తున్నారని ఆరోపించారు. గత టీడీపీ ప్రభుత్వంలో 58 కార్పొరేషన్లను ప్రైవేటు పరం చేసిన ఘనత చంద్రబాబుదని చెప్పారు. పీ4 పేరుతో డబ్బులు ఉన్నవాళ్లని, బడా బాబుల్ని వేదికపై కూర్చోబెడుతున్నారని అన్నారు. గతంలో జన్మభూమి, శ్రమదానం అని ప్రచారం చేసుకున్న చంద్రబాబు... ఇప్పుడు పీ4 పేరుతో ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రెండే రెండు బంగారు కుటుంబాలు ఉన్నాయని... ఒకటి చంద్రబాబుది, మరొకటి పవన్ కల్యాణ్ దని అంబటి దుయ్యబట్టారు. పుట్టినప్పటి నుంచి చంద్రబాబు చేసినవన్నీ తప్పులేనని అన్నారు. ఎన్టీఆర్ దగ్గర పని చేసి... ఆయన పని పూర్తి చేశారని విమర్శించారు. లోకేశ్ లాంటి అసమర్థుడిని ప్రజలపై రుద్దాలని ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు. లోకేశ్ డబ్బులు వసూలు చేసి పవన్ కు ప్యాకేజ్ ఇస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వానికి నూకలు చెల్లాయని... ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజు దగ్గరపడిందని చెప్పారు.

# పార్టీలో యువతకు ప్రాధాన్యం

పోరాడి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 94 శాతం స్ట్రైక్ రేట్‌తో 164 సీట్లు సాధించామన్నారు. కోటి మంది సభ్యత్వంతో టీడీపీ ఒక చరిత్ర సృష్టించిందని లోకేశ్ అన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం సుమారు రూ.140 కోట్లు ఖర్చుచేశామని, ప్రమాద బీమాను రూ.5 లక్షలకు పెంచామన్నారు. పార్టీలో యువతకు తగిన ప్రాధాన్యం ఇస్తామన్నారు, నాయకులు ఎల్లప్పుడూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. 'భవిష్యత్తు గ్యారంటీ' కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన వారిని 'ఉత్తమ కార్యకర్త' పేరిట అవార్డుల అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా మంత్రి వంగలపూడి అనిత, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, ఏపీ రహదారుల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, టీడీపీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త దామచర్ల సత్య, మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి నారా లోకేశ్


రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. అనకాపల్లి నుంచి అచ్యుతాపురం వరకు సుమారు 14 కి.మీ. పొడవైన రోడ్డు విస్తరణ పనులకు నేడు శంకుస్థాపన చేశారు. యువగళం పాదయాత్ర సమయంలో ఈ ప్రాంత ప్రజలు రహదారి విస్తరణ చేపట్టాలని లోకేశ్ కు విన్నవించారు. ఆనాడు లోకేశ్ ఇచ్చిన హామీ మేరకు... ప్రస్తుతం డబుల్ రోడ్డుగా ఉన్న ఈ రహదారిని రూ.347 కోట్లతో 4 లేన్ల రహదారిగా విస్తరించనున్నారు. రెండేళ్ల కాలవ్యవధిలో చేపట్టే ఈ ప్రాజెక్టులో భాగంగా ప్రధానంగా అచ్యుతాపురం జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ తోపాటు రెండు మైనర్ బ్రిడ్జిలు, 47 కల్వర్టులు నిర్మిస్తారు. ఈ ప్రాంతం విశాఖ-చెన్నయ్ ఇండస్ట్రియల్ కారిడార్ (%ఎజ%ఐ%), జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీ, స్పెషల్ ఎకనమిక్ జోన్ లో భాగంగా రాంబిల్లి, అచ్యుతాపురం, పరవాద వద్ద అభివృద్ధి చేస్తున్న పారిశ్రామిక క్లస్టర్లకు దగ్గరగా ఉంది. దీంతో భవిష్యత్ ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకొని ఈరోడ్డు విస్తరణ చేపట్టాలని నిర?యించారు. ఈ రోడ్డు విస్తరణ ప్రాజెక్ట్ రోడ్డు అనకాపల్లి సమీపంలోని %చీం%-16 జంక్షన్ వద్ద ప్రారంభమై అచ్యుతాపురం వద్ద ముగుస్తుంది. ఈ రహదారి హరిపాలెం రోడ్డు, పూడిమడక రోడ్డు వెంబడి నివాసాలు, పారిశ్రామిక సంస్థలు, మత్స్యకార గ్రామాలకు ప్రధాన కనెక్టివిటీని అందిస్తుంది. ఇది అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల్లో 5595.47 ఎకరాల విస్తీర?ంలో అభివృద్ధి చేస్తున్న %ఙూఖాజ్జు% కు ప్రధాన కనెక్టివిటీని అందిస్తుంది. అనకాపల్లి సమీపాన నక్కపల్లి వద్ద ఆర్సెలర్ మిట్టల్ సంస్థ రూ.1.4లక్షల కోట్లతో కొత్తగా నిర్మించతలపెట్టిన స్టీల్ ప్లాంట్ కు కూడా కనెక్టివిటీని సులభతరం చేస్తుంది. ఈ రహదారి %ఙూఖాజ్జు%, 180 పరిశ్రమల చుట్టూ ఉన్న ఇతర కీలక పారిశ్రామిక ప్రాంతాలను జిల్లా ప్రధాన కార్యాలయానికి అనుసంధానించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రతిరోజూ లక్ష కంటే ఎక్కువ మంది ఉద్యోగుల రోజువారీ రాకపోకలను సులభతరం చేస్తుంది. అచ్యుతాపురం, మునగపాక, అనకాపల్లి మండల నివాసితులకు ట్రాఫిక్ కష్టాలను తగ్గిస్తుంది.

# సర్కారీ స్పెషాలిటీ

## రాజధానిలో 3 సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు
## సనత్‌నగర్‌లో కార్డియాక్, కార్డియోథొరాసిక్
## ఎల్బీనగర్‌లో న్యూరాలజీ, న్యూరోసైన్స్
## అల్వాల్‌లో గ్యాస్ట్రో ఎంటరాలజీ స్పెషాలిటీ
## ఒక్కో టిమ్స్‌నూ ఒక్కో స్పెషాలిటీ ఆస్పత్రిగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం నిర?యం
## జూన్‌నాటికి అందుబాటులోకి సనత్‌నగర్ టిమ్స్
## మిగిలిన రెండూ ఈ ఏడాది చివరినాటికి

ఇప్పటిదాకా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటైనవన్నీ కూడా జనరల్ ఆస్పత్రులే. చాలా తక్కువగా స్పెషాలిటీ ఆస్పత్రులను ఏర్పాటు చేశారు. క్యాన్సర్ రోగులకు ఎంఎన్‌జే, చిన్నారుల కోసం నీలోఫర్, మానసిక రోగుల కోసం మెంటల్ ఆస్పత్రి, క్షయ రోగులకు టీబీ ఆస్పత్రి వంటివే ఉన్నాయి. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు పెద్దగా లేవనే చెప్పాలి. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో నిర్మిస్తున్న టిమ్స్ (తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) ఆస్పత్రులను మూడు స్పెషాలిటీ ఆస్పత్రులుగా మార్చాలని ప్రభుత్వం నిర?యించింది. ఒక్కో టిమ్స్‌ను ఒక్కో స్పెషాలిటీ ఆస్పత్రిగా తీర్చిదిద్దబోతున్నారు. సనత్‌నగర్ టిమ్స్‌లో కార్డియాక్, కార్డియోథొరాసిక్, అల్వాల్ టిమ్స్‌లో గ్యాస్ట్రో ఎంటరాలజీ, ఎల్బీనగర్ టిమ్స్‌ను న్యూరాలజీ, న్యూరోసైన్స్ స్పెషాలిటీ ఆస్పత్రులుగా మార్చాలని ప్రభుత్వం నిర?యించింది. అదే సమయంలో ఇప్పటికే ఉన్న గాంధీ, ఉస్మానియాలను జనరల్ ఆస్పత్రులుగా కొనసాగించనున్నారు. ఆ రెండు ఆస్పత్రుల్లో ఉన్న కార్డియాక్, గ్యాస్ట్రో, న్యూరాలజీ విభాగాలను సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులకు తరలించనున్నారు. ఆ మూడు.. మూడు రకాల స్పెషాలిటీలుగా మారబోతున్న నేపథ్యంలో ఇక్కడ పనిచేస్తున్న సూపర్ స్పెషాలిటీ విభాగం వైద్యులను అక్కడికి పంపనున్నట్లు ఉన్నతా?ధికారులు తెలిపారు. ఇలాగే కుత్బుల్లాపూర్ వైద్య కళాశాలకు అనుబంధ ఆస్పత్రిగా అల్వాల్ టిమ్స్‌ను ఏర్పాటు చేయబోతున్నారు. ప్రస్తుతం ఆ వైద్య కళాశాల అనుబంధ ఆస్పత్రిగా మేడ్చల్ మల్లారెడ్డి కొనసాగుతోంది. అల్వాల్ టిమ్స్ అందుబాటులోకి రాగానే కుత్బుల్లాపూర్ వైద్యకళాశాల బోధనాస్పత్రిగా మారనుంది. ఇక మహేశ్వరం వైద్య కళాశాల అనుబంధ ఆస్పత్రిగా ఎల్బీనగర్ టిమ్స్ కొనసాగనుంది. ప్రస్తుతం వనస్థలిపురం ప్రాంతీయ ఆస్పత్రిని దాని అనుబంధ ఆస్పత్రిగా చూపుతున్నారు. ఎల్బీనగర్ టిమ్స్ అందుబాటులోకి వచ్చిన తర్వాత దాన్నే మహేశ్వరం బోధనాస్పత్రిగా చూపనున్నారు. ఈ రెండు బోధనాస్పత్రులకు నర్సింగ్ సిబ్బంది కొరత ఉందని, కొత్తగా నియామకాలు చేపట్టాల్సిన అవసరం ఉండబోదని వైద్యవిద్య అధికారులు చెబుతున్నారు. ఎందుకంటే వీటికి అనుబంధంగా నర్సింగ్ కళాశాలలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో చోట 60 సీట్లతో నాలుగేళ్ల బీఎస్సీ నర్సింగ్ కళాశాల ఉంటుంది. దాంతో ఒక్కో బోధనాస్పత్రిలో 240 మంది నర్సులు అందుబాటులో ఉంటారని ఉన్నతా??ధికారులు వెల్లడించారు.

**మానవ వనరులకు ప్రతిపాదనలు** మూడు టిమ్స్‌లను ఒక్కో దాంట్లో వెయ్యి పడకలతో నిర్మిస్తున్నారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులుగా వైద్య సేవలు అందించాల్సిన నేపథ్యంలో అందుకు తగ్గట్లుగా స్పెషలిస్టు వైద్యులను నియమించుకోవాల్సివుంటుంది. ఆమేరకు ఒక్కోచోట అదనంగా ఎంతమంది సూపర్ స్పెషాలిటీ వైద్యులు, ఇతర సహాయక సిబ్బంది అవసరమవుతారో ఇప్పటికే వైద్యవిద్య సంచాలకులు లెక్కలు వేశారు. వారి నియామకానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వాటిని ఇటీవలే ప్రభుత్వానికి పంపినట్లు సమాచారం. ఆర్థిక శాఖ ఆమోదం తెలిపితే, ఆ వైద్య సిబ్బంది నియామక బాధ్యతను మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డుకు అప్పగించనున్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినమైన జూన్ 2 నాటికి సనత్ నగర్ టిమ్స్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం యత్నిస్తోంది. ఈ మూడు టిమ్స్‌లను ఆర్‌అండ్‌బీ పర్యవేక్షణలో శరవేగంగా నిర్మిస్తున్నారు. సనత్‌నగర్ టిమ్స్‌ను మెగా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎల్బీనగర్ టిమ్స్‌ను లార్సెన్ అండ్ టూబ్రో, అల్వాల్ టిమ్స్‌ను డీఈసీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ప్రాజెక్టు సంస్థలు నిర్మిస్తున్నాయి. ఈ ఏడాది చివరి నాటికి అల్వాల్, ఎల్బీనగర్ టిమ్స్‌లను కూడా అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం యత్నిస్తోంది.



# రగడ.. రగడ

ఎక్స్‌కవేటర్లతో ఆ భూములను చదును చేసే కార్యక్రమాన్ని సర్కారు ముమ్మరంగా చేస్తుంటే.. ఆ భూములు వర్సిటీవేనని, వాటిని తమకు అప్పగించాలంటూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) విద్యార్థులు ఆందోళన తీవ్రం చేస్తున్నారు. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకూ చదును చేసే కార్యక్రమాలను అడ్డుకున్న విద్యార్థులు.. సోమవారం వివిధ రాజకీయ పార్టీలను ఆశ్రయించారు. వారికి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు మద్దతు పలికాయి. వేలాన్ని ప్రభుత్వం వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే, ఆ భూములు ప్రభుత్వానివేనంటూ టీజీఐఐసీ ఆధారాలను బయటపెట్టింది. సోమవారం ఉదయం, సాయంత్రం రెండు ప్రకటనలను విడుదల చేసింది. ప్రస్తుతం వివాదం నెలకొన్న భూములను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి హెచ్‌సీయూ స్వాధీనం చేసిందని, దానికి బదులుగా వర్సిటీకి సర్కారు 397 ఎకరాలను బదలాయించిందని స్పష్టం చేసింది. దీనిపై అప్పటి వర్సిటీ రిజిస్ట్రార్ సంతకం చేశారని తెలిపింది. సంబంధిత కాపీలను ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) విడుదల చేసింది. అయితే, కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనంటూ టీజీఐఐసీ చేసిన ప్రకటనను హెచ్‌సీయూ రిజిస్ట్రార్ ఖండించారు. దీంతో, ఇప్పుడు ఈ అంశం చర్చనీయాంగా మారింది.

**హెచ్‌సీయూ భూమి అంగుళం కూడా లేదు** కంచ గచ్చిబౌలి వేలానికి ప్రతిపాదించిన 400 ఎకరాల్లో ఒక్క అంగుళం కూడా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ (హెచ్‌సీయూ) భూమి లేదని.. ఆ భూమిపై పూర్తి యాజమాన్య హక్కు తనదేనని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. అయినా.. కొంత మంది రాజకీయ నాయకులు, స్థిరాస్తి వ్యాపారులు స్వప్రయోజనాల కోసం విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించింది. ఆ భూమిని యజమాని ప్రభుత్వమేనని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తు చేసింది. దానిపై ఎలాంటి వివాదానికి పాల్పడినా కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని హెచ్చరించింది. తెలంగాణ పారిశ్రామిక మౌలిక వసతుల కల్పన సంస్థ (టీజీఐఐసీ), విశ్వవిద్యాలయ అధికారుల సమక్షంలో చేపట్టిన సర్వేలో అంగుళం భూమి కూడా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (సెంట్రల్ యూనివర్సిటీ)ది కాదని తేలిందని తేల్చి చెప్పింది. ఆ భూమిలో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి ప్రణాళికలో ఎలాంటి చెరువులూ లేవని, అక్కడ ఉన్న రాళ్ల రూపాలను సంరక్షిస్తామని తెలిపింది. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి ప్రణాళికలోనూ స్థానిక సుస్థిరాభివృద్ధి, పర్యావరణ అవసరాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొంది. ఈ భూముల వ్యవహారాన్ని వక్రీకరిస్తున్న విషయం టీజీఐఐసీ దృష్టికి వచ్చిన నేపథ్యంలో వాస్తవాల ప్రజల ముందు పెడుతున్నట్లు ప్రభుత్వం కొంతం తెలిపింది. ప్రభుత్వం, టీజీఐఐసీ విడుదల చేసిన ప్రకటనల ప్రకారం.. కంచ గచ్చిబౌలిలోని సర్వే నంబర్ 25లోని 534 ఎకరాల 28 గుంటల భూమిని హెచ్‌సీయూ శేరిలింగంపల్లి మండల కార్యాలయానికి స్వాధీనం చేసింది. ఈ మేరకు 2004 జనవరి 31న ఉత్తర్వులు (5763/ఎల్‌సిబి/2003) జారీ చేసింది. అప్పటి శేరిలింగంపల్లి మండల అదనపు గిర్దావర్ ఆధ్వర్యంలో ఈ బదలాయింపు జరిగింది. దీనిపై అప్పటి రిజిస్ట్రార్ వై.నర్సింహులు, శేరిలింగంపల్లి మండల రెవెన్యూ అధికారి సంతకాలు చేశారు. దీనికి బదులుగా శేరిలింగంపల్లి మండలం గోపన్నపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 36లో 191 ఎకరాల 36 గుంటలు, సర్వే నంబరు 37లోని 205 ఎకరాల 20 గుంటలు... మొత్తం 397 ఎకరాల 16 గుంటల ప్రభుత్వ భూమిని అదే రోజు యూనివర్సిటీకి బదిలీ చేయడం జరిగింది. దీనిపై కూడా అప్పటి వర్సిటీ రిజిస్ట్రార్ వై.నర్సింహులు, శేరిలింగంపల్లి మండల రెవెన్యూ అధికారి సంతకాలు చేశారు. అప్పుడే యూనివర్సిటీకి భూమిని బదలాయించినందున... ఇప్పుడు సర్వే నంబర్ 25లో వర్సిటీకి భూమి ఉందని వాదించడం సరైంది కాదని తెలిపింది.

**సుప్రీం కోర్టులోనూ విజయం** కంచ గచ్చిబౌలిలోని ఈ భూములను అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఓ ప్రైవేటు సంస్థకు కేటాయించిందని, దీనిపై సుప్రీం కోర్టులో పోరాడి తెలంగాణ ప్రభుత్వం విజయం సాధించిందని వివరించింది. దాని ప్రకారం.. కంచ గచ్చిబౌలి సర్వే నంబరు 25లోని 400 ఎకరాల భూమిని 2004, జనవరి 13న అప్పటిఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రీడా వసతుల అభివృద్ధి నిమిత్తం ఐఎంజీ అకాడమీసకి కేటాయించింది. భూమిని సొంతం చేసుకున్న తరువాత ఆ సంస్థ తన ప్రాజెక్టును ప్రారంభించకపోవడంతో 2006, నవంబరు 21న రాష్ట్ర ప్రభుత్వం ఆ కేటాయింపులను రద్దు చేసి, ఆ భూమిని ఏపీ యూత్ అడ్వాన్స్‌మెంట్, టూరిజం అండ్ కల్చరల్ డిపార్ట్‌మెంట్‌కు కేటాయించింది. దీంతో ఐఎంజీ సంస్థ హైకోర్టును ఆశ్రయించింది. సుదీర్ఘ విచారణ అనంతరం.. 2024 మార్చి 7న హైకోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వెల్లడించింది. ఆ తీర్పును ఐఎంజీ సంస్థ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. అయితే, 2024 మే 3న ఐఎంజీ పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. దీంతో ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానికి దక్కింది. అనంతరం.. శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్ నేతృత్వంలో ఆ భూమిని ప్రభుత్వ భూమిగా (అస్సైన్డ్ పోరంబోకు సర్కారీ) నిర్ధారించారు. ఆక్రమణలకు గురికాకుండా పరిశ్రమల అభివృద్ధికి ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని టీజీఐఐసీకి సూచించారు. దీంతో ఆ భూమిని తమకు కేటాయించాలని టీజీఐఐసీ 2024 జూన్ 19న ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి 2024 జూన్ 24న ఉత్తర్వులు జారీ చేశారు. శేరిలింగంపల్లి మండల రెవెన్యూ అధికారులు ఆ 400 ఎకరాల భూమికి సంబంధించి పంచనామా నిర్వహించి, దాన్ని గత ఏడాది జూలై 1న టీజీఐఐసీకి అప్పగించారు. ఆ భూమి ఉమ్మడి హద్దుల గుర్తింపునకు తమ అధికారులకు సహకరించాలని కోరుతూ టీజీఐఐసీ సైబరాబాద్ జోనల్ మేనేజర్.. నిరుడు జూలై 4న హెచ్‌సీయూ రిజిస్ట్రార్‌కు లేఖ రాశారు. జూలై 7న రిజిస్ట్రార్‌ను వ్యక్తిగతంగా కలిసి ప్రతిపాదనలు అందించారు. రిజిస్ట్రార్ సమ్మతితో అదే నెల 19న సర్వే నిర్వహించారు. అదే రోజు హద్దులు నిర్ధారించారు. వాస్తవాలు ఇలా ఉంటే.. కొన్ని మీడియా సంస్థలు ఆ భూమిపై ప్రజలను, విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నాయని ప్రభుత్వం ఆరోపించింది.

**సర్వే నిర్వహించలేదు: రిజిస్ట్రార్** కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనంటూ టీజీఐఐసీ చేసిన ప్రకటనను హెచ్‌సీయూ రిజిస్ట్రార్ డాక్టర్ దేవేష్ నిగమ్ ఖండించారు. ప్రభుత్వ వాదన నేపథ్యంలో సోమవారమే ఆయన ప్రకటన విడుదల చేశారు. "2024 జూలైలో అక్కడ ఎలాంటి సర్వే నిర్వహించలేదు. ఇప్పటి వరకు భూమి ఎలా ఉందనే దానిపై ప్రాథమిక పరిశీలన మాత్రమే చేశారు. హద్దులకు అంగీకరించినట్లు టీజీఐఐసీ చేసిన ప్రకటనను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇప్పటి వరకు భూమికి హద్దులు గుర్తించలేదు. దీనిపై హెచ్‌సీయూకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. ఆ భూమిని వర్సిటీకే ఇవ్వాలని చాలాకాలంగా కోరుతున్నాం. భూమిని కేటాయించడంతోపాటు పర్యావరణం, జీవ వైవిధ్యాన్ని కాపాడాలని మరోసారి ప్రభుత్వాన్ని కోరతాం" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. టీజీఐఐసీ అధికారులు చెప్పేదాంట్లో వాస్తవం లేదని, ఒకసారి విశ్వ విద్యాలయానికి కేటాయించిన భూమిని తిరిగి వెనక్కి తీసుకోవాలంటే విశ్వవిద్యాలయ కమిటీ ఆమోదం పొందాల్సి ఉంటుందని, ఇప్పటి వరకు అలాంటిది ఏమీ జరగలేదని స్పష్టం చేశారు.



చట్టం 13లోని క్లాజ్(9) ప్రకారం రాష్ట్రపతి నియమించిన విశ్వవిద్యాలయ కార్యనిర్వాహక మండలి ఉంటుందని, దాని అనుమతితో ఈ ప్రక్రియ జరగాల్సి ఉంటుందని తెలిపారు. కానీ, ఈ భూమి విషయంలో అలాంటిది ఏమీ జరగలేదని పేర్కొన్నారు.

**50 ఎకరాల్లో పొదల తొలగింపు** కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్లు, పొదలను టీజీఐఐసీ అధికారులు భారీ పోలీస్ బందోబస్తు మధ్య దాదాపు 50 ఎక్స్‌కవేటర్లతో తొలగించారు. రాళ్లు రప్పలను చదును చేశారు. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకూ నిరంతరాయంగా పనులు కొనసాగించారు. ఆదివారం ఉదయం ఆ పనులను విద్యార్థులు అడ్డుకున్నారు. దాంతో పోలీసులు, విద్యార్థుల మధ్య జరిగిన తోపులాటతో క్యాంపస్‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. భూమి వద్దకు విద్యార్థులు ఎవరూ వెళ్లకుండా రోడ్డు మధ్యలో బారికేడ్లు ఏర్పాటు చేసి పోలీసు బలగాలు అడ్డుకుంటున్నాయి. ఆదివారం రాత్రి వాహనాల లైట్ల సాయంతోనే టీజీఐఐసీ అ?ధికారులు చెట్ల తొలగింపు కార్యక్రమం నిర్వహించారు. సోమవారం సాయంత్రం వరకూ పనులు కొనసాగాయి. మొత్తంమీద 50 ఎకరాల వరకూ చదును చేసినట్లు చెబుతున్నారు. టీజీఐఐసీ అధికారులు దగ్గరుండి పనులను పర్యవేక్షించారు. అయితే, సోమవారం రాత్రి పనులు జరగలేదు. కానీ, మరిన్ని ఎక్స్‌కవేటర్లను అక్కడికి తీసుకొస్తున్నట్లు కొన్ని వీడియోలు మాత్రం విడుదలయ్యాయి.

**ఇద్దరు హెచ్‌సీయూ విద్యార్థుల రిమాండ్** భూమిని చదును చేసేందుకు వచ్చిన ఎక్స్‌కవేటర్లను అడ్డుకున్న కొంతమంది హెచ్‌సీయూ విద్యార్థులను ఆదివారం పోలీసులు అదుపులోకి తీసుకుని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించిన విషయం తెలిసిందే. విద్యార్థులు, పోలీసులకు జరిగిన తోపులాటలో మాదాపూర్ ఏసీపీ శ్రీకాంత్‌కు గాయాలయ్యాయి. ఆయన కాలుకు ఫ్రాక్చర్ కావడంతో హెచ్‌సీయూలో పీడీఎఫ్ స్కాలర్ రోహిత్‌కుమార్, పీహెచ్‌డీ స్టూడెంట్ ఎర్రం నవీన్‌కుమార్‌పై 329(3), 182(1), 132 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా, హెచ్‌సీయూలో సోమవారం కూడా విద్యార్థులు ఆందోళనకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డికి శవ యాత్ర నిర్వహించగా.. పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పరిస్థితి తీవ్ర ఉద్రిక్తంగా మారింది. పోలీసులు గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఉద్రిక్తతల మధ్య దిష్టిబొమ్మను దహనం చేశారు. హెచ్‌సీయూ గుర్తింపు స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం తరగతులను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. వర్సిటీ భూముల్లో నుంచి పోలీసులు, యంత్రాలను తొలగించాలని, భూములను వర్సిటీకి రిజిస్టర్ చేయాలని, భూముల దాక్యుమెంట్లు పారదర్శకంగా ఉండాలని, ఈసీ కమిటీ వెంటనే సమావేశమై మినిట్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బహిష్కరణకు ఏఐఎస్ఎ, ఎస్‌ఎఫ్ఐ, ఏఐఎస్ఎ, బీఎస్ఎఫ్, డీఎస్‌యూ తదితర విద్యార్థి సంఘాల మద్దతు ప్రకటించాయి

# నిజమే మంచి ఉద్యోగం చేయాలని బాగా సంపాదించాలనీ ఆశగా అమెరికా వచ్చాం.

**మంత్రాలయం మార్చి31 పల్లె వెలుగు (ప్రతినిధి)** ఏదైనా అనుకున్నంత తేలిక కాదని తెలిసేసరికి పరిస్థితి ముందునుయ్యి వెనకగొయ్యి అన్నట్లయింది. డిగ్రీ పూర్తిచేసి, ఓపీటీ, పార్ట్టైమ్ ఉద్యోగాలు, వరస ఇంటర్వ్యూలు.. ఆన్నీ అయ్యి జాబ్ సంపాదించేసరికి నాలుగైదేళ్లు కరిగిపోతాయి. ఇక, ఇంత కష్టపడి సాధించుకున్న దాన్ని నిలుపుకొనే తిప్పలు మొదలు. హెచ్1బీ వీసా ప్రాసెస్ అవుతుండగానే పెళ్లి ఒత్తిడి ప్రారంభం. పోయి చేసుకుని వచ్చేస్తాం. ఇంకేముంది, ఒక ఏడాది చెట్టపట్టాలేసుకుని తిరుగు తామా. ఇక పిల్లలూ వాళ్ల పెంపకం కోసం అమ్మానాన్నలు, అత్తమామల రాకపోకలూ, ఇల్లు కొనుక్కోవడం, గ్రీన్ కార్డు ప్రయత్నాలు, స్నేహితుల నెట్వర్కింగ్... ఇంకో పదేళ్లు హుష్ కాకి. ఇంతలో ఇండియాలో అమ్మానాన్నలు పెద్దవాళ్లైపోతారు. చివరిచూపు దక్కకుండానే గ్రాండ్ పేరెంట్స్ వెళ్లిపోతారు. కజిన్స్ పెళ్లిళ్లవుతాయి. ఇక్కడేమో పిల్లలకి సెలవులుంటే మాకు సెలవు దొరకదు. రెండూ ఉన్నప్పుడు వీసా స్టాంపింగ్ సమస్య... దేనికీ వెళ్లలేం. మనిషిక్కడ, మనసక్కడ అన్నట్లుంటాం. ఫ్రెండ్స్ కలిసి ఏదో ఒక టూర్ వేసి కాసిన్ని డాలర్లు వదిలించుకుంటే కొంచెం మనశ్శాంతి ఇక్కడ కంపెనీలు ఉద్యోగులను తొలగిస్తున్నాయన్న వార్తలు వచ్చినప్పుడల్లా అక్కడ అమ్మానాన్నలకి గుండెనొప్పి వస్తుంది. ఇండియాలో అన్నయ్యలూ అక్కయ్యల పిల్లలంతా మా మొహాలు చూడకుండానే పెద్దవాళ్లు అవుతుంటారు. ఇక్కడ మాపిల్లలకు 'కుటుంబం' అంటే వాళ్లూ అమ్మానాన్నా ఒక కుక్కా! కష్టమైనా సుఖమైనా ఏడుపైనా నవ్వైనా ప్రేమైనా కోపమైనా అన్నీ ఆ నాలుగ్గోడల లోపలే, అన్నీ ఆ నలుగురితోనే, తాతలూ బొమ్మలూ మేనమామలూ మేనత్తలూ పిన్నిలూ పెద్దమ్మలూ కజెన్స్ ఎవరూ తెలీదు. బార్యాభర్తల మధ్య గొడవో, చికాకో. పంచు కోవటానికి ఒక ఫ్రెండ్ అవసరమయ్యే వేళకి ఈక్వేషన్స్ మారిపోయి ఉంటాయి. గ్రీన్కార్డు ఎవరికి ముందొచ్చింది. ఎవరిది పెద్ద ఇల్లు, ఎవరికి టెస్లా కారుంది, ఎవరు ఉద్యోగంలో పై స్థాయికి వెళ్లారు. ఇలాంటివన్నీ దూరాలను పెంచేస్తుంటాయి. వాటిని దగ్గర చేసుకోవటానికి మన ఊరివాళ్లమని మన వర్గంవాళ్లనీ కలుపుకొనిపోయే ప్రయత్నం చేస్తుంటాము. ఇంతలో పిల్లలు టీనేజ్ కోస్తారు. వాళ్ళు పదహారేళ్లకే ఎక్కడ డేటింగ్ అంటారోనన్న కంగారు మొదలు. మనదేశం, మన సంస్కృతీ అని చెప్పి వాళ్లను ఇండియా తీసుకెళ్తాం. తీరా అక్కడికెళ్లేసరికి ఊరు గుర్తుపట్టలేనంతగా మారిపోయి ఉంటుంతుంది. పెద్దవాళ్లంతా కాలం చేసి ఉంటారు. పాతికేళ్ల గ్యాప్ తోటివారిని కూడా దూరంగా ఉంచుతుంది. తెచ్చిన బహుమతులు తీసుకుని బంధువులు వెళ్లిపోతారు. పిల్లలకు అంతాఅయోమయం. తిరిగి మా ప్రపంచంలోకి వెళ్లిపోతాం. ఇక్కడికి వచ్చి నేను హ్యాపీగా ఉన్నానా...? అక్కడే అందరి మధ్యా ఆనందంగా ఉండాల్సిందా...? ' జవాబు లేని ప్రశ్న జీవితకాలం వెంటాడుతూనే ఉంటుంది.

# దేవుడుకి ఆహారం లేదా నైవేద్యం అనే పద్ధతి ఎలా వచ్చింది?

**మంత్రాలయం మార్చి31. పల్లె వెలుగు (ప్రతినిధి)** జీవరాశికి మాత్రమే కలిగిన ఆకలిభాధలు దేవుడికి ఆపాదించడంలో పరమార్థం ఎంటి? మనంతినే ఆహారం ఎలా ఉండాలి? శరీరానికి ఆరోగ్యాన్ని, ఉల్లాసాన్ని అందించడానికి సరైన ఆహారం చాలా అవసరం. మనం తీసుకునే ఆహారం సమతులితంగా, పోషకాలను అందించేలా ఉండాలి. 1. సమతులిత ఆహారం తీసుకోవాలి ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు సమపాళ్లలో ఉండేలా చూసుకోవాలి. ప్రతి భోజనంలో కూరగాయలు, పండ్లు, ధాన్యాలు, కందులు, మ్నెదలగు పోషకాహారం ఉండాలి. 2. సహజమైన ఆహారం ప్రాధాన్యత రసాయనాలతో ప్రాసెస్ చేసిన ఆహారం తగ్గించి, ఇంటి వద్ద తయారు చేసుకున్న తాజా ఆహారాన్ని తినాలి. తక్కువ నూనెలో వండిన భోజనం మేలైనది. 3. తగినన్ని నీళ్లు తాగాలి రోజుకు కనీసం 2-3 లీటర్ల నీరు తాగితే, శరీరంలోని వ్యర్థాలు బయటికి వెళ్లి, చర్మ ఆరోగ్యం మెరుగవుతుంది. 4. అతి తినకూడదు – మితంగా తినాలి. ఆకలికి తగ్గట్టు తినాలి, అవసరానికి మించి తినడం అనారోగ్యానికి దారి తీస్తుంది. అహారాన్ని సరిగ్గా నమిలి తినడం ఎంతో ముఖ్యం. 5. భోజనానికి సరైన సమయం పాటించాలి ఉదయం మంచి ఆహారం తినాలి, మధ్యాహ్నం సరిపడా తినాలి, రాత్రి తేలికగా తినాలి. భోజనం తర్వాత తక్షణమే పడుకోకుండా, కనీసం 2 గంటల గ్యాప్ ఇవ్వాలి. 6. ఈపదార్థాలనుతగ్గించండి. అధిక నూనె, మైదా, షుగర్ కలిగిన ఆహారం తగ్గించాలి. కాఫీ, టీ ఎక్కువగా తాగడం మానుకోవాలి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది, మనసు ప్రశాంతంగా ఉంటుంది

# రంజాన్ సందర్బంగా ముస్లిం సోదరులతో కలిసి ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ ఎన్.రాఘువేంద్ర రెడ్డి గారు



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు** ఈ రంజాన్ మాసంలో చేసిన ఉపవాస ప్రార్థనలు ఫలించి అల్లా మీకు మీ కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఇంచార్జ్ గారు మంత్రాలయం మండలం మాధవరం గ్రామంలో ఈరోజు ముస్లింల పవిత్ర పండగ రంజాన్ ను పురస్కరించుకొని మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ శ్రీ ఎన్.రాఘువేంద్ర రెడ్డి గారు మాధవరం ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని మీరు ఈ రంజాన్ మాసంలో చేసిన ఉపవాస ప్రార్థనలు ఫలించి అల్లా మీకు మీ కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలను ప్రసాదించి మీరు కోరిన కోరికలన్నీ నెరవేర్చాలని మనసూార్తిగా అల్లాను కోరుకుంటూ ప్రార్థనలు చేశారు. ఈ సందరరేగా ఇంచార్జ్ గారు మాట్లాడుతూ పరోపకారానికి, సహనానికి ప్రతీక రంజాన్ పండుగ అని అన్నారు. ముస్లింల సంక్షేమానికి ముఖ్యమంత్రి మాన్య శ్రీ చంద్రబాబు నాయుడు గారు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అన్నివర్గాల పండుగలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని అన్నారు. గత ప్రభుత్వాలు మైనార్టీలను ఓటు బ్యాంకులా మాత్రమే చూశాయని, మన కూటమి ప్రభుత్వం మాత్రమే సర్వమత సామరస్యం పరిఢవిల్లుతున్నదని పేర్కొన్నారు. ఈ క్రమంలో ముస్లిం మత పెద్దలు, మరియు ముస్లిం సోదర సోదరీ సోదరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాల అనే వృక్షానికి ఆనుకుని నిలబడి ఉన్న ఆడ రాతి బొమ్మని సాలభంజిక అంటారు.



**మంత్రాలయం మార్చి31పల్లె వెలుగు (ప్రతినిధి)** ఆడరాతి బొమ్మను సాలబంజిక అనిపిలవడం కనిపిస్తుంది. మొత్తం పదానికి అర్ధం చూస్తె సాల్ చెట్టు కొమ్మ వంచుతున్న విరుస్తున్న స్త్రీ అని చెప్పు కోవచ్చేమో. మౌర్యులు, శాతవాహన కాలాల నుంచి ఇలాంటి శిల్పాలు కనిపిస్తాయి. బౌద్ధ సాహిత్యంలో కూడా దీని ప్రసక్తి ఉంది. శిల్ప శాస్త్రంలో త్రిభంగ అనే విన్యాసం లోనే ఈశిల్పం చెక్కాలని శిల్ప శాస్త్రం చెప్తుంది. అంటే మూడుచోట్ల వంపు తిరగాలి. సాంచీస్తూపం నుంచి అన్ని కట్టడాల్లో ఇలాంటి శిల్పం చెక్కడం ఒక రివాజు. హొయసలేశ్వర, హాలెబీడులో మన ఈభంగిమ అత్యున్నత సౌందర్యం గమనించవచ్చు. సాలభంజికనే మదనిక శిలాబాలిక అని పిలవడం కూడా ఉంది. సంస్కృత ప్రబంధాల్లో ఒక వర?న ఉంది. స్త్రీలు సాల/అశోక వృక్షాన్ని కాలితోతంతే కాని అది చిగురించదట. దీన్నే దోహద మని పిలుస్తారు. బహుశా దీని చిత్రీకరించటం కూడా ఇందులో ఒక హేతువై ఉండవచ్చు. ఈమె సంతానోత్పత్తిని సూచిస్తుందని అనుకోడానికి ఇదొకారణం ఏమో. ఇక చివరగా ఒక కథ చెప్పి ముగిస్తాను. ఇది చాలా మంది విన్న కథే విక్రమార్కుడు , అదేనండి భేతాళ కథల్లో ఉంటాడుగా, ఆయనని ఇంద్రుడు మెచ్చి ఒక సింహాసనం ఇస్తాడు. అయితే అయన తదనంతరం దానిమీద కూర్చొనే అర్హత ఎవరికీ లేదని దాన్నిభూమిలో పాతేస్తారు. ఒక రోజు భోజరాజు సేనతో వెళ్తూ ఒక ఊరిలో మొక్కజొన్న చేను దగ్గర ఎండలో ఆగుతాడు. మంచె మీద ఉన్న రైతు ఆదరంగా, ఆకలితో ఉన్నారేమో నాచేనులో జొన్న కంకులు తినండి అని బతిమాలతాడు. ఆతిధ్యం కోసం కిందకి దిగి వస్తున్న అతను హటాత్తుగా మారి పోయి రాజువై ఉండి, ఇదేం పని ఇలా పొలం నాశనం అయితే నాకెలా?" అని తిట్టడం మొదలెడతాడు. విస్మయం చెందిన రాజు పరివారంతో వెళ్ళడానికి సిద్ధమవుతుంటే, మళ్ళీ మంచె నెక్కి, అదేంటి తినకుండానే వెళ్తున్నారు? దయచేసి తినండి అని బతిమిలాడటం మొదలుపెడతాడు. ఇలా అపరిచితుడులో విక్రంలాగా రెండు పాత్రలు కనిపించే సరికి అ మంచెలో ఏదో మర్మం ఉందని గ్రహించిన రాజు ఆపొలం కొనేసి అక్కడ తవ్వమంటాడు. ఇంకేముంది విక్రమార్క సింహాసం బయట పడుతుంది. రాజధానికి తీసుకెళ్ళి శుభ్రం చేసి దానిమీద కూర్చోడానికి మెట్లు ఎక్కుతుంటే, ఆమెట్ల మీద 32 సాలభంజికల విగ్రహాలు ఉంటాయి. వాటిలో ఎక్కిన మెట్టు మీద ఉన్న సాలభంజిక నోరువిప్పి ఇంత గొప్ప విక్రమార్క సింహాసనం ఎక్కే అర్హత ఉందా అని తేల్చుకో అని ఒక కథ చెప్తుంది. అలా 32 కథలు చెప్పినట్టు ఒక మనోహరమైన వృత్తాంతం ఒకప్పుడు చందమామ ఓ సీరియల్గా వచ్చేది.

## ముస్లిమ్ సోదరులతో కలిసి ఈద్గా లో ప్రార్థనలు చేసిన డోన్ ఎంఎల్ఎ.



**బేతంచెర్ల మార్చి 31(పల్లె వెలుగు ).** సోమవారం రంజాన్ పర్వదినం సందరరేగా బేతంచర్ల పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్యప్రకాశ్రెడ్డి తెలియ జేశారు. మత సామరస్యాన్ని పరిరక్షిస్తూ ప్రతి ఒక్కరికీ ఆనందం, శాంతి కలగాలని ఆకాంక్షించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే ఈద్ వేడుకల్లో పాల్గొని ముస్లిం సోదరులతో సౌహార్దతను పంచుకున్నారు. బేతంచెర్ల పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ముస్లిం సోదరులు డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి రంజాన్ శు భాకాంక్షలను అందుకొని సంతోషం వ్యక్తం చేశారు.



## వణ్యప్రానుల దాహర్తిని తీర్చిన అక్కలరెడ్డి నారాయణ రెడ్డి



### నేటిజన్ల ప్రశంశలతో తడిసి ముద్దైన సేవా మూర్తి.



**అనంతసాగరం మార్చి 31 పల్లె వెలుగు:** ప్రస్తుతం వేసవికాలంలో ఎండలు విపరీతంగా కాస్తున్న నేపథ్యంలో వేసవి తాపానికి నోరులేని అటవీ ప్రాంతంలో ప్రస్తుత సంవత్సరం అంతంత మాత్రమే కురిసిన వర్షాల లోపంతో అటవీ వణ్యప్రానుల దాహర్తిని తీర్చేందుకు ఒక అడుగు ముందుకు వేసి వణ్య ప్రాణుల దాహర్తిని తీర్చాడు ఒక మానవతా దృక్పధం కలిగిన వ్యక్తి అక్కలరెడ్డి నారాయణరెడ్డి. అనంతసాగరం మండలం అగ్రహారం గ్రామానికి చెందిన అక్కలరెడ్డి నారాయణ రెడ్డి అటవీ ప్రాంతంలో రోడ్డు వెంబడి ఉన్న నీటి తొట్టి లలో స్వయంగా నీటిని నింపి వణ్య ప్రాణులైన కోతులు పలు రకాల అటవీ ప్రాంత జివాలకు దాహర్తిని తీర్చి తన సహృదయం చాటి చూపారు. ఈ కార్యక్రమం చుసిన పలువురు నేటిజన్లు ఆయనపై ప్రశంసలు వర్షం కురిపించారు.


# ప్రభుత్వ భూములు స్వాహ చేస్తున్న భూ ఆక్రమదారులు..

## పెద్దాయన పేరు అడ్డుపెట్టుకొని అక్రమణకు పునాదులు వేస్తున్న భూ రాభందులు..



**మద్రిపాడు మార్చి 31 పల్లె వెలుగు :** మద్రిపాడు మండల పరిధిలోని సింగణపల్లి రెవిన్యూ 43,42సర్వే నెంబర్ రాయలసీమ టూ రాజధాని నేషనల్ హైవే రహదారి అనుకోని ఉన్న విలువైన ప్రభుత్వ పశువుల మేత పోరంభోకు భూములను సుమారు 17 ఎకరాల ప్రభుత్వ భూములను ప్రభుత్వ రెవెన్యూ కార్యాలయం సెలవు పని దినాలను అడ్డుపెట్టుకొని ఏంచేక్క చదును చేస్తున్నారు. విషయం తెలుసుకున్న పలువురు ఏమిటి ఈ ఆక్రమణ అని అడగగా పెద్దాయన పేరు చెప్పి పెద్దాయన మనుషులం అంటూ అధికారుల ను భయభ్రాంతులకు గురిచేస్తూ పెద్దాయనకు ఉన్న మంచి పేరును కాస్త అక్రమాదారుల యొక్క స్వార్ధనికి వాడుకుంటూ మచ్చ తెచ్చే విధంగా చేయడం మంచి పద్ధతి కాదని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. గతంలోకూడా ఇదే రెవెన్యూ లో 150ఎకరాలు పైగా ఇదే విధంగా చేయడం పలు అనుమానాలకు ద్రోవ తీస్తున్న నేపథ్యంలో దీనిపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# మెర్క్యూరీ సౌరవ్యవస్థలో అన్నీటి కన్నా చిన్నగ్రహం. ఇది సూర్యుడికి మిగిలిన గ్రహాల కన్నా దగ్గరిగా ఉంటుంది.



**మంత్రాలయం మార్చి31 (మంత్రాలయం ప్రతినిధి)** మెర్క్యూరీనీ ఎవరు కనుగొన్నారో ఇప్పటివరకు ఎవరికీ తెలీదు. కానీ క్రీస్తుపూర్వం 3000 సంవత్సరాల క్రితమే సుమేర్యన్ల కాలంలోనే దీని గురించి తెలిసినట్లు సాక్ష్యాలు ఉన్నాయి. మెర్క్యూరీకి ఒక్క చంద్రుడు కూడా లేడు. మెర్క్యూరీకి వాతావరణం లేదు. కాబట్టి అక్కడ వర్షం పడదు. మెర్క్యూరీలో ఒక సంవత్సరం కన్నా ఒక రోజు పెద్దది. అక్కడ ఒక సంవత్సరంలో 88 రోజులుంటే, ఒక రోజులో 176 రోజులు ఉంటాయి మెర్క్యూరిలో పగటి పూట ఉషో?గ్రత 450 డిగ్రీలు చేరుకుంటే, రాత్రి ఉషో?గ్రత -170 డిగ్రీలు వరకు చేరుకుంటుంది. మెర్క్యూరీ ఎప్పుడూ సూర్యుడికి ఒకే వైపుకి తిరిగి ఉంటుంది. మెర్క్యూరీ తన చుట్టూ తాను రెండు సార్లు తిరిగేసరికి, సూర్యుడి చుట్టూ మూడు సార్లు తిరుగుతుంది. మెర్క్యూరీని రాత్రి పూట ఆకాశంలో భూమిమీద నుంచి ఎటువంటి ధుర్భిని సహాయం లేకుండానే చూడవచ్చు. భూమి తర్వాత ఎక్కువ సాంద్రత కలిగిన గ్రహం మెర్క్యూరీనే. మెర్క్యూరీ యొక్క మాగ్నటిక్ ఫీల్డ్ భూమి యొక్క మాగ్నటిక్ ఫీల్డ్ కన్నా బలహీనంగా ఉంటుంది. ఉల్కల యొక్క పేలుడు లేదా తాకిడి వలన గ్రహాల మీద ఏర్పడే బిలాలను క్రేటార్ అంటారు. సౌర వ్యవస్థలో ఎక్కువ క్రేటార్స్ కలిగి ఉన్న గ్రహం మెర్క్యూరీ. మెర్క్యూరీ ఉపరితలం మీద ఆక్సిజన్, సోడియమ్, పొటాషియమ్, హైడ్రోజన్ మరియు హీలియమ్ వంటి రసాయనాలు చాలా తక్కువ మొత్తంలో ఉంటాయి. మెర్క్యూరీకి తోకచుక్కలకి ఉన్నట్టే ఒక తోక ఉంటుంది. సోలార్ రేడియేషన్ యొక్క ఒత్తిడి వలన, గ్రహం మీద ఉండే సోడియమ్ అణువులు వెనక్కి తోయబడి తోకలాగా కనిపిస్తాయి. మెర్క్యూరీ సూర్యుడికి దగ్గరిగా ఉన్నాకూడా దాని మీద ఐస్ ఉంది. హబుల్ టెలిస్కోప్ తో మనం మెర్క్యూరీ చిత్రాలను తీయలేం. ఒకవేళ హబుల్ తో మెర్క్యూరీ చిత్రాలను తీయడానికి ప్రయత్నిస్తే సూర్యుడి యొక్క అమోగమైన కాంతి వలన టెలిస్కోప్ కొన్ని గంటలలోనే పాడైపోతుంది. మెర్క్యూరీ సూర్యుడికి దగ్గరిగా ఉంటుంది కాబట్టి అక్కడ గ్రావిటేషన్ ఎక్కువ ఉంటుంది. కాబట్టి అక్కడికి స్పేస్ క్రాఫ్ట్ పంపడం కష్టం. ఇప్పటి వరకు మనం పంపిన స్పేస్ క్రాఫ్టుల్లో కేవలం రెండు మాత్రమే మెర్క్యూరీ వరకు చేరుకోగలిగాయి. అవే మారినర్-10 మరియు మెసెంజర్. యూరపియన్ ఏజెన్సీ, ఏపీ కొలంబియా అనే స్పేస్ క్రాఫ్ట్ ని , 2018 అక్టోబర్ లో ప్రయోగించింది. ఇది 2020 ఆగస్ట్ కల్లా మెర్క్యూరీ దగ్గరికి చేరుకుంటుంది.

## దాహర్థుల దాహం తీర్చే దిశగా చలివేంద్రం..

### అక్కలరెడ్డి స్పూర్తి అభినందించదగ్గ విషయం..



**అనంతసాగరం మార్చి 31పల్లె వెలుగు** అనంతసాగరం మండల పరిధిలోని బి అగ్రహారం గ్రామ వై ఎస్ ఆర్ సీపీ యువ నాయకులు అక్కలరెడ్డి భాస్కరరెడ్డి, అక్కలరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందరరేగా వారిరువురూ మాట్లాడుతూ వేసవికాలం వేసవి తాపానికి అటువైపుగా వెళ్లే పాదచారులు మరియు వాహనదారుల యొక్క దాహార్తిని తీర్చే దిశగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని.. మాజీ పార్లమెంటు సభ్యులు మరియు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రం రెడ్డి రాజమోహన్ రెడ్డి సూార్తితో ప్రజాసేవకు తాము అన్నివేళలా కట్టుబడి ఉంటామని వారు అన్నారు. ఈ నూతన చలివేంద్ర కార్యక్రమంలో అక్కలరెడ్డి రమణారెడ్డి,మాజీ నీటి సంఘం అధ్యక్షుడు, ఎంపీటీసీ అక్కలరెడ్డి కొండారెడ్డి, మాజీ ఎంపీటీసీ చమికల నాగార్జున మరియు ప్రజలు పాల్గొన్నారు.

## సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా దర్గా, మసీదులు, ఈద్గాల వద్ద పోలీసులు పటిష్టమైన భద్రత పరమైన ఏర్పాట్లు

**కర్నూలు పల్లె వెలుగు.......** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు ఈరోజు జిల్లావ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ బందోబస్తు విధులు నిర్వహిస్తున్నారు. ముస్లిం సోదరులు ,దర్గా, మసీదులు ,ఈద్గాల వద్ద ప్రార్థనలు చేపట్టడంతో తగు జాగ్రత్తలు చేపట్టారు.



## భక్తిశ్రద్ధలతో రంజాన్ పర్వదినం

**కొత్తపల్లి- పల్లె వెలుగు:** ముస్లీం సోదరులు రంజాన్ మాసం అంతా ఉపవాసంతో ప్రత్యేక ప్రార్థనల అనంతరం జరుపుకొనే రంజాన్ పర్వదినాన్ని సోమవారం మండలంలోని ఆయా గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. దుద్యాల, కొక్కెరంచ, ఎదురుపాడు, శివపురం, ముసలిమడుగు, ఎర్రమఠం, గువ్వలకుంట్ల, నందికుంట, జి.వీరాపురం గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని ఈద్గాలు, మస్జీదులలో ప్రత్యేక ప్రార్థనలతో రంజాన్ను ముస్లీంలు జరుపుకొన్నారు. నూతన వస్త్రాలు ధరించి ఒకరికొకరు ఆలింగానాలు చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుసుకున్నారు.



# సకాలంలో అన్ని రకాల పన్నులను చెల్లించండి

### బేతంచెర్ల నగర పంచాయితి కమిషనర్ హరిప్రసాద్.




**బేతంచెర్ల మార్చి 31( పల్లె వెలుగు ).** బేతంచెర్ల పట్టణ ప్రజలకు, ఫ్యాక్టరీ మరియు వివిధ రకాల వ్యాపారస్తులకు బేతంచెర్ల నగర పంచాయితి కమిషనర్ హరిప్రసాద్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2024-2025సంవత్సరం నకు చెల్లించవలసిన ఇంటి పన్నులు, కొళాయి పన్నులు, జాగ పన్నులు,ట్రెడ్ లైసెన్స్ వీటికి సంభందించిన ఫీజులు, 31-03-2025 తేదీసోమవారం చివరి రోజు కనుక ప్రజలు,ఫ్యాక్టరీ యజమానులు ,వ్యాపారస్తులు గమనించి ప్రభుత్వం ఇచ్చిన వడ్డీ పై 50%రాయితీ తో తప్పక చెల్లించవలసినదిగా కోరారు సకాలములో పన్నులు చెల్లించి నగర పంచాయతీ అబివృద్దికి సహకరిచవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమ వారం రంజాన్ పండుగ అయిననూ,కలెక్షన్ కౌంటర్ తెరిచియున్నారు. కావున ప్రజలు గమనించి పన్ను చెల్లిచవలసినదిగా బేతంచెర్ల నగర పంచాయితి ప్రజలను కోరారు.



# " బాబు షూరిటీ ప్రజలను మోసం చేయడం గ్యారెంటీ "

## ఉదయగిరి వైసిపి ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి

**ఉదయగిరి మార్చి 31పల్లె వెలుగు** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఉదయగిరి ప్రజలందరికీ విశ్వావసు నామ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు మరియు ముస్లిం సహోదరులందరికీ పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు గతంలో నేను ముస్లింలకు న్యాయం చేశానని వారికి రంజాన్ తోఫా ఇచ్చానని జగన్ ఇవ్వలేదని ఊరురా ప్రచారం చేసిన చంద్రబాబు ప్రస్తుత రంజాన్ కి ముస్లింలకు రంజాన్ తోఫా ఎందుకు ఇవ్వలేకపోయారని, ముస్లింలకు రంజాన్ తోఫా ఇస్తే వారికి అండగా ఉన్నట్టు కాదని వారి హక్కుగా భావించే వఃక్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పార్లమెంటులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరసన గళం వినిపించిన సంగతి, బిల్లు పెడితే మద్దతు ఇవ్వం అని పార్లమెంట్ సాక్షిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టాండ్ ఏంటో ముస్లిం సోదరులందరికీ తెలుసని వఃక్ బోర్డు సవరణ బిల్లుపై టిడిపి వ్యతిరేకంగా ఓటు వేయగలదా అలా చేసే సాహసం చేస్తుందా అని సవాల్ విసిరారు. మోసపూరిత హామీలతో కూటమి సర్కార్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి14 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని శ్రీలంక చేశాడని అబద్ధాలు ప్రచారం చేసి అసెంబ్లీ సాక్షిగా మీ ఆర్థిక మంత్రి కేవలం 5 లక్షల కోట్లు మాత్రమే అప్పు గత ప్రభుత్వం తీసుకుందని చెప్పడం ద్వారా మీ కుటిల రాజకీయ%శీ% ఏంటో ప్రజలు గ్రహించారని ,వాలంటరీ వ్యవస్థ కొనసాగిస్తా అని మీకు 10000 గౌరవ వేతనం ఇస్తానని ఉగాది రోజున తీపి కబురు చెబుతున్నా అని వాలంటీర్ల జీవితాల్లో చేదును మిగిల్చిన ఘనుడు చంద్రబాబు అని , ఈరోజు రాష్ట్రంలో రైతులకు పెట్టుబడి సాయం కింద గత ప్రభుత్వం కంటే ఎక్కువ ఇస్తానని ఇవ్వకపోగా వారు అప్పులు తెచ్చి రాత్రింబవల్లు కష్టపడి పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర లేక పంటను తగలబెట్టడం రాష్ట్రంలో జరుగుతున్న సంగతి ప్రతి ఒక్కరికీ తెలుసని,సరైన గిట్టుబాటు ధరలు లేక రైతు అప్పులు పాలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని, మిర్చి ,కంది, మినుము, వరి ,అరటి, టమేటా పంటలకు సరైన ధరలు లేక రాష్ట్రంలో రైతులు జగన్మోహన్ రెడ్డిని గుర్తు చేసుకుంటున్నారు అని, నేను వస్తే ధరలు తగ్గుతాయని అని, నా అనుభవంతో తగిస్తాను అని ఊరురా బాదుడే బాదుడు సభలు పెట్టీ ఇప్పుడు నిత్యవసర వస్తువుల ధరలు గత ప్రభుత్వం కంటే మూడు రెట్లు అధికంగా పెంచి సామాన్య ప్రజల నడ్డి విరిచింది కూటమి ప్రభుత్వం అని , గతంలో ఊరు రా తిరిగి మేము అధికారంలో వస్తే పెట్రోల్ ధరలు తగ్గిస్తానని చెప్పి ఈరోజు దేశంలోనే ఎక్కువ రేట్లు వసూలు చేస్తూ వాహనదారులను మోసం చేయడం బాబుకే చెల్లు అని , పేదవాడికి జబ్బు చేస్తే ప్రస్తుతం హాస్పిటల్ కి వెళ్తే తిరిగి వస్తామో , రామో అనే పరిస్థితి తీసుకు వచ్చింది కూటమి ప్రభుత్వం అని ఆరోగ్యశ్రీ నీ అనారోగ్య శ్రీ గా మార్చి పేదవాడి ఆరోగ్యం పై అశ్రద్ధ చేసింది కూటమి ప్రభుత్వం అని, రాష్ట్రంలో ఉన్న విద్యార్థులకు ఫీజులు చెల్లించక పోవడం, ప్రతి నిరుద్యోగ యువకునికి నిరుద్యోగ భ ృతి కింద 3 వేల రూపాయలు చొప్పున ఇస్తాను అని చెప్పి మీరు పది నెలలు అవుతున్న ఏ ఒక్క నిరుద్యోగికి ఇవ్వకుండా మోసం చేసింది మీ ప్రభుత్వం అనీ, ఒక్కో విద్యార్థికి 30,000 రూపాయల చొప్పున రాష్ట్రంలో ఎంతమంది విద్యార్థులకు మీరు బాకీ పడి వారిని మోసం చేసారో ప్రజలకు తెలుసని, తొలి సంతకం మెగా డీఎస్సీ అని దాన్ని మూడుసార్లు వాయిదా వేసారని, మీరు నోటిఫికేషన్ విడుదల 16 వేల ఉద్యోగాల్లో 6 వేల ఉద్యోగాలు గత ప్రభుత్వంలో ప్రకటించినవని గుర్తు చేశారు, మహిళలకు ఉచిత బస్సు, డ్వాక్రా రుణాలు అని చెప్పి ఈరోజు కుంటి సాకులు చూపుతూ రాష్ట్రంలో ఉన్న మహిళలను మోసం చేసింది ఈ కూటమి సర్కార్ అని , పెన్షన్ దారుల భారం తగ్గించడానికి వ ృద్ధులను వికలాంగులను మెడికల్ టెస్ట పేరుతో సుదూరంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులను తిప్పుతూ వారికి నిత్యం నరకం చూపిస్తున్నది వాస్తవం కాదా అని, ఈ కుటమీ సర్కార్ కి తెలిసింది గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను పేర్లను మార్చడం , గత ప్రభుత్వం నిర్మించిన ప్రభుత్వ భవనాలకు పేర్లు తొలగించడం , గత ప్రభుత్వం రాష్ట్ర భవిష్యత్తు ద ృష్ట్యా విద్యార్థుల భవిష్యత్తు ద ృష్ట్యా నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేయడం, వాటి నిర్మాణాలు కొనసాగించక పోవడం, కేంద్రప్రభుత్వం మెడికల్ సీట్లు కేటాయిస్తున్నా అందుకు ఈ కూటమి ప్రభుత్వం అంగీకరించక పోవడం వాస్తవం కదా అని, ప్రభుత్వానికి ఆదాయంలో ప్రధాన భూమిక పోషించబోయే పోర్టులను



ప్రైవేటుపరం చేయడం, ఊరు వాడ మద్యం ఏరులై పారించడం తప్ప ఈ కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదని పార్టీ వ్యవస్థాపక దినోత్సవం రోజున ఎవరైనా వాస్తవాలు మాట్లాడతారని కానీ అందుకు భిన్నంగా చెప్పిన సూపర్ సిక్స్ అమలకు చేయకపోగా అధికారంలో వచ్చిన పది నెలల్లో 104 హామీలు అమలు చేశామని అబద్ధాలు చెప్పారని, ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకే చేతులెత్తేసిన చంద్రబాబు రాష్ట్రంలో వున్న మూడు ప్రాంతాలకు మూడు ఉపగ్రహాలు తయారు చేస్తా%శీ% అనీ చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు త్వరలోనే ఉదయగిరి నియోజకవర్గంలో ట్రస్ట్ ఏర్పాటు చేసే ఆలోచన ఉందని అతి త్వరలో కార్యరూపం దాలుస్తుందని మరో మారు నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్కరికి విశ్వావసు నామ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు మరియు ముస్లిం సహోదరుల%శీ%దరికీ పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# దేవులపల్లి రమేశ్ కు ఉగాది పురస్కారం

**సిద్దిపేట, నంగునూర్, మార్చి 31. పల్లె వెలుగు** :సిద్దిపేట జిల్లా నంగునూరు,మండల కేంద్రానికి చెందిన కవి, రచయిత దేవులపల్లి రమేశ్, (%ఞూూ% ఐ.ఎస్.ఓ) గుర్తింపు పొందిన,తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్,తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక, ఆధ్వర్యంలో ఉగాది సందర్భంగా సాహిత్య రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్నందుకుగాను, సేవలను గుర్తించి జాతీయ స్థాయిలో కవి, రచయిత దేవులపల్లి రమేశ్,ను అభినందిస్తూ తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక అధ్యక్షులు.పి,ఆర్,ఎస్ఎన్,మూర్తి, చెర్మన్ యం,నారాయణరావు, దాలినాయుడు అంతర్జాలం ద్వారా పంపిన ఉగాది పురస్కారం దేవలపల్లి రమేశ్ అందుకున్నారు.




# కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయాలని కోరిన ముస్లిం సోదరులు



**పాములపాడు మార్చి 31 పల్లె వెలుగు):-** మండల కేంద్రమైన పాములపాడు లో, భారతదేశ ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియపరుస్తూ, కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా చేపట్టనున్న వక్ాసవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ముస్లిం సోదరులు, అన్ని ప్రజా సంఘాల నాయకులతో కలిసి నేడు రామసముద్రం రస్తాలో ఉన్న ఈద్గా వద్దకు చేరుకొని, ప్రత్యేక ఈద్ నమాజు చేసి, పాలస్తినాపై ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణ, దౌర్జన్య యుద్ధాన్ని ఆపాలని, ఇజ్రాయిల్ పైనుండి బాంబుల వర్షం కురిపించి అమాయక పాలస్తీనా పిల్లలను, మహిళలను, అమాయక ప్రజలను లక్షల మందిని చంపి నరమేధం స ృష్టిస్తుందని, దీన్ని వెంటనే ఆపాలని అల్లాకు వేడుకుంటూ, దుఖిస్తూ ముక్తకంఠంతో దువా చేయడం జరిగింది. అదే విధంగా వక్ాసవరణ బిల్లును రద్దు చేయాలని ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈదుల్ ఫితర్ పండుగ నమాజ్ అనంతరం కేజీ రోడ్డు మీద ఉన్న మజీద్ ఏ హాస్మి దగ్గర నుండి బస్టాండ్ సర్కిల్ వరకు ర్యాలీగా బయలుదేరి, అక్కడ నల్ల చట్టానికి వ్యతిరేకంగా రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మజీదే హాస్మి ఇమామ్ షేక్.ఆరిఫ్ మౌలానా, సుభాన్ మౌలానా, నూర్ భాషా సంఘం మండల అధ్యక్షుడు పి. మౌలా హుస్సేన్, మండల కో ఆప్షన్ నెంబర్ సయ్యద్.ముర్తుజాఅలి, హాజీ షేక్. మహబూబ్ బాషా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.షేక్షావలి, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సయ్యద్.మహబూబ్ బాషా, ముస్లిం మైనారిటీ కమిటీ మండల అధ్యక్షుడు కే.ఎస్ఎం.ఖాసిం, ముస్లిం పెద్దలు ఇస్మాయిల్ అమీర్ సాబ్, అబ్దుల్లా, అన్వర్ భాష, అబ్దుల్ బషీర్ హాఫీసాబ్, షేక్. అక్బర్ బాషా, షేక్.జబీబుల్లా, తదితర ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగానికి వ్యతిరేకంగా నడుచుకుంటుందని అన్నారు. ముస్లింల వక్ా బోర్డులో ముస్లిమేతర్లను స్థానం కల్పించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వారి బోర్డుల్లో ముస్లింలకు కూడా స్థానం కల్పిస్తారా అని నిలదీశారు. ఎవరికి కేటాయించిన సంస్థల్లో వారు ఉంటే ఆ సంస్థలకు, దేశానికి కూడా మేలు జరుగుతుంది అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ వ వక్ాసవరణ బిల్లు వలన ముస్లిం సమాజానికి నష్టం కలుగుతుందని అలాగే మా పూర్వీకులు మజీదులు, ఈదుగాలు, కబ్రస్థాన్ లు, ఇతర మదరసాలు వాటి సౌకర్యాలు మరియు అవసరాలు తీర్చుకోవడం కోసం మా పూర్వీకులు భూములు దానం చేసి సహకరించి ఆలోచన భవిష్యత్ అవసరాల కోసమేనని తెలియజేశారు. ఈ చట్ట సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఐకమత్యంగా కార్యక్రమాలు నిర్వహించాలని ఆ రకంగా నిర్వహించేదానిలో అందరూ భాగస్వాములు కావాలని ఆస్తులను కాపాడుకోవడం బోర్డును సంరక్షించుకోవడమే ప్రధాన లక్ష్యంగా మన అందరి ఆలోచన ఉండాలని అందుకు అభ్యుదయవాదులు మానవతావాదులు రాజకీయ పార్టీలు అందరూ కూడా ఏదైతే మైనారిటీ వర్గంగా ఉన్న ముస్లిం సమాజానికి అండగా ఉండాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో తీర్మానం చేయించి, కేంద్రానికి పంపాలన్నారు. కూటమి ఎంపీలతో బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కూటమిలో ఉన్న పార్టీలు అన్ని ముస్లిం సమాజానికి ద్రోహం చేశారని భావించి భవిష్యత్తులో తగిన బుద్ధి వచ్చే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా వ్యాప్తంగా రంజాన్ పండుగ సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు





## -ఎలాంటి అవాంఛనీయ సంఘటనలో జరగకుండా డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా

**నంద్యాల ప్రతినిధి. మార్చి 31 . పల్లె వెలుగు ):**నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నేడు రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని దర్గా మసీదులు, ఈద్గాల వద్ద పటిష్టమైన పోలీస్ భద్రత ఏర్పాట్లు చేయడంతో పాటు చుట్టుపక్కల ప్రదేశాలపై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. రంజాన్ పవిత్రమాసంలో ముస్లిం సోదరులు ఉపవాసంతో అత్యంత భక్తి శ్రద్ధలతో అల్లాహ్ కు ప్రార్థన చేస్తారు. నేడు రంజాన్ పండుగ సందర్భంగా పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు ,దుర్గా మసీదులు ,ఈద్గాల వద్ద ప్రార్థనలు చేపట్టడంతో, ఏ విధమైనటువంటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టారు.





# సాంకేతిక ఆధారంగా నేరాల పై నిఘా...

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .**

**జిల్లా పోలీసు శాఖకు కేటాయించనున్న డ్రోన్ పనితీరు ను పరిశీలించిన... జిల్లా ఎస్పీ.**

**కర్నూలు పల్లె వెలుగు**......సాంకేతిక ఆధారంగా నేరాల కట్టడి పై ద ృష్టి పెట్టామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఈ సంధర్బంగా సోమవారం ఆంధ్రప్రదేశ్ డిజిపి ఆఫీసు నుండి కర్నూలు జిల్లా పోలీసు శాఖకు కేటాయించనున్న డ్రోన్ కెమెరా పనితీరు ను కర్నూలు ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ లో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పరిశీలించారు. ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని స్మార్ట్ పోలీసింగ్ తో నేరాలను నియంత్రించడానికి డ్రోన్ సాంకేతికతను ఉపయోగించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. డ్రోన్ కెమెరా గురించి...ఈ డ్రోన్ కెమెరా చెన్నై మార్స్ ( %హీూ=ూ%) ఎయిరో( ఓపిసి) ప్రవేట్ లిమిటెడ్ కు చెందినది.శాంతి భద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, విపత్తు నిర్వహణ, వివిధ బందోబస్తులు, బహిరంగ సభలు, జాతరలు/ఊరేగింపు సమయంలో జన సమూహాన్ని పర్యవేక్షించడం , క్రౌడ్ మేనేజ్మెంట్ ద్వారా అవాంఛనీయ సంఘటనలు నిలువరించుట, సెన్సిటివ్/హాట్స్పాట్ ప్రాంతాల్లో గస్తీ నిర్వహించుటకు, వరదలు, భూకంపాల వంటి విపత్తు సమయాలలో రెస్క్యూ %ఽ% సహాయక చర్యలు చేపట్టుట, అనుమానితులను గుర్తించడం, ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలు , పండుగలు, ఉత్సవాలు, కర్యూ లు, అత్యవసర సమయాలలో 5 కిలోమీటర్ల వరకు ఈ డ్రోన్ ప్రయాణించగలదు. నాటుసారా తయారీ, పేకాట స్థావరాలు, బహిరంగ/పబ్లిక్ ప్రదేశాల్లో అనుమానితులను, నగర శివారులలో చట్టవ్యతిరేక/అసాంఘిక కార్యకలాపాలపై , రాత్రి సమయాలలో వాహనాల నెంబర్ల ను కూడా నైట్ విజన్ కెమెరాతో పర్యవేక్షిస్తుంది. వరదలు, రెస్క్యూ సమయాలలో పే లోడ్ టెక్నాలజీ తో బాధితులకు సహాయం అందించడానికి 5 కేజిల ఫుడ్ గానీ లేదా మెడికల్ వస్తువులు గానీ తీసుకెళ్ళగలదు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ డిస్పీ రమణ, స్పెషల్ బ్రాంచ్ సిఐ తేజమూర్తి, కర్నూలు నాల్గవ పట్టణ సిఐ మధుసుధన్ గౌడ్ , ఇతర అధికారులు ఉన్నారు.



# రంజాన్ తోఫా కిట్లను పంపిణీ





## -మంత్రివ ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల ప్రతినిధి. మార్చి 31 . పల్లె వెలుగు** ):నంద్యాలలోని వేలాది నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను ఆదివారం పంపిణీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ చేశారు.పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని, నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం లోని వేలాది నిరుపేద ముస్లిం కుటుంబాలకు ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం రాజ్ టాకీస్ నందు మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ చేతుల మీదుగా , సొంత నిధులతో రంజాన్ తోఫా కిట్లను అందజేసి మానవతా ద ృక్పథాన్ని చాటుకున్న మంత్రి ఫరూక్ . ఈ కార్యక్రమంలో గోస్పాడు మండలం, నంద్యాల మండలం, నంద్యాల పట్టణం పరిధిలోని ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను అందజేశారు. తద్వార నంద్యాల నియోజకవర్గంలోని నిరుపేద ముస్లిం కుటుంబాలకు ఈ రంజాన్ మరింత ప్రత్యేకమైంది. ఈ తోఫాలో ఒక నెలకు సరిపడా 10 రకాల నిత్యావసర సరుకులు ఉండగా, వేలాది మంది లబ్ధిదారులకు అందజేయడం ద్వార రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కుటుంబం ముస్లిం సోదరుల ముఖాల్లో చిరునవ్వు నింపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.



# ముస్లిమ్ సోదరుల అభివృద్ధికి, సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం



**ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి**

**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్**

**కర్నూలు నగరంలో రంజాన్ ప్రార్థనలో పాల్గొన్న మంత్రి టీజీ భరత్,జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు పల్లె వెలుగు ...ముస్లిమ్ సోదరుల అభివృద్ధికి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు..సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా నగరం లోని పాత ఈద్గాలో జిల్లా కలెక్టర్, ముస్లిం సోదరులతో కలిసి మంత్రి టీజీ భరత్ ప్రార్థనలు చేశారు..అనంతరం మంత్రి, కలెక్టర్ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముస్లిం సోదరులందరూ ఎంతో పవిత్రతతో, భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకుంటున్న పండుగ రంజాన్ అని పేర్కొన్నారు. వర్షాలు బాగా కురిసి, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా ఉండేలా దీవించాలని అల్లాహ్ ను ప్రార్థించానని మంత్రి తెలిపారు..నిన్న ఉగాది, నేడు రంజాన్ పండుగలు రావడం సంతోషం అని, కర్నూలు నగరంలో కుల, మతాలకు అతీతంగా అందరూ అన్ని పండుగలను జరుపు కోవడం ఆనవాయితీ అని మంత్రి పేర్కొన్నారు.. ఇలా హిందూ, ముస్లిం భాయి భాయి నినాదానికి ప్రతీక కర్నూలు నగరం అని మంత్రి పేర్కొన్నారు. త్యాగానికి ప్రతీక రంజాన్: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా త్యాగానికి ప్రతీక రంజాన్ అని, రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు క్రమశిక్షణ, ధార్మిక చింతన, నియమనిష్టలతో నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో అల్లాహ్ ను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొన సాగిస్తారనిజిల్లా కలెక్టర్ పి



రంజిత్ బాషా పేర్కొన్నారు.. ఈరోజు రంజాన్ పండుగ జరుపుకుంటున్న సందర్భంగా జిల్లా ప్రజలందరికీ కలెక్టర్రంజాన్పండుగశుభాకాంక్షలు తెలియజేశారు..

## "వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని నల్లబ్యాడ్జీలతో నిరసన



కొత్తపల్లి- పల్లె వెలుగు కేంద్ర ప్రభుత్వాలు తీసుకువస్తున్న వక్ఫ్ సవరణ బిల్లును రద్దుచేయాలని మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద ముస్లీంలు సోమవారం చేతులకు నల్లబ్యాడ్జీలు ధరించి ప్రభుత్వాలకు నిరసన తెలియ జేశారు. ఈ సందర్భంగా ముస్లీంసోదరులు ఖాజా, వహీద్, బషీర్, ఇస్మాయిల్, మొల్ల భాషా, మహమ్మదన్నిఫ్. పెద్ద హుస్సేన్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా నడుస్తుందన్నారు. వక్ఫ్ బోర్డులో ముస్లీమేతర్లకు స్థానం కల్పించడం ఒక దుశ్చర్య అన్నారు. ఎవరికి కేటాయించిన సంస్థల్లో వారు ఉంటే ఆ సంస్థలకు, దేశానికికూడా మేలు జరుగుతుందన్నారు. వారి బోర్డుల్లో కూడా ముస్లీంలకు స్థానం కల్పిస్తారా అని ప్రశ్నించారు.వక్ఫ్ సవరణ వల్ల ముస్లీం సమాజానికి నష్టం కలుగుతుందన్నారు. అలాగే పూర్వీకులు మస్జీదులు, ఈద్గాలు, కబ్రస్థాన్లు, ఇతర మదరస్సాలు వాటి సౌకర్యాలు, అవసరాలు తీర్చుకోవడం కోసం భూములు దానం చేశారని, భవిష్యత్తు అవసారల కోసమేనని అన్నారు. ఈ చట్ట సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఐక్యమత్యంగా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నజీర్, షరీఫ్, మౌలాలి, సలాం, హన్సీర్, చాంద్ బాషా, ముర్తుజావలి, సయ్యద్, అలీ, అలీబాషా, మాలిక్, షాదీక్, షాజీద్, హసన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పౌర స్వేచ్ఛను ప్రజాస్వామ్యాన్ని విధ్వంసం.

**ఉస్మానియా యూనివర్సిటీలో ప్రభుత్వం విధించిన నిర్బంధ ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలి!**

**ప్రజా వ్యతిరేక, దళారీ నిరంకుశ బూర్జువా(కార్పోరేట్) అనుకూల నిషేధపు ఆంక్షలను ఎత్తి వేసే వరకు విద్యార్థులంతా ఐకంగా పోరాడండి!!**

**తెలంగాణ రాష్ట్ర మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ లేఖ విడుదల**

ములుగు జిల్లా బ్యూరో : మార్చి31(పల్లె వెలుగు )

కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల 13వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్టర్ ద్వార యూనివర్సిటీలో ఎలాంటి ఆందోళనలు, ధర్నాలు, నిరసనలు చేయకూడదని ఉత్తర్వులు జారీ చేసారు. ఈ ఉత్తర్వులకు విరుద్ధంగా వ్యవహరించిన వారినీ కఠినంగా శిక్షిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. యూనివర్సిటీలో అభ్యుదయ, విప్లవ చైతన్యం కలిగి ఉన్న విద్యార్థుల పోరాటాలను అణిచివేయడానికి విద్యార్థుల ఆందోళనలను, ధర్నాలను నిషేధించింది. ప్రభుత్వం చేపట్టిన ఈ చర్య రాజ్యాంగ విరుద్ధం. అప్రజాస్వామికంగా ఇలాంటి



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ

నిరంకుశత్వ చర్యలు దేశ బహుషత్ ను నాశనం చేస్తాయి. ప్రభుత్వం కేవలం కార్పొరేట్ల (దళారీ నిరంకుశ బూర్జువా వర్గం)కు విద్యను ప్రవేటిపరం చేయడం, యూనవర్సిటీ భూములను కార్పొరేట్లకు అప్పచెప్పడానికి (అమ్మకానికి) పథకాన్ని రూపొందించారు. అందులో భగంగాంగానే యూనివర్శిటీలో ఘోరమైన నిరంకుశ పాలన కొనసాగుతుంది. 32వ రాజ్యంగా చట్ట సవరణ ద్వారా చట్టబద్ధత కల్పించన సెంట్రల్ యూనవర్సిటీకి సంబంధించిన భూములను రాజ్యాంగం కల్పించిన చట్టబద్ధతను పట్టించి కోకుండా 400 ఎకరాలను అమ్మకానికి పెడుతున్నారు. ఈ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించే వారి గొంతును నొక్కేస్తున్నారు. నియంతృత్వ విధానాలను అమలు చేస్తూ కనీస పౌర స్వేఛను, ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్నారు. నేటి పాలకుల విధానాలు వలన మునుపెన్నటి కంటే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. చేసారు. యూనివర్సిటీ విద్యార్థులు నిజాం ప్రభుత్వం మొదలు నేటి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలన వరకు వ్యతిరేకిస్తూ ఇప్పటికీ పోరాడుతూనే ఉన్నారు. దేశ రాజకీయాల్లో, ముఖ్యంగా తెలంగాణ సామాజిక, రాజకీయ, ఆర్థిక



పోరాటాలలో క్రియాశీలంగా పాల్గొన్నారు. కేవలం విద్యార్థుల సమస్యలకే పరిమితం కాలేదు. ప్రజల మౌలిక సమస్యల పరిష్కారానికి అనేక నేడు చాలా మంది అనుభవిస్తున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక ఫలితాలన్నీ విద్యార్థులు చేసిన విరోచిత పోరాటాల ఫలితమే. కానీ నేడు దోపిడీ పాలక వర్గాలు మాత్రం దళారీ నిరంకుశ బూర్జువా వర్గాల ప్రయోజనాలను పరిరక్షించడం తమ ప్రధాన లక్ష్యంగా

పెట్టుకొన్నాయి. అందులో భాగంగానే యూనవర్సిటీలో కొనసాగుతున్న ప్రజావోద్యమాలపై అణిచివేత ఆంక్షలను విధించాయి. ఉస్మానియా యూనివర్సిటీలో ప్రభుత్వం విధించిన నిర్బంధ ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలి. ప్రజా వ్యతిరేక, దళారీ నిరంకుశ బూర్జువా (కార్పోరేట్ ) అనుకూల నిషేధపు ఆంక్షలను ఎత్తిచేసే వరకు విద్యార్థులంతా ఐక్యంగా ఉద్యమించండి. తెలంగాణ మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ పిలుపునిచ్చారు

## పాణ్యం నియోజకవర్గ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు.

**పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి**



కర్నూలు పల్లె వెలుగు ......సోమవారం రంజాన్ పండుగను పురస్కరించుకొని పాణ్యం నియోజకవర్గం పరిధిలోని కల్లూరు అర్బన్ : 33వ వార్డులోని మైనార్టీ నాయకులు కల్లూరు బాషా ఆహ్వానం మేరకు నివాసానికి వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ నెల రోజులు ఎంతో పవిత్రంగా అల్లాను స్మరిస్తూ ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరీ సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి కార్పొరేటర్లు నరసింహులు , సాన శ్రీనివాసులు , సాపూరి వీరయ్య వైఎస్ఆర్సీపీ నాయకులు రంగప్ప మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు...



## ప్రేమ దయ సహనం సంతోషాల కలయికే రంజాన్

**మండల వ్యాప్తంగా ఘనంగా రంజాన్ వేడుకలు.**



మద్రిపాడు మార్చి 31 పల్లె వెలుగు : ప్రేమ దయాసహనం సంతోషాల కలయికే రంజాన్ వేడుకలని ముస్లిం మత పెద్దలు పేర్కొన్నారు సోమవారం మండల పరిధిలోని మద్రిపాడు అల్లంపాడు పల్లవోలు చెంచులూరు కదిరినేనిపల్లి క ృషా?పురం నందవరం చిలకపాడు తదితర గ్రామాలలోని దర్గాలలో పవిత్రమైన రంజాన్ ప్రార్థనలను నిర్వహించారు ముస్లిం సోదరులు మసీదులో సామూహిక ప్రార్థనలకు వేదిక ఏర్పాటు చేసుకొనిస కుటుంబ సమేత పెద్ద ఎత్తున ప్రార్థనలకు తరలివచ్చారు రంజాన్ పండుగ మానవులకు మార్గదర్శకం సత్యాన్ని తెలిపే ఉపదేశం అన్నారు ముస్లిం సోదరులు ఈ పర్వదినాన్ని జరుపుకొని మత



సామరస్యాన్ని చాటుకోవడం సూర్తిదాయకమన్నారు వరుణ దేవుడు కరుణించి చక్కగా వర్షాలు కురిసి సమ ృద్ధిగా పంటలు పండి ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని మత పెద్దలు ప్రార్థనలు చేశారు జీవించాలని మత పెద్దలు ప్రార్థనలు చేశారు ప్రార్థనలు అనంతరం ముస్లిం సోదరులు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు

## పశ్చిమ హైదరాబాద్ ఢిల్లీలా కాలుష్య ప్రాంతంగా మారే ప్రమాదముంది: హెచ్‌సీయూపై కేటీఆర్

భాగ్యనగరంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) పరిసర ప్రాంతాలు మాత్రమే స్వఛమైన గాలిని అందించే ప్రదేశాలుగా ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. భవిష్యత్తులో పశ్చిమ హైదరాబాద్ ఢిల్లీ మాదిరిగా వాయు కాలుష్యంతో నిండిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఊపిరి తీసుకోవడం కూడా కష్టమయ్యే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ ప్రాంతంలోని భూమిని సంరక్షించగలిగితే హైదరాబాద్ నగరానికి ఊపిరితిత్తుల్లా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. 400 ఎకరాల భూమిని విక్రయించి రూ. 30 వేల కోట్లు సంపాదించాలని కాంగ్రెస్ పార్టీ నేతలు చూస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆ భూములను విక్రయించడానికి వారికి ఏం హక్కు ఉందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఫ్యూచర్ సిటీ కోసం 45 వేల ఎకరాలను సిద్ధం చేస్తున్నప్పుడు, ఈ 400 ఎకరాలు ఎందుకని నిలదీశారు. హైకోర్టులో పిటిషన్ విచారణకు రాకముందే భూమిని చదును చేస్తున్నారని ఆరోపించారు. కోర్టుకు వరుసగా నాలుగు రోజులు సెలవులు రావడంతో ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే భూములను చదును చేస్తోందని మండిపడ్డారు.

వందల సంఖ్యలో పోలీసులను మోహరించి, అడ్డుకునే వారిని కొడుతూ, మహిళల పట్ల దుశ్శాసన పర్వాన్ని తలపిస్తూ భూమిని చదును చేస్తున్నారని ఆరోపించారు. అక్కడ జరుగుతున్న అన్యాయం తమకు కనపడటం లేదా, వినపడటం లేదా అని నెమళ్లు సహా వివిధ జంతువులు ప్రశ్నిస్తున్నాయని అన్నారు. హెచ్‌సీయూ విద్యార్థుల పోరాటానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి సీతక్క .

ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 31 పల్లె వెలుగు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుజిత్ రెడ్డి ఎంగేజ్ మెంట్ కార్యక్రమానికి హాజరై కాబోయే వధు వరులను ఆశీర్వదించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణ అభివ ృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క.



**హైదరాబాద్** ఈ రోజు హైదరాబాద్ శంషాబాద్ లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుజిత్ రెడ్డి ఎంగేజ్ మెంట్ కార్యక్రమానికి హాజరు కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివ ృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల నాయకులు కార్యకర్తలు ఉన్నారు



## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు.

ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 31 పల్లె వెలుగు : అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు, ములుగు జిల్లా మాజీ జడ్పీ చైర్మన్, ములుగు నియోజకవర్గం బి. ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జి శ్రీమతి బడే నాగజ్యోతి పిలుపుమేరకు.... ఈ రోజు రంజాన్ పర్వదినం సందర్భంగా ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఈద్గా వద్దకు మండల అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో మండల నాయకులతో కలిసి వెళ్లి ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ఎస్ పార్టీ నాయకులు. ముస్లిం సోదర సోదరీమణులు 30 రోజులు పవిత్ర ఉపవాసాలు ఉండి రోజుకు 5 సార్లు నమాజ్ ప్రార్థనలు చేసి ఉపవాస దీక్షలు విరమించే పవిత్ర రంజాన్ రోజు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవిందనాయక్ సీనియర్,నాయకులు తుమ్మ మల్లారెడ్డి, దన్నపునేని కిరణ్,కుమ్మరి చంద్రబాబు,కాళ్ళ రామక ృష?,సోషల్ మీడియా ఇంచార్జి జాడి బోజారావు,జూపాక నవీన్ పాల్గొన్నారు.



## పుణ్య క్షేత్రాలను సందర్శించుకున్న ప్రముఖులు

కొత్తపల్లి- పల్లె వెలుగు మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రాలైన సంగమేశ్వరం, కొలనుభారతి క్షేత్రాలను కర్నూలు లోకాయుక్తా జిల్లా జడ్జీ రజిని రెడ్డి దంపతులు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, మాజీ టీటీడీ ఈఓ ఐవీ. క ృషా?రావులు సోమవారం దర్శించుకున్నారు. ముందుగా సంగమేశ్వరం చేరిన



వీరికి ఆలయ పురోహితుడు తెలకపల్లి రఘురామ శర్మ ఆలయ సంప్రదాయాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ చరిత్రను వివరించారు. అదేవిధంగా వారు వేపధారు శివలింగానికి ప్రత్యేక పూజలు చేసుకొన్నారు. అనంతరం కొలనుభారతిదేవి ఆలయాన్ని చేరుకొని సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసుకొన్నారు. అక్కడే ఉన్న సప్తశివాలయాలను, ఛారుఘోషిని నదిని తిలకించారు.



## రంజాన్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎం.పి బస్తిపాటి నాగరాజు

కర్నూలు పల్లె వెలుగు .....రంజాన్ పండుగ సందర్భంగా కర్నూలు నగరంలోని సంతోష్ నగర్ వద్ద ఉన్న ఈద్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో ఎం.పి బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు.. ముందుగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసిన ఆయన అనంతరం వారిని



ఆత్మీయంగా ఆలింగనం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు... స్నేహం, కరుణ, క్రమ శిక్షణ దయగుణాలకు రంజాన్ ప్రతీక గా నిలుస్తుందన్న ఎం.పి..అల్లా ఆశీసులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు..

# ఏప్రిల్ 11న ఒంటిమిట్టలో శ్రీ సీతారాముల కల్యాణానికి విస్తృత ఏర్పాట్లు








## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఏప్రిల్ 5వ తేదీ నుండి ఏప్రిల్ 15వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాలు

కడప, చీఫ్ బ్యూరో మార్చి 31 : పల్లె వెలుగు అత్యంత చారిత్రాత్మక ప్రాశస్త్యం ఉన్న ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయంలో ఏప్రిల్ 11న జరిగే శ్రీ సీతారాముల కళ్యాణానికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంటిమిట్ట టిటిడి కళ్యాణ మండపం సమీపంలోని పరిపాలన భవన సమావేశ మందిరంలో... ఎస్పీ అశోక్ కుమార్, టీటీడీ జెఈఓ వీరబ్రహ్మం, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు లతో కలిసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు, కల్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారులు, టీటీడీ అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఏప్రిల్ 5 వ తేదీ నుండి ఏప్రిల్ 15వ తేదీ వరకు శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగనున్నాయన్నారు. అందులో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ముఖ్యంగా ఏప్రిల్ 11వ తేదీన జరిగే శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు ప్రముఖులు, అత్యంత ప్రముఖులు రావచ్చనే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఆ మేరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా, టీటీడీ, పోలీస్ అధికారులు సంయుక్తంగా, నిర్దిష్ట ప్రణాళికలతో విధులను నిర్వర్తించాలన్నారు. రాములవారి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు కళ్యాణవేదిక ముందు ఏర్పాటు చేసిన ఒక్కో గ్యాలరీకి ఒకరిని ఇంఛార్జిగా నియమిస్తామన్నారు. ఎక్కడా కూడా జనం తొక్కిసలాట జరుగకుండా అధికారులు, పోలీస్ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రసాదం కౌంటర్ల వద్ద ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతిఒక్కరికీ తాగునీరు, అన్న ప్రసాదం కొరత లేకుండా అందేలా చూడాలన్నారు. అలాగే కడప, రాజంపేట వైపు నుంచే ఆర్టీసీ బస్సులకు పార్కింగ్, అలాగే ఇతర జిల్లాలనుంచి ఎన్ని బస్సులు వస్తున్నాయో తెలుసుకుని పక్కాగా ప్లాన్ రూపొందించుకుని పార్కింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఒకవేళ పార్కింగ్ దూరంగా ఉంటే అక్కడి నుంచి కళ్యాణవేదిక వద్దకు భక్తులను తీసుకువచ్చేందుకు ఉచిత బస్సులను ఏర్పాటు చేయాలని టిటిడి జెఈవో కు తెలిపారు. వాహనాల పార్కింగ్ వద్ద టోయింగ్ వాహనాలను సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కళ్యాణోత్సవానికి హాజరయ్యే భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా ప్రత్యేక విద్యుత్ దీప అలంకరణతో అర్చిలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు కావాల్సిన అన్ని రకాల మౌలిక, కనీస వసతులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలన్నారు. భద్రతా ఏర్పాట్లు, శానిటేషన్, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, తాగునీరు, భక్తులకు అన్నప్రసాదాలు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ కంట్రోల్, ఆర్టీసీ రవాణా సౌకర్యం, సూచిక బోర్డులు ఏర్పాటు, కంట్రోల్ రూం ఏర్పాటు, సీసీ కెమెరాలు, విద్యుత్, అగ్నిమాపక వాహనాలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, 108 వాహనాలు, అత్యవసర మందులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, తాత్కాలిక మెడికల్ క్యాంపులు, అక్కడక్కడ హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు మొదలైన అన్ని అంశాలను ఎలాంటి కొరత లేకుండా.. ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రాత్రి వేళలో కళ్యాణోత్సవం చేస్తున్నందున విద్యుత్ దీపాలంకరణ తో పాటు.. అత్యంత పటిష్ట చర్యలను కూడా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా విద్యుదీకరణ, తోరణాలు, పుష్పాలంకరణ, స్వాగత ఆర్చిలు, ఎల్ఈడి బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. టిటిడి అధికారులు, జిల్లా యంత్రాంగం, పోలీసులు సమిష్టి కృషి చేసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గ్యాలరీ వద్ద గట్టి భద్రతా చర్యలు చేపడతామన్నారు. గతంలో నిర్వహించిన శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు, కళ్యాణోత్సవాల అనుభవాలను గుర్తుంచుకొని.. ఎక్కడా, ఎలాంటి చిన్న పొరపాటుకు కూడా అవకాశం లేకుండా.. ఈ ఏడాది కూడా బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు టిటిడి విజిలెన్స్ %& సెక్యూరిటీ అధికారులు సంపూర్ణ సహకారాలు అందించాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా.. ప్రత్యేక టీములను ఏర్పాటు చేశామన్నారు. అన్ని పార్కింగ్ ప్రదేశాల వద్ద ప్రత్యేక పోలీసు భద్రతా సిబ్బందిని నియమిస్తున్నామన్నారు. వాహనాల ద్వారా వచ్చే భక్తులకు, బస్సుల ద్వారా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు చేపట్టామన్నారు. టీటీడీ జెఈవో వీరబ్రహ్మం మాట్లాడుతూ.. టిటిడిలోని అన్ని విభాగాలు, జిల్లా యంత్రాంగం, పోలీసులు సమిష్టి కృషి చేసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని అధికారులను కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గ్యాలరీ వద్ద శ్రీవారి సేవకులను నియమిస్తామన్నారు. గతంలో నిర్వహించిన శ్రీ కోదండరామ బ్రహ్మోత్సవాలు, కళ్యాణోత్సవాల అనుభవాలను గుర్తుంచుకొని.. ఎక్కడా, ఎలాంటి చిన్న పొరపాటుకు కూడా అవకాశం లేకుండా.. ఈ ఏడాది కోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు టిటిడి తరపున సంపూర్ణ సహకారాలు అందిస్తామన్నారు.

**బ్రహ్మోత్సవ కార్యక్రమాల వివరాలు..** ఏప్రిల్ 5వ తేదీ బ్రహ్మోత్సవాల అంకురార్పణ కార్యక్రమంతో ప్రారంభమవుతాయని, 6వ తేదీ శ్రీరామనవమి రోజున మొదటి రోజు ధ్వజారోహణంతో స్వామివారి బ్రహ్మోత్సవాల ప్రారంభం, పోతన జయంతి, కవి సమ్మేళనం, సాయంత్రం శేష వాహన అలంకారం కార్యక్రమాలు జరుగుతాయి. ఏప్రిల్ 7వ తేదీ వేణు గానాలంకారం, హంస వాహనం, ఏప్రిల్ 8వ తేదీ వటపత్ర శాయి అలంకారం, సింహ వాహనం, 9వ తేదీ నవనీత కృష్ణాలంకారం, హనుమత్సేవ. 10వ తేదీ మోహినీ అలంకారం, గరుడసేవ 11వ తేదీ శివధనుర్భంగాలంకారం, సాయంత్రం సీతారాముల కల్యాణాన్ని, గరుడ వాహన సేవలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. శ్రీ సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్య పట్టు వస్త్రాలు సమర్పిస్తారని సమాచారం. 12న రథారోహణం, రథోత్సవము, ఏప్రిల్ 13న కాళీయమర్దనాలంకారం, అశ్వవాహనం. 14వ తేదీన చక్రస్నానము, మహాపూర్ణాహుతి, ధ్వజావరోహణం, 15న పుష్పయాగము జరుగనుంది.

**ఆలయ దర్శనం, కళ్యాణ వేదిక పరిశీలన :** అంతకు మునుపు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తితిదే అధికారులు, జిల్లా అధికారులతో కలిసి.. ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయాన్ని సందర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అధికారులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి.. ప్రత్యేక పూజలు నిర్వహించి.. తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం సమీపంలోని శ్రీకోదండరామ స్వామి కల్యాణ వేదికను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను క్షుణ్ణంగా అవలోకించి కల్యాణ వేదిక, గ్యాలరీలు, రోడ్లు, బారికేడ్లు, పార్కింగ్, విద్యుత్, ఇతర క్లీనింగ్ వంటి పనులపై అధికారులకు దిశానిర్దేశం చేసి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కడప, జమ్మలమడుగు, పులివెందుల ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చిన్నయ్య, టిటిడి డిప్యూటీ ఈవో నటేష్, డిఆర్డీఏ పీడీ ఆనంద్ నాయక్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా ఫైర్ అధికారి ధర్మారావు, డీఎంహెచ్ఓ డా.నాగరాజు, సిపివో వెంకటరావు, డీపీఓ, పంచాయతీ రాజ్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఏపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ రమణయ్య, డిటిసి, ఆర్టీసీ అధికారులు, టిటిడి, ఈ%&%పిఆర్ పిఆర్వోలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## గ్రామ దేవత పూజా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కోట్ల



పల్లె వెలుగు, మార్చి 31 డోన్ మండలం దేవరబండ గ్రామంలో సోమవారం గ్రామ దేవత పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు. పూజా కార్యక్రమంలో పాల్గొని, గ్రామ ప్రజలతో ఆత్మీయంగా మమేకమై, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కేశన్న గౌడ్, ఓబులాపురం శేషి రెడ్డి,రాము గౌడ్, టిడిపి కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల పై కాంగ్రెస్ నాయకులు ఆరా..!



ములుగు జిల్లా ప్రతినిధి : మార్చి 31 ( పల్లె వెలుగు మంగపేట : మే నెలలో పది రోజుల పాటు జరిగే హేమాచల శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల పై మంత్రి సీతక్క దృష్టి సారించి గుట్ట పై భక్తుల సౌకర్యార్థం చేయవలసిన ఏర్పాట్లు, అభివృద్ధి పనుల పై ఆరా తీశారు. ఈ క్రమంలోనే సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, సీనియర్ నాయకుడు వల్లెపల్లి శివయ్యల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుల బృందం సోమవారం హేమాచలాన్ని సందర్శించి దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారులు, అర్చకుల నుండి వివరాలను సేకరించారు. మే నెలలో జరగనున్న బ్రహ్మోత్సవాలకు సంబంధించి గుట్ట పై వసతులు, భక్తులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాల పై తగిన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులు, సౌకర్యాల పై మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరించనున్నట్లు నాయకులు తెలిపారు. అనంతరం నాయకులు స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కర్రి నాగేంద్రబాబు, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కాటబోయిన నర్సింహారావ్, జిల్లా కార్యదర్శి పూజారి సమ్మయ్య, మండల ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్సయ్య గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పల్లికొండ యాదగిరి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హిదయతుల్లా, సింగిల్ విండో డైరెక్టర్ గంట సునీత రామారావు, సీనియర్ నాయకులు నల్లెబోయిన సాంబశివ రెడ్డి, సున్నం ఆనందం, వెంగల బుచ్చిరెడ్డి, గంగినేని శేషగిరి, తుమ్మల ముఖర్జీ, బోసుగు హనుమంతరావు, గద్దం చిరంజీవి, ఎర్రం గారి సురేష్, నిమ్మల రాంబాబు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## నగర ప్రజల సహకారానికి కృతజ్ఞతలు

### రూ.71.47 కోట్లు దాటిన ఆస్తి, ఖాళీ స్థలం పన్నులు

### ఈ స్థాయిలో వసూలు చేయడం ఇదే తొలిసారి

### నగరపాలక మేనేజర్ చిన్నరాముడు, ఆర్వో ఇశ్రాయేలు





కర్నూలు పల్లె వెలుగు..... ..నగరాభివృద్ధికి పన్నులు చెల్లించి సహకరించాలనే నగరపాలక సంస్థ పిలుపునకు స్పందించి, ఆర్థిక సంవత్సరం ముగింపు రోజు సైతం ఆస్తి, ఖాళీ స్థలం పన్నులు చెల్లించి సహకరించిన బకాయిదారులందరికీ నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు, ఆర్వో ఇశ్రాయేలు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం వారు నగరపాలక కార్యాలయంలోని పన్ను వసూలు కేంద్రంతోపాటు, సి క్యాంపు, బాలాజీ నగర్, కల్లూరు వార్డు కార్యాలయంలో ఉన్న ప్రత్యేక కౌంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మేనేజర్, ఆర్వో మాట్లాడుతూ.. గతంలో ఎప్పుడు లేనంతగా రూ.71.47 కోట్లు (సాయంత్రం 05:45 వరకు) ఆస్తి ఖాళీ స్థలంపు పన్నులు వసూలు అవ్వడం నగరపాలక యంత్రాంగానికి సరికొత్త ఉత్సాహాన్ని నింపిందన్నారు. అలాగే తాగునీటి కొళాయి చార్జీలు రూ.7.76 కోట్లు వసూలు చేయడం జరిగిందన్నారు.

## గడివేముల్లో టిడిపి కన్వీనర్ ఆధ్వర్యంలో దేశం బ్రదర్స్ యూత్ వాలంటీర్స్..



పల్లె వెలుగు గడివేముల దినపత్రిక. నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలంలో వారి పండుగ సందర్భంగా గడివేముల మూల పెద్దమ్మ జాతరలో వచ్చే భక్తులకు సహాయ సహకార అందించేందుకు మండల కన్వీనర్ దేశం సత్యనారాయణ రెడ్డి మరియు నరేంద్ర రెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో దేశం బ్రదర్స్ యూత్ వాలంటీర్స్ అనే యువకులను తయారు చేసి ఎక్కడ అల్లరు జరగకుండా సహాయ సహకారాలు అందించేందుకు యూత్ ను ఎంతగానో తోడ్పడుతుందని ఏర్పాటు చేయడం జరిగింది, మరియు గడివేముల పోలీస్ పాణ్యం సీఐ గారి ఆధ్వర్యంలో ఈ పండుగ లో ప్రత్యేక పోలీస్ టీములు ఏర్పాటుచేసి జాతరకు వచ్చే వారిపై ట్రాఫిక్ నియంత్రణకు పాటించేందుకు ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లను అనునిత్యం పోలీసువారి ఆధ్వర్యంలో పరిరక్షణ ఉంచడం జరుగుతున్నది.

## ముస్లిం సోదరులకు పవిత్రమైన మాసం రంజాన్



దొర్నిపాడుమార్చి 31 పల్లె వెలుగు ముస్లిం సోదరులకు పవిత్రమైన మాసము రంజాన్ మాసమని ముస్లిం మత పెద్ద ఇమాముల్ల అబ్దుల్ అఫీస్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం దొర్నిపాడు మండలంలోని ముస్లిం సోదరులందరూ ఈద్ గా లో రంజాన్ (ఈదుల్ ఫితర్ )నమాజ్ చేశారు అన్నారు,ఈ పవిత్ర నెలలో నె దివ్య ఖురాన్ అవతరించిందిఅన్నారు ,ఈ నెల దానధర్మాలకునిదర్శనం అన్నారు ముస్లిం లు 30రోజు లు ఖఠోర ఉపవాసం ఉంటారన్నారు ప్రతి ముస్లిం. ఫిత్రా రూపం లో కుటుంబ లో ప్రతి ఒక్కరి పై 110రూపాయలు పేదల కు దానం చేయాలని సంవత్సరానికి సంవత్సరానికిలక్షలకుంటే ఆదాయం ఉన్నా లేక అధరణ లు ఉన్నా వాటి పై 2.5శాతం జకత్ రూపం లో ముస్లిం పేదలకు దానం చేయాలన్న రు ,ఈ వన్నీ ప్రతి ముస్లిం రంజాన్ నెలలో పాటించాలని ఖురాన్ లో ఉన్నదన్నారు. ఈ నమాజ్ లో పెద్ద సంఖ్య లో ముస్లిం లు పాల్గొన్నారు

## వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా నిరసన



చిత్తూరు జిల్లా బ్యూరో, ( కుప్పం పల్లె వెలుగు మార్చి 31: చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో ముస్లిం సోదరులు కదం తొక్కారు. వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా చిత్తూరులో శాంతియుత నిరసన సోమవారం చేపట్టారు. మసీదులో ప్రార్థన చేసిన అనంతరం ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్ ధరించి ఎన్డీఏలో భాగస్వామ్యులుగా ఉంటూ వక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు ఇస్తున్నారని చంద్రబాబు తీరుపై ముస్లిం సోదరులు శాంతియుత ర్యాలీ చేపట్టారు.

## పవిత్రతకు,త్యాగానికి, సామరస్యానికి ప్రతీక రంజాన్..

### ముస్లిం సోదరుల అభివృద్ధికి, సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం

### నూజివీడు ఈద్ గా త్వరలో మరింత అభివృద్ధి

### ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి



ఏలూరునూజివీడు, చీఫ్ బ్యూరో మార్చి31: పల్లె వెలుగు పవిత్రతకు, త్యాగానికి, మత సామరస్యానికి రంజాన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పేర్కొన్నారు. రంజాన్ సందర్భంగా సోమవారం నూజివీడు ఈద్గా పవిత్ర ప్రాంగణానికి వెళ్లి జిల్లా మరియు నూజివీడు ముస్లింలకు మంత్రి పార్థసారథి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.సుమారు 5వేల మంది ముస్లీమ్ సోదరులను ఈద్గా నందు కలిసి పేరు పేరునా పలకరించి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ముస్లిం సోదరులందరూ కలిసి ఎంతో పవిత్రతో, భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకుంటున్న పండుగ రంజాన్ అన్నారు, నూజివీడు ఈద్గా అభివృద్ధి కి త్వరలో ప్రహరీ గోడ నిర్మిస్తున్నట్లు, మరియు మేరకు పూడిక చేస్తున్నట్లు మంత్రి తెలిపారు, నూజివీడు పట్టణంలో గల ముస్లిం ల అభివృద్ధి కి 3 పేసు విద్యుత్ వెంటనే మంజూరు చేయాలని మంత్రి అధికారులకు ఆదేశించారు, మసీదు మత గురువుకు నెలసరి జీతం ప్రభుత్వం తరపున వచ్చే ప్రయత్నం చేస్తానని మంత్రి అన్నారు, ముస్లీమ్ సోదరుల అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు, ముస్లీమ్ సోదరులు త్యాగానికి సహనానికి, మంచి చేయడానికి ముందు వరుసలో ఉంటారని మంత్రి అన్నారు, ముస్లిమ్ సోదరుల వక్ఫ్ బోర్డు అభివృద్ధి కి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు, ముస్లిమ్ సోదరుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రవేశ పెట్టిందని ముస్లిం సోదరులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించిన మంత్రి,ముస్లిమ్ సోదరులకు ప్రత్యేక రిజర్వేషన్ కేటాయించి చట్టసభల్లో కి పంపి వారి అభివృద్ధికి ఎంతో కృషి చేసిన పార్టీ తెలుగుదేశం,మత కలహాలు రూపు మాపి అన్ని మతాల వారు సోదర భావంతో స్వేచ్ఛా వాతావరణంలో జీవించేలా చేసిన పార్టీ తెలుగుదేశం అన్నారు,అల్లాహ్ దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని అన్నారు, అల్లాహ్ దయ రాష్ట్ర ప్రజలందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మంత్రి ఆకాంక్షించారు. కార్యక్రమంలో ముస్లీమ్ సోదరులు,మత పెద్దలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## కడపజిల్లా ఉగాది సంబరాలలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి గారు



ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 31 కడప కలెక్టరేట్ భావనంలో తెలుగు సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను జిల్లా కలెక్టరు చెరుకూరి శ్రీధర్ ఆహ్వానమేరకు ఉగాది సంబరాల కార్యక్రమంలో పాల్గొన్న ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి గారు కార్యక్రమంలో మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ గారు జిల్లా అధికారులు పాల్గొన్నారు

## రంజాన్ మాసం

### విశిష్టత సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీక,



ఆత్మకూరు,మార్చి 31 పల్లె వెలుగు ఆత్మకూరు పట్టణంలో ఈదుల్.ఫిత్తర్(రంజాన్) వేడుకలను ముస్లిం సోదరులుఅత్యంత భక్తి శ్రద్ధలతోనిర్వహించారు. పవిత్ర పర్వదినం రంజాన్ వేడుకలు పట్టణంలో సోమవారం ఘనంగానిర్వహించారు. రంజాన్ మాసం చాలా పవిత్రమైనదని, క్రమ శిక్షణ, దాతృత్వం ధార్మిక రీయుతే రంజాన్ మాసం విశిష్టత అని.. సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగనుజరుపుకోవడం సంతోషకరమైన విషయమని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు, రంజాన్ మాసంఈసందర్భంగాఎమ్మెల్యేమాట్లాడుతూ నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా పవిత్ర రంజాన్ పండగ సందర్భంగా నంద్యాల టర్నింగ్ లోనియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ని కలిసి ఆత్మకూరు రైతు సంఘనాయకులు గౌరవ అధ్యక్షులు మెహిన్ మునీర్ భాష, మరియు కృషి పండ్ల తోట సంగం అధ్యక్షుడు బైరాపురం మహబూబ్ బాషా, సంఘం శుభాకాంక్షలు తెలిపారు ,ఈ కార్యక్రమం లో నయాజ్ సయ్యద్ రఫీక్, టైగర్ బాబు, మునలముదుగు రసూల్, బిలకల గూడూరు గౌస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు నిర్వహించిన ముస్లిం సోదరులు..



## ఈద్గా దగ్గరకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు

**రుద్రవరం ప్రతినిధి మార్చి 31 పల్లె వెలుగు** రుద్రవరం గ్రామంలో సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు గ్రామంలో గల ఈద్గా దగ్గరకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. హాఫీజ్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ పవిత్ర దైవ గ్రంథం ఖురాను అవతరించినది "రమదాన్" మాసంలోనే ...రమదాన్ పండుగ కు మరో పేరు "ఈద్ ఉల్ ఫిత్ర".ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఫిత్రా జకాత్ దానధర్మాలు చేస్తుంటారు. పండుగలు మన జీవన ప్రవంతిలో భాగమై మన జాతీయతకు, సంస్కృతీ వికాసానికి దోహదం చేస్తూ ఉన్నాయి.'పండుగ 'అనేది ఏ మతానికి సంబంధించినదైనా సరే..... దాని వెనుక ఒక సందేశం దాగి వుంటుంది.' పండుగ ' మానావాళికి హితాన్ని బోధిస్తుంది. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే "రమదాన్" పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది.ముస్లింలు చాంద్రమాన కేలండర్ను అనుసరిస్తారు. చాంద్ర మానాన్ని అనుసరించే ఇస్లామీయ కేలండర్ తొమ్మిదవ నెల"రమదాన్", దీనిని ముస్లింలు అత్యంత పవిత్ర మైనదిగా భావిస్తారు. దానికి ప్రధానమైన కారణం ' దివ్య ఖురాన్' గ్రంథం ఈ మాసంలో అవితరించడమే! క్రమశిక్షణ,దాత



ృత్వం, ధార్మిక చింతనల కలయికే "రమదాన్" మాసం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కుప్పంలో రంజాన్ వేడుకలు



**చిత్తూరు జిల్లా బ్యూరో, (పల్లె వెలుగు) మార్చి 31 :** కుప్పం పట్టణం కొత్తపేట ఈద్గాలో ముస్లిం సోదరులతో కలిసి కుప్పం తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రార్థనలతో పాల్గొని వారికి రంజాన్ శుభాకాంక్షలు సోమవారం తెలిపారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ , ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం మాట్లాడుతూ... ముస్లిం మైనారిటీ సోదరులకు ఒక ఎకరాలో నూతన షాది మహల్ నిర్మిస్తామని పేర్కొన్నారు. మైనార్టీ అభివృద్ధి పథంలో నడపడానికి తెలుగుదేశం ప్రభుత్వం మీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు రాజకుమార్, కొత్తపేట ఇన్చార్జ్ అప్పు, క్లస్టర్ ఇంచార్జ్ సత్యేంద్ర శేఖర్ పాల్గొన్నారు.

# ఉత్తమ పారిశ్రామిక వేత్తను సన్మానించిన మిత్రబృందం



**నంద్యాల ప్రతినిధి మార్చి 31 పల్లె వెలుగు:-** ఉగాది పండుగ సందర్భంగా వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారిని జిల్లా కలెక్టర్ రాజకుమారి ఉత్తమ సేవ పురస్కారంతో సత్కరించారు.జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ పారిశ్రామికవేత్తగా సేవ పురస్కారం అందుకున్న గెలిపి ఇండస్ట్రియల్ అధిపతి గెలివి రామకృష?ను పద్మావతి నగర్ వాకింగ్ అసోసియేషన్ వారు సోమవారం ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఎస్ ఈ సుధాకర్ కుమార్,వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, నెరవాటి స్కూల్ కరస్పాండెంట్ నందబాబు,మాఘ వసంత కుమార్,మాలపాటి రాజశేఖర్ ,హరి శివకుమార్ రెడ్డి,విశ్వనాథ రెడ్డి,హరినాథ్ ,ఈశ్వరయ్య ,మురళి,సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో ఉగాది కవి సమ్మేళనం

## జాతీయ సాహిత్య పరిషత్, ములుగు వారి ఆధ్వర్యంలో



**ములుగు జిల్లా బ్యూరో: మార్చి 31పల్లె వెలుగు )** జాతీయ సాహిత్య పరిషత్, ములుగు జిల్లా రామప్ప సాహితీ సమితి ములుగు సంయుక్తంగా నిర్వహించిన ఉగాది కవి సమ్మేళనం అత్యంత వైభవోపేతంగా స్థానిక రామాలయం ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగింది. కొండ్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం గౌరవ అధ్యక్షులుగా సముద్రాల శ్రీనివాసాచారి, సలహాదారులు దుర్గం సూరయ్య,రామప్ప సాహితీ సమితి ప్రధాన కార్యదర్శి హమీద్ హాజరయ్యారు. కొండ్లె శ్రీనివాస్ మాట్లాడుతూ, పరదేశుల ఆంగ్ల సంవత్సర వ్యామోహాన్ని విడనాడి మన ఈ కొత్త సంవత్సరం ఉగాది పండుగ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను అద్దం పట్టే విధంగా ప్రకృతిలో మార్పు, షడ్రుచుల సమ్మేళనంతో కష్టం, సుఖం, బాధ, ఆనందం, సంతోషాలు అన్ని కలగలిపిన మన భారతీయ సంస్కృతి చాలా గొప్పది అన్నారు.అదేవిధంగా గౌరవ అధ్యక్షులు శ్రీనివాస చారి మాట్లాడుతూ, మనం తెలుగు వారము కొత్త సంవత్సరం నూతన సంవత్సరం ఉగాది పండుగ ఈ విశ్వా వసు నామ సంవత్సరం సందర్భంగా అందరు సుఖసంతోషాలతో అష్టయిశ్వర్యాలతో చల్లగా ఉండాలి అని ఆశీర్వదిస్తూ, పంచాంగ శ్రవణమ్ వివరించి, అందరు మన దేశ సంస్కృతి ని కాపాడాలన్నారు. ఈ సందర్భంగా కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు పండితులు తమ తమ కవిత్వాలను చదివి వినిపించారు. అందరూ కూడా నూతన సంవత్సరం ఉగాది పండుగ యొక్క విశిష్టత సంస్కృతి సాంప్రదాయాలను విశ్లేషించి చదివారు. కార్యక్రమం లో అనంతరం శ్రీ చక్రవర్తుల కేశవాచారి ( దాతలుగా) వారి అమ్మగారైన సుశీలమ్మ గారి జ్ఞాపకార్థం కవులను శాలువాలు జ్ఞాపికలతో సత్కరించారు.కవి సమ్మేళనం కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కార్యక్రమం నిర్వాహకులు ధన్యవాదములు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఇంకా ఆర్. ఎస్.ఎస్. భూపాలపల్లి, ములుగు జిల్లాసహ కార్యవాహ ముక్కు సుబ్బారెడ్డి , మహర్షి విద్యా సంస్థ ల కరెస్పాండంట్ పిచ్చిరెడ్డి ,ప్రముఖ కవులు బైకని రాజు, కొత్తపల్లి పోషన్న, వేములపల్లి కుమారస్వామి,ముడుంబై ప్రవీణ్,చల్లగురుగుల రాజు వర్ధన్ ,చుంచు రమేష్ సూరం అనిల్, లెనిన్ పోతు రాజశేఖర్, ములుగు గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



# దాయాదులతో భూతగాధ





**భీ.మఠం మండలం పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 31** బ్రహ్మం గారి మఠం మండలం మద్ది రెడ్డి పల్లి గ్రామం లో దాయాదులు భూమి విషయం లో పెసల నారాయణరెడ్డి మృతి చెందాడు. ఇంకా కొంత మంది కి కాళ్ళు విరిగాయి, తలకు గాయాలు ఇంకా పూర్తి సమాచారం తెలియవలసి వున్నది

# దాతల సహకారంతో భక్తులకు చల్లటి మజ్జిగ,వాటర్ బాటిల్స్ పంపిణీ



**మహానంది, మార్చి 31పల్లె వెలుగు-** ప్రముఖ శైవ క్షేత్రమైన మహానంది పుణ్యక్షేత్రంలో ఉగాది పండుగను పురస్కరించుకొని క్షేత్రానికి వచ్చే కరా?టక, మహారాష్ట్ర భక్తుల సౌకర్యార్థం ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆధ్వర్యంలో దాతల సహకారంతో చల్లటి మజ్జిగ, వాటర్ బాటిల్స్ ఉచిత దర్శనం క్యూలైన్స్ మరియు దర్శనం అనంతరం బయటకు వెళ్ళు మార్గంలో ఏర్పాటు చేశారు. మజ్జిగ వితరణకు సహకరించిన దాత కల్లూరి రామలింగా రెడ్డి, నంద్యాల, వాటర్ బాటిల్స్ కు సహకరించిన దాత ఎన్ సి మోహన్ రెడ్డి(ప్రెసిడెంట్, రోటరీ క్లబ్), బాలకృష? ( సెక్రటరీ రోటరీ క్లబ్), శివరామకృష? (వీరభద్ర సప్లైర్స్) కోయలకుంట్ల మరియు మహానంది దేవస్థానం అర్చకులు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ మధు,దేవస్థానం అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సమస్యల పరిష్కారానికే తొలి ప్రధాన్యం

## ప్రజలు ఎక్కడా ఇబ్బందులు పడకూడదు

## బీసీ సంక్షేమ చేనేత జౌలి శాఖ మంత్రి సవిత



**అనంతపురంపెనుకొండ : చీఫ్ బ్యూరో మార్చి 31 పల్లె వెలుగు** గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యత అని మంత్రి సవిత అన్నారు. సోమందేపల్లి మండలం నాగినాయన చెరువు , గుడిపల్లి , తుంగోడు , వెలిదడకల , నడింపల్లి పంచాయతీ లోని నాయకులతో మంత్రి సమావేశం నిర్వహించారు. సమావేశంలో గ్రామాల్లో ఉన్న సమస్యల గురించి ప్రస్తావించారు. గ్రామాల వారిగా ఎలాంటి సమస్యలు ఉన్నాయన్నది ఆరా తీశారు.ఇప్పటికే అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసామని మిగిలిన సమస్యలను ప్రధాన్యత వారిగా పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు.గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు, గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ముఖ్య నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అనాధ శవానికి పాడే మోసిన ఏఎస్ఐ



**సిద్దవటం పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 31** శాంతిభద్రతలు కాపాడడమే తమ విధి అనుకోకుండా అనాధ శవానికి పాడి మోశాడు స్థానిక ఏఎస్ఐ సుబ్బరామచంద్ర మండలంలోని కనుములోపల్లె రైల్వే స్టేషన్ సమీపం వద్ద గుర్తుతెలియని 60 ఏళ్ల వయసు వృద్ధుడు ఆదివారం సాయంత్రం మృతి చెందాడని స్థానికులు తెలిపారు. సోమవారం కడప నగరానికి చెందిన శ్రీ కాశీ విశ్వనాథ సేవా సమితి ఆధ్వర్యంలో అంత్యక్రియలను నిర్వహించారు.ఈ అంత్యక్రియల్లో స్థానిక ఏఎస్ఐ సుబ్బారామచంద్ర పాడే మోసి మానవత్వాన్ని చాటుకున్నారు.అనాధ వృద్ధుడు మృతి చెందడంతో సిద్ధవటం పోలీసులు చుట్టుపక్కల విచారించారు.అతనికి సంబంధించిన వారు ఎవరూ లేకపోవడంతో హిందూ సంప్రదాయం ప్రకారం స్వఛరేద సేవా సంస్థ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ రైటర్ కొండయ్య,సమితి ట్రస్ట్ సభ్యులు గుండ్లకొండ రవి,నాగుల రాంప్రసాద్,దామోదర్ రెడ్డి,లక్ష్మణ్ సురేష్ మధు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న బిజెపి శ్రేణులు



**కేసముద్రం, మార్చి 31( పల్లె వెలుగు** సోమవారం రంజాన్ వేడుకల్లో భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొని మత సామరస్యం పాటించారు. బిజెపి మైనారిటీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఎండి ఖాసీం ఇంట్లో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పునూతుల రమేష్, వన్ నేషన్ వన్ ఎలక్షన్ కో కన్వీనర్ సింగంశెట్టి మధుకర్, వెంకన్న, సతీష్, నవనీత్ తదితరులు పాల్గొన్నారు. ఉప్పునూతుల రమేష్, మధుకర్ లు ముస్లిం సోదర సోదరీమణులందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# వైస్ చైర్మన్ రబ్బాని బ్రదర్స్ ఏర్పాటు చేసిన విందుకు హాజరైన ఎమ్మెల్యే జయసూర్య.




**నందికొట్కూరు మార్చి 31( పల్లె వెలుగు )** రంజాన్ పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రముఖ వ్యాపారవేత రబ్బాని గ్రూప్ అధినేత ముస్లిం మైనారిటీ సీనియర్ నాయకులు ఆల్ హజ్ హాజీ మాబు సాహెబ్ కుమారులు మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని, కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ లు తమ స్వగృహం నందు ఏర్పాటుచేసిన విందుకు వారి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, టిడిపి సీనియర్ నాయకులు మండ్రా సురేంద్ర నాథ్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మల్ల రబ్బాని కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ ఎమ్మెల్యేకు సాధారణంగా స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన విందులో ఎమ్మెల్యే పాల్గొని ప్రముఖ వ్యాపారవేత్త రబ్బాని గ్రూప్స్ అధినేత హాల్ హాజ్ హాజీ మాబ్ సాహెబ్ ఆయన కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విందుకు మున్సిపల్ కౌన్సిలర్లతోపాటుగా రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం, అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ భాస్కర్ రెడ్డి, టిడిపి నాయకులు ఖాతా రమేష్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, పలుచాని మహేశ్వర్ రెడ్డి, పి రమేష్, ఎస్ఎండి జమిల్,రసూల్ఖాన్,బ్రహ్మయ్యఆచారి,టిడిపినాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కేసముద్రంలో రంజాన్ వేడుకలు.

**కేసముద్రం, మార్చి 31పల్లె వెలుగు**

సోమవారం కేసముద్రం మండలంలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో పలువురు నేతలు పాల్గొని అలాయి భలాయి తీసుకుంటూ ఈద్ ముబారక్ తెలియజేస్తూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ యువజన నాయకులు షేక్ ముజ్జు స్వగృహంలో కేసముద్రం మున్సిపాలిటీ కమీషనర్ ప్రసన్నా రాణి, వార్డ్ అధికారి సింగని ప్రభాకర్ లు పాల్గొన్నారు. స్టేషన్ మాజీ ఉప సర్పంచ్ రఫీ స్వగృహంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వీరునాయక్, రాపోలు శ్రీనివాస్, వినోద్ రాజ్ లు పాల్గొన్నారు. షేక్ హమీద్, తస్లీం ఇంట్లో మిత్రులు పాల్గొన్నారు.







# భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు.

**బనగానపల్లె మార్చి 31 పల్లె వెలుగు** ముస్లింలు పరమ పవిత్రంగా జరుపుకునే రంజాన్ పర్వదినం వేడుకలను బనగానపల్లెలో ముస్లింలు సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిపారు. పట్టణంలోని అన్ని మసీదులు, ఈద్గాల్లో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. సామూహిక ప్రార్థనలతో మసీదులు, ఈద్గాల్లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు కొనసాగించిన ముస్లిములు ఆదివారం సాయంత్రం నెలవంక దర్శనంతో ఉపవాస దీక్ష విరమించారు. ఉదయం 9 గంటలకే ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించి పెద్దఎత్తున ఈద్గాకు తరలివచ్చి దైవ ప్రార్థనలో పాల్గొన్నారు. .ప్రతి ఒక్కరు నూతన వస్త్రాలు ధరించి పరిమళద్రవ్యాలు చల్లుకుని రావడంతో వాతావరణం అంతా ఆహ్లాదకరంగా మారింది. ప్రార్థనల అనంతరం సహృదయ, సదావేనాలతో ప్రతి ఒక్కరు ఆలింగనం చేసుకుని ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. మసీదులో, ఈద్గాల వద్ద జరిగిన ప్రార్థనల్లో మతపెద్దలు హిందూ, ముస్లిం సోదరులు ప్రతి ఒక్కరు మతసామరస్యాన్ని కాపాడుతూ అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఉండాలని తమ సందేశాన్ని ఇచ్చారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బనగానపల్లె సిఐలు ప్రవీణ్ కుమార్, మంజు నాథ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైదుగ్గిరెడ్డి ల పర్యవేక్షణలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.



# ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి.

## అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మండల వెంకన్న డిమాండ్.

కేసముద్రం, మార్చి 31(పల్లె వెలుగు :ఆపరేషన్ కగార్ కి వ్యతిరేకంగా ఏప్రిల్ 8న సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో హైదరాబాదు లోనీ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మండల వెంకన్న మాట్లాడుతూ చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో ఆదివాసులపై జరుగుతున్న హింస దౌర్జన్యాలు ఎన్ కౌంటర్ పేరుతో జరుగుతున్న హత్యలను అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగర్ పేరుతో సహజ సిద్ధంగా ఏర్పడ్డ ప్రకృతి సంపదను కార్పోరేట్ కంపెనీలకు కారుచౌకగా కట్టబెట్టేందుకే ఆదివాసులను విస్తాపనకు గురిచేసి, అవసరమైతే బలవంతంగా ఖాళీ చేయించి ఆ వనరులన్నీ బిజెపి అనుకూల కార్పోరేట్ శక్తులకు ఇవ్వడం కోసం కుట్రలు చేస్తుంది. బిజెపి పాలనలో మనుషులను చంపి సంబరాలు చేస్తూ డీజేతో డాన్సులు స్వీట్లు పంచుకొని తినటం క్రూరత్వానికి పరాకాష్ట. గత మూడు సంవత్సరాల నుండి హిందుత్వ శక్తులు మరింత దూకుడుగా వ్యవహరిస్తూ పనిచేస్తున్నాయి. ప్రశ్నించే శక్తులను వ్యక్తులను భయభ్రాంతులకు గురి చేస్తూ వారిపై నిర్బంధాన్ని ప్రయోగిస్తూ వివిధ రకాల తప్పుడు కేసులు ఇరికించి జైలల్లో పెడుతున్న పరిస్థితి ఉందని, మధ్య భారత దేశంలో ఆదివాసి ప్రాంతాలను సైనికీకరణ చేస్తూ పెద్ద ఎత్తున మిలిటరీ క్యాంపులు నిర్వహిస్తూ హింసను సృష్టిస్తుంది. ఏడుగురికి ఒక సైనికుడు చొప్పున ఈరోజు ఉన్నారు.




నాగాలాండ్, మణిపూర్, కాశ్మీర్ లాగా సైనిక నియంత్రణలోకి ఈ ప్రాంతాన్ని తీసుకుంటున్నారు. భారత రాజ్యాంగం పౌరులకు ఇచ్చిన స్వేఛాస్వాతంత్రాలను హరించే విధంగా, ఆదివాసులు జీవించే హక్కుని నిరాకరిస్తుందన్నారు. భారత రాజ్యాంగం ద్వారా వారికి ఇచ్చిన హక్కులను అమలు చేయకుండా చట్టాలను తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. తక్షణమే ఆపరేషన్ కగార్ ని నిలుపుదల చేయాలని, అడివి ప్రాంతాలలో నెలకొల్పుతున్న సైనిక బేస్ క్యాంపులు ఎత్తివేయాలని, ఆదివాసుల జీవించే హక్కుని కాపాడాలని, ఆదివాసీల హత్యలను ఆపాలని, ఎన్ కౌంటర్ల పేరుతో చేస్తున్న కేంద్ర ప్రభుత్వ దారుణ మారణ ఖాండను మానుకోవాలని, బూటకపు ఎన్ కౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలని కోరారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా 2026 మార్చి నాటికి నక్సలైట్లు, మావోయిస్టులను నిర్మూలిస్తామని, రాజ్యాంగానికి, చట్టానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న విషయాన్ని కోర్టులు సుమోటోగా తీసుకొని కేసు నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పాసిస్టు విధానాలకు నిరసనగా ఏప్రిల్ 8న జరిగే మహాధర్నా కార్యక్రమానికి జర్నలిస్టులు, మేధావులు, రచయితలు, కవులు, కళాకారులు, ప్రజాస్వామికవాదులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై ఎన్డీఏ ప్రభుత్వ ప్రజావ్యతిరేక పాలనను ఎండగట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలావత్ లింగన్న, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గుజ్జ దేవేందర్, పివైఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సామ పాపయ్య, బట్టు చైతన్య, భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పర్వత కోటేష్, పట్టణ కార్యదర్శి కామ్రేడ్ తెలబోయిన లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## టంగుటూరులో రైతు సంబరాలు వృషభరాజములకు బల ప్రదర్శన పోటీలు

బనగానపల్లె మార్చి 31 పల్లె వెలుగు టంగుటూరు పెద్దమ్మ తల్లి జాతర 16వ రోజు సందర్భంగా ఏప్రిల్ రెండవ తేదీన గ్రామంలో రైతు సంబరాలు నిర్వహించనున్నట్లు పెద్దమ్మ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సంబరాల్లో భాగంగా వృషభరాజములకు బల ప్రదర్శన పోటీలు నిర్వహించనున్నట్లు గెలుపొందిన వృషభమునకు 7 స్థాయిల్లో బహుమతులు అందజేసినట్లు తెలిపారు ఈ పోటీలను ప్రారంభించేందుకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి హాజరుకానున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు అదేవిధంగా ఈ పోటీలకు ఆరు పాల పండ్లు సైజు ఉన్న వృషభములకు మాత్రమే పోటీలలో పాల్గొనే అర్హత ఉన్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు,

## గ్రామ పొలిమేరల లో గల సుంకులమ్మ తల్లికి ప్రత్యేక పూజలు..





రుద్రవరం ప్రతినిధి మార్చి 31 పల్లె వెలుగు): రుద్రవరం గ్రామ పొలిమేరలో పంట పొలాల్లో గల సుంకులమ్మ తల్లి గుడికి ఉగాది పండుగ మరుసటి రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. రుద్రవరం, కొత్తపల్లె, కొత్తూరు గ్రామ ప్రజలు బోనాలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి వారి వారి మొక్కులు చెల్లించుకుంటారు. ఇప్పటికీ ఎద్దుల బండ్ల మీదనే చాలా మంది వెళ్ళటం విశేషం. మరికొంత మంది ట్రాక్టర్లు మరియు మోటారు సైకిల్ లలో ఇక్కడికి చేసుకుంటారు. భక్తులకు ఎండల దృష్ట్యా మంచి నీరు, గుడారాలు ఏర్పాటు చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా శ్రీ ప్రతాపరుద్ర ఆంజనేయ స్వామి భక్త బృందం వారి తరుపున భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం మండల పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రభుత్వ విద్యను ప్రోత్సహించకుండా ప్రైవేట్ విద్యను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వ అధికారులు



ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 31 ప్రైవేట్ కార్పొరేట్ వారికి విచ్చలవిడిగా పర్మిషన్లు ఇస్తూ ప్రైవేటు విద్యను బలోపితం చేస్తున్న అధికారులు.... నిబంధనలు పాటించకుండా అనుమతులు ఇస్తున్న అధికారులు.... రాయలసీమ వ్యాప్తంగా ఒక్క పాఠశాల కానీ కళాశాల కానీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం లేవు... పట్టించుకోని ప్రభుత్వం ఇప్పటికైనా విద్యాశాఖ మంత్రి చర్యలు తీసుకోని ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి.... రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ డిమాండ్...

ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ,

రాయలసీమ వ్యాప్తంగా స్కూల్ ఎడ్యుకేషన్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ హయ్యర్ ఎడ్యుకేషన్ సంబంధిత అధికారులు ప్రభుత్వ విద్యను ప్రోత్సహించ కుండా ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి పాటు పడకుండా ధనార్జన ధ్యేయంగా చేసుకొని కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలకు కళాశాలలకు తొత్తులుగా వ్యవహరిస్తూ ఎటువంటి నిబంధనలు పాటించకుండా వారి ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ అపార్ట్మెంట్ లలో షాపింగ్ కాంప్లెక్స్ లలో రేకుల షెడ్లలో ఎటువంటి పార్కింగ్ ప్లేస్ లేనీ స్థలాలలో సత్రాలలో కనీస మౌలిక వసతులు లేకున్నా నడుపుకుంటున్న పాఠశాలలకు కళాశాలలకు వత్తాసు పలుకుతూ ఇటువంటి వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా లక్షల రూపాయలు జీతాలు తీసుకుంటూ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తెలిసి తెలియనట్లు వ్యవహరిస్తూ ప్రైవేటు విద్యను గుట్టుచప్పుడు కాకుండా ప్రోత్సహిస్తున్న ప్రభుత్వ అధికారులు, ఈ ప్రభుత్వ అధికారులకు రాజకీయ అండదండలతో వీరిపై చర్యలు తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ విధంగా గుట్టుచప్పుడు కాకుండా పూర్తిగా ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే దిశలో ఉన్నారని రాబోయే రోజుల్లో చిన్నచిన్నగా ప్రభుత్వ విద్య కనుమరుగైపోతుందని పాఠశాలలు కళాశాలలు మూతపడే దశలో ఉన్నాయని ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేలుకొని ప్రభుత్వ విద్యను ప్రోత్సహించి ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు మెరుగుపడే దిశలో సంబంధిత అధికారులపై ఒత్తిడి తెచ్చి అభివృద్ధి పదంలో నడపాలని పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలను కళాశాలలను వాటి గుర్తింపు రద్దు చేయాలని, దీనిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు స్పందించి ప్రభుత్వ విద్యను మెరుగుపరిచే విధంగా బడ్జెట్ కేటాయించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి ప్రభుత్వ విద్యను అభివృద్ధి పథంలో నడపాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం...

## ఘనంగా రంజాన్ వేడుకలు



పల్లె వెలుగు దినపత్రిక: గడివేముల, మార్చి 31: నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం, గడివేముల మండలంలోని అన్ని గ్రామాలలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంజాన్ మాసమంత కటోర ఉపవాసాలు ఉండి అనంతరం రంజాన్ పండుగను భక్తి,శ్రద్ధలతో జరుపుకున్నారు. రంజాన్ మాసంలో ప్రతి%అ% ముస్లిం ఫిత్ర, జకాత్ చెల్లిస్తారు. ప్రతి ముస్లిం తనకున్న దానిలో కొంత ఇతరులకు సహాయం చేస్తారు. తద్వారా నిరుపేదలు కూడాను

సంతోషంగా పండగను జరుపుకుంటారు. ఈద్గాలలో ఈద్–ఉల్–ఫితర్ నమాజు చేసుకొని ఒకరినొకరు ఆ లింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకుంటారు. అనంతరం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి విందులో పాల్గొంటారు. పండుగ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీసు వారు బందోబస్తు నిర్వహించారు.

## ఏపీలో రేపటి నుంచే ఇంటర్ తరగతులు



పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 31 ఏపీ రాష్ట్రంలో రేపటి నుంచే 2025–26 ఇంటర్ విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. సెకండియర్ విద్యార్థులకు మంగళవారం క్లాసులు మొదలు కానుండగా, ఫస్టియర్లో చేరే వారికి 7వ తేదీ నుంచి అడ్మిషన్లు స్టార్ట్ అవుతాయి. ఈ నెల 23 వరకు తరగతులు నిర్వహించి వేసవి సెలవులిస్తారు. జూన్ 2న తిరిగి క్లాసులు పున: ప్రారంభం కానున్నాయి. అలాగే జూ.కాలేజీల పని వేళలనూ ఉ.9గంటల నుంచి సా.5వరకు పొడిగించి, 7 పీరియడ్లను 8 చేశారు.

## మయన్మార్‌లో 2 వేలు దాటిన భూకంప మరణాలు

మయన్మార్‌లో సంభవించిన భూకంపంలో మరణించిన వారి సంఖ్య 2 వేలు దాటింది. భూకంపం ధాటికి నేలమట్టమైన భవనాల శిథిలాల తొలగింపు ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటివరకు మృతుల సంఖ్య 2,056కు చేరుకున్నట్లు సైనిక ప్రభుత్వం ప్రకటించింది. 3,900 మందికి గాయాలయ్యాయని, 270 మంది ఆచూకీ ఇంకా లభించాల్సి ఉందని తెలిపింది. భూకంపంతో అతలాకుతలమైన మయన్మార్‌కు భారత్‌తో పాటు యూరోపియన్ యూనియన్, బ్రిటన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, సౌత్ కొరియా తదితర దేశాలు ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించాయి. ఇదిలా ఉండగా, అరుణాచల్ ప్రదేశ్‌లోని షియోమిలో 3.5 తీవ్రతతో భూమి కంపించింది. భూకంప కేంద్రం 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు గుర్తించారు.

## గడివేముల శ్రీ మూలపెద్దమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన గౌరు దంపతులు...



పల్లె వెలుగు గడివేముల మార్చ్ 31. నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలంలో ఉగాది పండుగ, మరియు ప్రత్యేకంగా రంజాన్ పండుగ రెండు కలిసి రావడంతో ముస్లిం సోదరులకు గౌరు దంపతులు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం ఉగాది పండుగ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి శ్రీమతి గౌరు చరితారెడ్డి మరియు నందికొట్కూరు టిడిపి ఇన్చార్జి గౌరు వెంకట్ రెడ్డి సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రామలింగారెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ దేశం రమణారెడ్డి దేశం నరేందర్ రెడ్డి లు గౌరిదంపతులకు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, బాలయ్య కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో గౌరీ దంపతులకు ప్రత్యేకంగా తీర్థప్రసాదాలు అందజేశారు, అనంతరం పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి, గడివేముల పోలీస్ సిబ్బంది ఎలాంటి అల్లర్లు జరగకుండా, ఆలయ సమీపంలో దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అంతరాయం లేకుండా ప్రత్యేక సీసీ కెమెరా పర్యవేక్షణలో ఉండే విధంగా ఏర్పాటు చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో గడివేముల మండల టిడిపి నాయకులు ,రమణారెడ్డి,దుబ్బ శ్రీనివాస్ రెడ్డి,మంచాలకట్ట మురళీధర్ రెడ్డి, హర్షవర్ధన్,బొల్లవరం సుభద్రమ్మ, పెసర వాయి ఒడ్డు లక్ష్మీదేవమ్మ,చిందుకూరు అనసూయమ్మ, దుర్వేసి భోదనం భాస్కర్ యాదవ్,ఈశ్వర్ రెడ్డి, బిల్కూరు ఫరక్ బాషా,వలి భాష, రఫీకు షణ్ముఖ రెడ్డి,మాజీ సర్పంచ్ జమాల్ బాషా, సుదర్శన్ రెడ్డి జయంత్ రెడ్డి జయప్రకాష్ రెడ్డి, మాలిక్ భాష టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు భార్యతో పాల్గొన్నారు..



## గ్రామ దేవతలకు బోనాలు సమర్పించిన గంతి వెంకట సుబ్బయ్య కుటుంబం.



శిరివెళ్ల :-(పల్లె వెలుగు హిందువుల అతి పెద్ద పండుగ అయినటువంటి ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గంతి వెంకటసుబ్బయ్య కుటుంబం గ్రామ దేవతలకు బోనాలు సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు. ఉగాది పండుగ దినాన శిరివెళ్ల మండల కేంద్రంలోని మారెమ్మ తల్లికి బోనాలు సమర్పించి పొట్టేళ్లు ఆహుతిగా చల్లని తల్లికి సమర్పించి మొక్కులు తీర్చుకోగా సోమవారం శిరివెళ్ల మండల కేంద్రంలోని శివాలయం సమీపాన వెలసినటువంటి పెద్దమ్మ తల్లికి బోనాలు పొట్టేలను సమర్పించి తమ ముక్కులను తీర్చుకున్నారు. మేళ తాళాలు మంగళ వాయిద్యాల మధ్య గంతీ వెంకటసుబ్బయ్య గారి వెంట బంధువులు కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాడి పంటలు సమృద్ధిగా పండి మంచి ఆరోగ్యం లభించేలా ఆశీర్వదించాలని అమ్మవారిని వేడుకున్నారు తమ పూర్వీకుల హయామ్ నుండి వస్తున్న ఆచార సాంప్రదాయాలను ప్రతిబింబించే లా అమ్మవారికి సమర్పించాల్సినటువంటి బోనాలు బలిదానం ఇచ్చి బంధుమిత్రులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ నిరసన...





పల్లె వెలుగు వెలుగోడు: కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా చేపట్టనున్న వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఎస్ డి పి ఐ ఆధ్వర్యంలో అన్ని ప్రజా సంఘాల నాయకులతో ముస్లిం సోదరులు కదం తొక్కారు. వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా మదిన సెంటర్ లో శాంతియుత నిరసన సోమవారం చేపట్టారు. ఈద్గా మైదానంలో ప్రార్థన చేసిన అనంతరం ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జ్ ధరించి ఎన్డీఏలో భాగస్వామ్యులుగా ఉంటూ వక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు ఇస్తున్నారని చంద్రబాబు తీరుపై ముస్లిం సోదరులు శాంతియుత ర్యాలీ చేపట్టారు.



# శ్రీ సుంకులా పరమేశ్వరీ తిరుణాల ఉత్సవాలు.





## ఆర్ఎస్ రంగాపురంలో రాష్ట్ర స్థాయి పాలపండ్ల ఎడ్ల జత పోటీలు.

బేతంచెర్ల మార్చి 31 పల్లె వెలుగు ). బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామములో శ్రీ సుంకులాపరమేశ్వరీ దేవి తిరుణాల మహోత్సవములను పురస్కరించుకొని గ్రామ రైతుల ఎద్దుల జాతచిన్న బండలాగుడు పోటీలు గ్రామ నిమిత్తంలో గ్రామ పెద్దల సమక్షంలో సోమవారం నాడు నిర్వహించడం జరిగింది.నిర్ణీత సమయంలో ఎక్కువ దూరం లాగిన ఎద్దుల జతకు 3 బహుమతులు గా నిర?యించి పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి 6 వేలు రూపాయలును గొల్ల సంజీవుడు ఎడ్ల జత గెలుచుకున్నాయి. 2 వ బహుమతి 4 వేలును కిలారి రాముడు ఎడ్లజత, 3 వ బహుమతి 2 వేలును ఆకుల శంకరప్ప ఎడ్ల జత గెలుచుకున్నాయి. రేపు అనగా మంగళవారం నాడు రాష్ట్ర స్థాయి పాల పండ్ల సైజు వృషభ రాజముల తో బండ లాగుడు పోటీలు నిర్వహింతురు. ఈ స్థాయి పోటీలలో గెలుపొందిన వృషభ రాజములకు మొదటి బహుమతి 60 వేలు రూపాయలు, 2 వ బహుమతి 20 వేలు, 3 వ బహుమతి 10 వేలు, 4 వ బహుమతి 5 వేలురూపాయలు గా గ్రామ పెద్దలు నిర?యించారు. కనుక పాలపండ్ల రాష్ట్ర స్థాయి యజమానులు సోమవారం రాత్రి నుండి మంగళవారం బండ పందెం మొదలయ్యే వరకు ప్రవేశ రుసుము3 వందలు రూపాయలు చెల్లించి బండలాగు పోటీలలో పాల్గొన వచ్చును.దేవుని చీటి ఉండదని శ్రీ సుంకులా పర మేశ్వరి దేవాలయ కమిటి, గ్రామ పెద్దలు నిర?యించడం జరిగింది.

# కొత్తూరు సుబ్బరాయుని లో ఘనంగా గ్రామోత్సవం.





నంద్యాల జిల్లా:-పాణ్యం ప్రతినిధి:బిలిమార్చి 31 పల్లె వెలుగు ప్రముఖ శైవ క్షేత్రం పాణ్యం మండలం ఎస్ కొత్తూరు గ్రామం లో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానము నందు ఆదివారం ఘనంగా గ్రామోత్సవం నిర్వహించబడింది. ఉగాది పర్వదినమును పురస్కరించుకొని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎం. రామకృష?, వారి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల పుల్లయ్య స్వామి వీరయ్య స్వామి నారాయణస్వామి సురేష్ శర్మలు, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఉదయం మంత్ర సూక్తితో కూడిన ప్రత్యేక పూజలు అభిషేకము అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ వల్లి దేవసేన సుబ్రమణ్యేశ్వర స్వామి, ఉత్సవమూర్తులను గ్రామ పురవీధుల గుండా, బాణా సంచాలము, భాజా భజంత్రీలతో, డప్పువాయిద్యాలతో గొప్ప ఊరేగింపు నిర్వహించారు. అనంతరం నెల్లూరు కళాకారులచే కోలాటం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉగాది ఉత్సవ కమిటీ సభ్యులు మిలటరీ సుబ్బారెడ్డి, గ్రామ పెద్దలు జి. కృషా?రెడ్డి, బీరం శివరామిరెడ్డి, పురుషోత్తం రెడ్డి, గ్రామ ప్రజలు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## ముస్లిం మైనార్టీ సోదరీమణులకు చీరల పంపిణీ చేసిన వైసీపీ నాయకులు



నందికొట్కూరు మార్చి 31( పల్లె వెలుగు పవిత్ర రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని వైసీపీ రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని మారుతి నగర్ వైఎస్ఆర్సిపి యువ నాయకులు వై చరణ్ తేజ ఆధ్వర్యంలో ముస్లిం మరియు మైనారిటీ సోదరిమణులకు ఉచిత చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. పరమ పవిత్రమైన రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరుల కుటుంబాల జీవితాల్లో అల్లా వెలుగులు నింపాలని కోరుకుంటు ఉచిత చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో భాగంగా మారుతి నగర్ నందు సుమారుగా 50 కుటుంబాలకు ఉచిత చీరలను అందజేశారు ఈ కార్యక్రమంలో మారుతి నగర్ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, పెయింటర్ మహబూబ్ బాషా, బాబు, ప్రకాశం, రెహమాన్, శశాంక్, అరుణ్, రియాజ్, లాజర్ మరియు ముస్లిం మైనార్టీ నేతలు పాల్గొన్నారు.

# ఎర్రగుడిదిన్నెలో అగ్నిప్రమాదం

## 3 గడ్డి వాముల దగ్ధం

రుద్రవరం ప్రతినిధి మార్చి 31 పల్లె వెలుగు రుద్రవరం మండలంలోని ఎర్రగుడిదిన్నె గ్రామంలో సోమవారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదంలో 3 గడ్డివాములు దగ్ధమయ్యాయి. కల్లాలలో ఉన్న వరి గడ్డివాములు ప్రమాదవశాత్తు అంటుకొని పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. స్థానికులు వెంటనే ఆళ్లగడ్డ అగ్నిమాపకదళ కేంద్రం వారికి సమాచారం అందించడంతో వారు హుటాహుటిన సంఘటన స్థలాన్ని చేరుకుని సుమారు గంట పాటు శ్రమించి మంటలను ఆర్పి వేశారు.



## అల్లా దయతో ములుగు నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి....




ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 31 పల్లె వెలుగు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులులి

కాకులమర్రి లక్ష్మణ్ బాబు పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ గొప్ప మాసంలో కఠోర ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని కాకులమర్రి లక్ష్మణ్ బాబు పేర్కొన్నారు.ఈద్-ఉల్-ఫితర్ (పవిత్ర రంజాన్) పర్వదినం సందర్భంగా ములుగు నియోజకవర్గ లిముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలుపుతూ.... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద గొప్ప పండుగల్లో ఒకటి రంజాన్ అని కొనియాడారు.చెడు భావనల్ని, అధర్మాన్ని,ద్వేషాన్నిరూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని అన్నారు. ఈ పవిత్ర మాసం దీక్షలు, ప్రేమ, దయ సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని పేర్కొన్నారు.గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని అన్నారు. గత కేసిఆర్ గారి ప్రభుత్వం లో లౌకికవాదం,మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ, దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. అల్లా దయతో రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు .ఈ పండుగ మానవాళికి ఇచ్చే సందేశమని పేర్కొన్నారు.ముస్లిం సోదరులు చేసే ప్రార్థనలు సఫలం కావాలని,అల్లా దీవెనలతో నియోజకవర్గ ప్రజలకు సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు

## పవిత్ర రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించిన గడివేముల మండల పరిధిలోని ముస్లిం సోదరులు



పల్లె వెలుగు గడివేముల రంజాన్ ముగిసిన తర్వాత ముస్లింలు "ఈద్-ఉల్-ఫితర్" పండుగను జరుపుకుంటారు. ఇది ఉపవాస కాలం ముగింపు, ప్రేమ, ఐక్యత, ఆనందానికి సూచిక. "ఈ పవిత్ర రంజాన్ మాసంలో, అల్లాహ్ మీ ప్రార్థనలను స్వీకరించి, మీ జీవితాలను ఆశీర్వదించుగాక. రంజాన్ ముబారక్! "రంజాన్ పండుగ మీకు సంతోషం, శాంతి మరియు ఐక్యతను అందించుగాక. ఈద్ ముబారక్! "ఈ రంజాన్ మీ జీవితంలో కొత్త వెలుగులు నింపాలని, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు. "అల్లాహ్ మీ జీవితంలో ఆనందాలు నింపాలి, ఐశ్వర్యాలు ప్రసాదించాలి, మంచి జ్ఞాపకాల్ని మిగల్చాలి. ఈద్ ముబారక్! "ఈ పవిత్ర రంజాన్ మాసంలో, మీ ప్రార్థనలు అల్లాహ్ దయతో నిండుగాక. మీకు మీ కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు ఈ శుభ సందర్భంలో, మనమందరం ప్రేమ, దయ, సహనం వంటి విలువలను మన జీవితాల్లో ప్రతిబింబిద్దాం. రంజాన్ పండుగ మనందరికీ శాంతి, ఐక్యత మరియు సంతోషాన్ని అందించుగాక.

## సిరివెళ్లలో ఘనంగా ఉగాది పండగ సంబరాలు - జన హృదయ నేతకు అభినందనల వెల్లువ



సిరివెళ్ల పల్లె వెలుగు నంద్యాల జిల్లా, ఆళ్లగడ్డ తాలూకా, సిరివెళ్ల మండల కేంద్రంలో ఉగాది పండుగ సంబరాలను ప్రజలు ఎంతో ఘనంగా, కన్నుల పండుగగా జరుపుకున్నారు. పండగ రోజు ఉదయం వసంతాల రంగుల బండి కొరకు సర్కిల్ పోలీస్ స్టేషన్ నందు సిఐ మరియు ఎస్ఐ గారి అనుమతి తీసుకొని, వారికి శుభాకాంక్షలు తెలుపుతూ, పండుగ సంబరాలను మొదలుపెట్టి, సిరివెళ్ల గ్రామ దేవత మారెమ్మ దేవాలయంలో బోనాలు సమర్పించే వేడుకల వరకు అన్ని తానై ముందుకు నడిపిన శిరివెళ్ళ మండల జనహృదయనేత యామ గురప్ప గారికి ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు. గ్రామంలో జరిగే ఏ పండుగైన అందులో గ్రామ పెద్దగా అన్నీ తానై నిలిచి తన వయసును సైతం లెక్కచేయకుండా గ్రామ ప్రజల కోసం అను నిత్యం శ్రమించే గుణం మా ప్రియతమ నేత యామ గుర్రప్ప గారికి మాత్రమే ఉందని గ్రామ ప్రజలు తమ అభిమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా యామ గుర్రప్ప మాట్లాడుతూ ముఖ్యంగా శిరివెళ్ళలోని పెద్దలు, యువకులు అందరూ కలిసి పండుగ శోభను మరింత పెంచేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయడం ఎంతో గొప్పదని, అందరి సమిష్టి కృషి వల్లే ఈరోజు పండుగ ఎటువంటి లోటు లేకుండా వైభవంగా జరిగిందని యామ గుర్రప్ప గారు కొనియాడారు.

## పులిగడ్డ వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం







అవనిగడ్డచీఫ్ బ్యూరో మార్చి 31 పల్లె వెలుగు కృషా?జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం పులిగడ్డ వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం లారీని ఢీకొన్న కారు కారులో ప్రయాణిస్తున్న తెనాలికి చెందిన ముగ్గురు వ్యక్తులు గిడుగు రవి మోహన్ బాబు, అతని భార్య అరుణ, మనవడు షణ్ముఖ సంఘటన స్థలంలోనే మృతి. మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానానికి వెళుతూ ఘటన.... తీవ్ర గాయాల పాలైన పల్లవి, సాత్విక, సందీప్ లను మెరుగైన చికిత్స కోసం మచిలీపట్నం ప్రభుత్వాసు పత్రిక తరలింపు.... చికిత్స పొందుతూ మృతి చెందిన సాత్విక. చనిపోయిన వారిలో మూడు నెలల పసి బాలుడు తెనాలి నుంచి మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడికి వెళుతుండగా జరిగిన ఘటన జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన పోలీసులు.

## జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరము ఉచిత మంచినీరు ఏర్పాటు.

పల్లె వెలుగు గడివేముల నంద్యాల జిల్లా గడివేముల ఉగాది పండుగ సందర్భంగా శ్రీ మూల పెద్ద అమ్మవారి తిరుణాల సందర్భంగా వచ్చేసిన భక్తులకు మరియు ఎండాకాలంలో తాగునీరు అందించడం వలన కొంతమేరకు చల్లని నీరు తాగడం వలన వచ్చే భక్తులకు చల్లని త్రాగునీరు ఏర్పాటు చేశారు మరియు సిమెంట్ ఫ్యాక్టరీ వారి ఆధ్వర్యంలోనే ఉచిత మందులు పంపిణీ కార్యక్రమాన్ని కూడా అమ్మవారి శ్రీ మూల పెద్దమ్మ తిరుణాల సందర్భంగా ఏర్పాటుచేసిన ఈ మెడికల్ క్యాంపుకు అపూర్వ స్పందనగా వచ్చి భక్తులు వచ్చి అక్కడికి వైద్య సిబ్బందితో మాట్లాడి వారికి కావాల్సిన మందులు ఉచితంగా తీసుకు వెళుతున్నరు, సందర్భము గా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన జిందాల్ ఫ్యాక్టరీ యాజమాన్యానికి గడివేముల ప్రజలు తిరణాలకు వచ్చిన ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# వేలాదిమంది కన్నడిగులతో భక్తజన సంద్రంగా మారిన మహానంది





## రహదారి వెంట బారులు తీరిన వాహనాలు

**మహానంది మార్చి 31పల్లె వెలుగు** – వేలాదిమంది కన్నడిగుల రద్దీతో మహానంది క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది.శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్లను భక్తులు క్యూలైన్లలో గంటలకొద్ది వేచిఉండి దర్శించుకున్నారు.పార్కింగ్ స్థలం నిండిపోయి,రెండు కిలోమీటర్ల మేర రహదారి వెంట వాహనాలు బారులు తీరాయి.ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవస్థానం అధికారులు ఎప్పటికప్పుడు ఏర్పాట్లు పర్యవేక్షించారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ శ్రీనివాసులు రెడ్డి,ఎస్సై ఎన్.రామ్మోహన్ రెడ్డి బందోబస్తు పర్యవేక్షించారు.నంద్యా – మహానంది రహదారి వెంట పలువురు దాతలు స్వచ్ఛందంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# డోన్ లో ఘనంగా రంజాన్





**పల్లె వెలుగు మార్చి 31** రంజాన్, లేదా రామదాన్ ఇస్లామీయ పంచాంగంలో 9వ నెల, పవిత్ర దైవ గ్రంథం ఖురాను అవతరించినది రామదాన్ మాసంలోనే రామదాన్ పండుగకు మరో పేరు " ఈద్-ఉల్ ఫిత్రా " ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఫిత్రా జకాత్ స్రవంతిలో భాగమై సాంస్క ృత వికాసానికి దోహదం చేస్తూ ఉన్నాయి. " పండుగ" అనేది ఏ మతానికి సంబంధించిన దైన సరే... దాని వెనుక ఒక సందేశం దాగి ఉంటుంది.' పండుగ' మానవాళికి హితన్ని బోధిస్తుంది. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే ""రామదాన్"" పండుగ సైతం ఇదే హితాన్ని మనవాళ్ళకి అందిస్తుంది. ముస్లింలు చంద్రమాన క్యాలెండర్ను అనుసరిస్తారు. చంద్రమానాన్ని అనుసరించే ఇస్లామీయ కేలండర్ 9వ నెల రామదాన్ ముస్లింలు అత్యంత పవిత్రం మైనదిగా భావిస్తారు. దానికి ప్రధానమైన కారణం ""దివ్య ఖురాన్ "" గ్రంథం ఈ మాసంలో ఆవిర్భవించడమే క్రమశిక్షణ, దాత ృత్వం, ధార్మిక చింతనల కలయికే "" రామదాన్"" మాసం.

# భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

## మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు

## ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 30** ఎమ్మిగనూరు నియోజకవర్గం వ్యాప్తంగా రంజాన్ వేడుకలను సోమవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఎమ్మిగనూరు పట్టణంలోని పార్క్ రోడ్డులోనే ఉన్న ఈద్గా, అలాగే కమిటీ రోడ్డులోనే ఉన్న పెద్ద ఈద్గాల్లో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులు ఎమ్మెల్యే కి ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు.



## అటు పుతిన్ కు, ఇటు జెలెన్ స్కీకి... ఇద్దరికీ వార్నింగ్ ఇచ్చిన ట్రంప్

రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలకడానికి తనదైన శైలిలో ప్రయత్నాలు చేస్తున్న అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీలకు కీలక సందేశాలు పంపారు. తమ మాట వినకపోతే ఉపేక్షించేది లేదన్న కోణంలో స్పష్టమైన సంకేతాలు పంపారు. యుద్ధం కొనసాగితే పుతిన్ను ఉపేక్షించేది లేదని, రష్యాపై భారీ సుంకాలు విధిస్తానని ట్రంప్ హెచ్చరించారు. ఉక్రెయిన్లో రక్తపాతం ఆగకపోతే పుతిన్దే బాధ్యత అని ఆయన అన్నారు. అయితే, జెలెన్ స్కీకి కూడా ట్రంప్ గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ఉక్రెయిన్ ఎప్పటికీ నాటోలో చేరకూడదని, ఒకవేళ ఉక్రెయిన్ అరుదైన ఖనిజాల ఒప్పందం నుంచి వైదొలగాలని చూస్తే కష్టాలు తప్పవని హెచ్చరించారు.

# చెన్నకేశవ స్వామి రథోత్సవం

## రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మాచాని సోమనాథ్





**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 30** చెన్నకేశవ స్వామి రథోత్సవం బైలుప్పల గ్రామం గోనెగండ్ల మండలం చెన్నకేశవస్వామి దర్శించుకుని ముఖ్యఅతిథిగా రథోత్సవానికి వెళ్లిన డాక్టర్ మాచాని సోమనాథ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వారితోపాటు బైలుపల లక్ష్మీనారాయణ, రాఘవయ్య, టింకు ,ధన ,విషు?, శేఖర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాల ప్రారంభం



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 30** ఎమ్మిగనూరు పట్టణంలోని ముఖ్య కూడళ్లలో బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేసవి తీవ్రతను ద ృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన చలివేంద్రాలను వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక భర్త, బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బుట్టా శివ నీలకంఠ మాట్లాడుతూ, "వేసవి కాలం ప్రారంభమై తీవ్ర ఉష్ో?గ్రతలు నమోదవుతున్నాయి. ఈ కఠిన పరిస్థితుల్లో ప్రజలకు తాగునీటి సమస్యను తీర్చడమే మా ముఖ్య లక్ష్యం. ఎండలు పెరుగుతున్న కొద్దీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో, బుట్టా ఫౌండేషన్ తరపున ముఖ్య కూడళ్లలో చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు శుభ్రమైన తాగునీరు అందించేందుకు ముందుకొచ్చాం. శ్రామికులు, రైతులు, వాహనదారులు, పాదచారులు, వ ృద్ధులు, చిన్నపిల్లలు సహా ఎవరైనా వీటి ద్వారా ఉచితంగా చల్లని తాగునీరు పొందగలరు. ప్రజల సంక్షేమమే మా ప్రధాన ప్రాధాన్యత. గతంలో కూడా పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన బుట్టా ఫౌండేషన్, భవిష్యత్తులో మరిన్ని ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేపట్టేందుకు కట్టుబడి ఉంది. మానవత్వంతో ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడంలో ఎప్పుడూ ముందుండాలని మా లక్ష్యంగా భావిస్తున్నాం.

ఆయన మాట్లాడుతూ, "ఈ చలివేంద్రాలు ఒక్కొక్కటి లక్షలాది మంది ప్రయాణికులకు, స్థానికులకు ఉపయోగపడతాయి. వేసవి నెలలలో ఎండలు మరింత పెరిగే అవకాశమున్నందున, మరిన్ని సేవా కార్యక్రమాలను బుట్టా ఫౌండేషన్ తరపున చేపట్టడానికి ప్రయత్నిస్తాం. మేము చేస్తున్న ప్రతి చిన్న సేవా కార్యక్రమంలో కూడా ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యం. ప్రజలు కూడా స్వచ్ఛమైన తాగునీరు అందించడానికి ముందుకొచ్చి, తమ తమ స్థాయిలో సహాయ సహకారాలు అందించాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సిపి రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి, రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి మాచాని వెంకటేష్, చేనేత జిల్లా అధ్యక్షులు ఎం.కె. శివ ప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యు.కె. రాజశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి కదిరికోట సునీల్ కుమార్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు డి.నజీర్ అహమ్మద్, నియోజకవర్గ చేనేత అధ్యక్షులు నీలకంఠ, పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, పాల శ్రీనివాస్ రెడ్డి, కోటకొండ నరసింహులు, విశ్వనాథ్, విశ్వనాధ్ రమేష్, సోమేశ్, గద్దం అంజి, గురువయ్య మాభాష,దేవరాజు, రసూల్, మహబూబ్ బేగ్, షైక్ చాంద్, హనీఫ్,ఆర్.యస్ భాష,ప్రభాకర్, సోషల్ మీడియా సభ్యులు షరీఫ్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. చలివేంద్రాల ప్రారంభోత్సవం అనంతరం నాయకులు, కార్యకర్తలు ప్రజలకు తాగునీరు అందిస్తూ సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. ప్రజల నుండి మంచి స్పందన లభించడం మాకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని బుట్టా శివ నీలకంఠ అన్నారు.




## పవిత్ర రంజాన్ మాస పండుగను ఘనంగా నిర్వహించుకున్న సిరివెళ్ల మండల ప్రజలు







**శిరివెళ్ళ( పల్లె వెలుగు** కఠోర దీక్షతో 30 రోజులు ఉపవాసాలు ఉండి నమాజులు చేస్తూ మహమ్మద్ ప్రవక్త క ృపకు పాత్రులవుతారని , కుల మతాలకు అతీతంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసుకుంటూ సర్వమత సౌభ్రాతత్వంతో ఉండే పండుగ నే ఈ రంజాన్ అని ముస్లిం సోదరులు తెలిపారు. రంజాన్ నమాజ్ తో పుణ్యఫలాలకు మార్గం సుగమం అవుతుందని ముస్లిం సోదరులందరూ నమాజ్ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆ అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ సర్వ మనివాళిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ఈ రంజాన్ మాసంలో అందరూ కూడా సుఖసంతోషాలతో కొత్త జీవితాలను ఆరంభించాలని నవాజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## హెూరాహెూరీగా ఎద్దులకు బండలాగు పోటీలు.



**రుద్రవరం ప్రతినిధి మార్చి 31 పల్లె వెలుగు** : మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో హెూరాహెూరీగా ఎద్దులకు బండలాగు పోటీలు నిర్వహించారు. సోమవారం ఉగాది పండుగ సందర్భంగా పోలేరమ్మ తిరుణాల నిర్వహిస్తారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఎద్దులకు రెండు కేటగిరీలో బండలగుడు పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 10 జతల ఎద్దులకు బండలాగుడు పోటీలు హెూరాహెూరీగా నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన ఎద్దులకు రూ 40, 30 ,20, 15,10, వేల రూపాయల నగదు బహుమతులను అందజేస్తారు. ఈ బండలాగుడు పోటీలను తిలకించడానికి మండలంలోని పలు గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వీరికి నిర్వాహకులు భోజన వసతి కల్పించారు

## రంజాన్ సందర్భంగా ఎమ్మెల్యే భూమా దంపతులను సన్మానించిన ముస్లిం సోదరులు








**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 31పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని ముస్లిం సోదరులు రంజాన్ పండుగ పురస్కరించుకొని పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యేభూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు ముస్లిం సోదరులు అనంతరం, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దంపతులను శాలువాలతో పూలమాలలతో ఘనంగాసన్మానం చేశారు. తమను కలిసిన వారందరికీ నియోజకవర్గంలోనిముస్లిం లందరికీ రంజాన్ శు భాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే భూమా దంపతులు.

## ముస్లింలకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు చెప్పిన ఎమ్మెల్యే



**పల్లె వెలుగు , మార్చి 31**రంజాన్ పర్వదినం సందర్భంగా డోన్ పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేసిన గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి, మత సామరస్యాన్ని మన్నిస్తూ ప్రతి ఒక్కరికీ ఆనందం కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మజ్జిగ మరియు నీటి ప్యాకెట్లను పంపిణీ చేసి, ఈద్ వేడుకల్లో భాగస్వామ్యం అయ్యారు.ముస్లింలు కలిసికట్టుగా ప్రార్థనలు చేసుకుంటూ అందరికీ శాంతి, సౌభ్రాత్రుత్వం చేకూరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డోన్ పట్టణ ప్రముఖులు, ముస్లిం సంఘ పెద్దలు, యువకులు మరియు స్థానిక ప్రజలు విశేషంగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే వారి ఆశీర్వచనాలతో పాటు పండుగ మహిమను వివరించారు.ఈద్ పండగ ఆనందం ప్రతి ఇంటా వ్యాపించాలని, సమాజంలో సౌహార్దత మరింత బలపడాలని ఎమ్మెల్యే తెలిపారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈద్ పండగ ప్రతి ఒక్కరికి ఆనందం నింపాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# రంజాన్ వేడుకలలో బుట్ట శివ నీలకంఠ






**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 30** ఎమ్మిగనూరు పట్టణంలో స్టేట్ బ్యాంక్ దగ్గర గల ఈద్గా,కమిటి రోడ్డు నందు గల ఈద్గా లలో భక్తి, శ్రద్ధలతో రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బుట్టా రేణుక భర్త, వైయస్ఆర్ సిపి సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ , మాజీ ఎమ్మెల్యే శ్రీ చెన్నకేశవరెడ్డి , వైయస్ఆర్ సిపి రాష్ట్ర వీరశైవ లింగాయత్ అధ్యక్షులు వై రుద్రగౌడ్ , వైయస్ఆర్ సిపి రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధి కె.గడ్డం లక్ష్మి నారాయణ రెడ్డి ,వైయస్ఆర్ సిపి చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచాని వెంకటేష్, వైయస్ఆర్ సిపి జిల్లా ఉపాధ్యక్షులు కె.జగన్ మోహన్ రెడ్డి పండుగ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బుట్టా శివ నీలకంఠ మాట్లాడుతూ, రంజాన్ పవిత్రత, ఉపవాస దీక్ష, ప్రార్థనలు, దానం మరియు మానవ సేవా తత్వాలతో కూడుకున్న గొప్ప పండుగ అని పేర్కొన్నారు. ఉపవాస దీక్ష ద్వారా మానవుడు తనలోని సహనాన్ని పెంచుకుంటాడని, ఆధ్యాత్మికంగా మరింత మెరుగవుతాడని తెలిపారు. రంజాన్ అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాకుండా, సమానత్వాన్ని, సోదరభావాన్ని, పరస్పర ప్రేమను పెంపొందించే సాంప్రదాయమని వివరించారు. ఇక రంజాన్ నెలలో జరిగే ఉపవాసం ద్వారా భౌతిక మరియు ఆధ్యాత్మిక పరిశుభ్రత పెంపొందుతుందని, దీనివల్ల ఒక మనిషి తాను పొందిన దయను గుర్తు చేసుకుని, సమాజంలోని పేద, అనాధలకు సహాయం చేయాలని ప్రేరణ పొందుతాడని చెప్పారు. అలాగే, జకాత్ అనే ధన దానం విధానం ద్వారా ముస్లింలు తమ సంపదలో కొంత భాగాన్ని నిరుపేదలకు అందిస్తూ సమాజానికి సేవ చేస్తారని వివరించారు. ఈ విధంగా, రంజాన్ పండుగ మానవ సేవా భావాన్ని, దయను, మరియు దాత ృత్వాన్ని ప్రతిబింబించే గొప్ప సందర్భమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, ముస్లిం సోదరులతో కలిసి దైవ నామస్మరణ చేశారు. ముస్లిం సోదరుల ఆత్మీయత, ఐక్యత, మరియు సమానత్వాన్ని గమనిస్తూ, ఈ పండుగ సమాజంలో ఒకరికొకరు అర్థం చేసుకునే సౌభ్రాత ృత్వాన్ని పెంపొందిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు వ్యక్తపరిచిన సంతోషాన్ని పంచుకుంటూ, వారి సంప్రదాయాలకు గౌరవం అందజేశారు. , ప్రస్తుతం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ, మైనారిటీల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, వారి అభివ ృద్ధి కోసం నిరంతరం క ృషి చేస్తామని బుట్టా శివ నీలకంఠ తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నా కూడా ప్రజల సమస్యలను ప్రభుత్వానికి పట్టించుకుని, వాటి పరిష్కారం కోసం పోరాడుతామని హామీ ఇచ్చారు. మైనారిటీల కోసం విద్య, ఉపాధి, ఆరోగ్య రంగాల్లో ప్రత్యేక పథకాలు రావలసిన అవసరం ఉందని, దీనిపై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తుందని స్పష్టం చేశారు. ఈ పవిత్రమైన రంజాన్ పండుగ ప్రతి ఒక్కరికీ ఆనందం, ఆరోగ్యం, శాంతి, సుభిక్షతను అందించాలని కోరుకుంటూ, ముస్లిం సోదరులకు మరొక్కసారి హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సిపి నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు ఖాసీం బేగ్,నియోజకవర్గ యూత్ అధ్యక్షులు డి.నజీర్ అహమ్మద్,రసూల్,రియాజ్,గురవయ్య మా భాష,సయ్యద్ చాంద్,సయ్యద్ ఫయాజ్,మహబూబ్ బెగ్,హనీఫ్,గౌస్,అబ్దుల్లా,ఖలీల్,నాసిర్,హజరత్,అబ్దుల్లా,ఆర్. యస్ భాష,ఇమ్రాన్,షాధు తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరమర్శించిన

**మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు**

**కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు,నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గొల్లపల్లి.రాజేందర్ గౌడ్.**



**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 31(పల్లె వెలుగు)** ములుగు నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివ ృద్ధి,స్త్రీ శిశు,సంక్షేమశాఖమాత్యులు శ్రీమతి., దనసరి.అనసూయ(సీతక్క) ఆదేశాలమేరకు,జిల్లా అధ్యక్షులు-పైడాకుల.అశోక్ సూచనలమేరకు ఈరోజు మల్లంపల్లి మండలం పందికుంట గ్రామంలో గ్రామకమిటీ అధ్యక్షులు-గుండ.యాదగిరి తండ్రిగారు-గుండ.లక్ష్మినారాయణ గారు ఇటీవలకాలంలో మరణించగా వారి, దశదినకర్మకు హాజరైన కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు,నియోజకవర్గ కో-ఆర్డినేటర్-గొల్లపల్లి.రాజేందర్ గౌడ్ గారు.వారితోపాటు,,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు-పల్లె.జయపాల్ రెడ్డి,పందికుంట గ్రామ మాజీ సర్పంచ్-పసుల.సాంబయ్య,కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి-బక్కయ్య, కరివేద.రాజిరెడ్డి,మత్స్య శాఖ ములుగు మండల అధ్యక్షులు-సాదం.సాంబయ్య మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎన్కౌంటర్ లో 'శాఖమూరి' సతీమణి మృతి



**ములుగు జిల్లా బ్యూరో: మార్చి 31 ( పల్లె వెలుగు)** ఛత్తీస్ గఢ్ లోని బీజాపూర్ అడవుల్లో పోలీసులకు, నక్సలైట్లకు మధ్య జరిగిన ఎన్కౌంటర్ ఘటనలో మావోయిస్టు పార్టీకి చెందిన కీలక మహిళా నేత మ ృతి చెందారు. ఎదురుకాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన మహిళా నక్సలైట్ ను గుమ్మడవెల్లి అరుణ అలియాస్ చైతు అలియాస్ సరస్వతిగా పోలీసులు గుర్తించారు. అరుణ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యునిగా వ్యవహరించిన శాఖమూరి అప్పారావు భార్య కావడం గమనార్హం. ఉమ్మడి వరంగల్ జిల్లా కడివెండికి చెందిన అరుణ న్యాయశాస్త్రం చదవారు. విప్లవ కార్యకలాపాల పట్ల ఆకర్షితురాలై 1996లో అప్పటి పీపుల్స్ వార్, ప్రస్తుత మావోయిస్టు పార్టీలో చేరారు. ఆ తర్వాత 2005వ సంవత్సరంలో మావోయిస్టు పార్టీ కలక నేత శాఖమూరి అప్పారావును 2005లో పెళ్లి చేసుకున్నారు. అయితే నల్లమల అడవుల్లో 2010లో జరిగిన ఎన్కౌంటర్ లో శాఖమూరి అప్పారావు మ ృతి చెందారు. తాజాగా బీజాపూర్ అడవుల్లో జరిగిన ఎన్కౌంటర్ లో మరణించిన అరుణ మావోయిస్టు పార్టీ పత్రిక 'ప్రభాత్'కు ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు. అరుణ సోదరుడు జీవీకే ప్రసాద్ కూడా మావోయిస్టు పార్టీలోనే పనిచేసి, గతంలోనే పోలీసులకు లొంగిపోయారు. అరుణపై మొత్తం న్నాలుగు రాష్ట్రాల్లో కోటి రూపాయల నగదు రివార్డు ఉన్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. కాగా అరుణ ప్రస్తుతం మావోయిస్టు పార్టీ దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలిగానూ వ్యవహరిస్తున్నారు.

# రాజీవ్ యువ వికాస పథకం గడువు పొడిగింపు



**హైదరాబాద్ సచివాలయం న్యూస్ టుడే : మార్చి 31 ( పల్లె వెలుగు):** హైదరాబాద్ సచివాలయం నుండి వీడియో కానారేన్స్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుంది, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. సోమవారం సాయంత్రం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కానారేన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు సూచనలు చేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పదివేల కోట్లు ఖర్చు చేస్తుందని, అధికారులు అంతా మనసుపెట్టి పనిచేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రీమ్ ప్రాజెక్ట్ ఇది అని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు. వరుస సెలవుల నేపథ్యంలో ఏప్రిల్ 14 వరకు దరఖాస్తు గడువు పెంచాలని అధికారులను ఆదేశించారు. జూన్ 2న అర్హులకు శాంక్షన్ లెటర్లు ఇవ్వాలని అన్నారు. జూన్ 2 నుంచి 9 వరకు ప్రతి రోజు ఒక మండలం చొప్పున నియోజకవర్గం అంతటా శాంక్షన్ లెటర్లు అందజేయాలని తెలిపారు. జూన్ 9 తర్వాత శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించాలని, 50 వేల వరకు లబ్ధి పొందిన వారికి వారం రోజులపాటు, 50 వేల నుంచి రెండు లక్షల వరకు లబ్ధి పొందిన వారికి 15 రోజులపాటు, 2 లక్షల నుంచి నాలుగు లక్షల వరకు ప్రయోజనం పొందిన వారికి నెలరోజుల పాటు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన వారికి వెంటనే గ్రౌండింగ్ చేసి నగదు అందజేయాలని కోరారు. జూలై మొదటి వారం కల్లా గ్రౌండ్ ఈ కార్యక్రమం పూర్తి చేయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి జిల్లాలో ఒక యువ అధికారిని నియమించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.ఈ వీడియో కానారేన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్డీఓ నరేష్, ఎస్సి కార్పోరేషన్ ఈ డి వెంకటేశ్వర్లు, పరిశ్రమల శాఖ జీఎం సిద్ధార్థ, ఎస్సి సంక్షేమ అధికారి సునీత, ఎస్టీ నోడల్ అధికారి జీవరత్నం పాల్గొన్నారు.

## 400 ఎకరాల భూమిపై 20 ఏళ్ల నాటి కీలక డాక్యుమెంట్లను విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం

**400 ఎకరాలపై టీజీఐఐసీ, హెచ్‌సీయూ మధ్య వివాదం**

**2004 నాటి పత్రాలను విడుదల చేసిన ప్రభుత్వం**

**కంచ గచ్చిబౌలి భూమిని హెచ్‌సీయూ ప్రభుత్వానికి అప్పగించినట్లుగా డాక్యుమెంట్**

**గోపనపల్లిలోని భూమిని ప్రభుత్వం హెచ్‌సీయూకి ఇచ్చినట్లుగా మరో డాక్యుమెంట్**



హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై తెలంగాణ ప్రభుత్వం ఇరవై ఏళ్ల క్రితం నాటి రెండు కీలక డాక్యుమెంట్లను విడుదల చేసింది. 400 ఎకరాల భూమి విషయంలో టీజీఐఐసీ, హెచ్‌సీయూ మధ్య వివాదం నెలకొంది. ఈ భూమి ప్రభుత్వానిదేనని టీజీఐఐసీ ప్రకటించగా, దీనిని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) ఖండించింది. హెచ్‌సీయూకు చెందిన కొందరు ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనకు బీఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రెండు డాక్యుమెంట్లను విడుదల చేసింది. ఈ డాక్యుమెంట్ల ప్రకారం 2004 ఫిబ్రవరి 3వ తేదీన 534.28 ఎకరాల భూమిని హెచ్‌సీయూ ప్రభుత్వానికి అప్పగించింది. అదే రోజు గోపనపల్లిలోని 397.16 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం హెచ్‌సీయూకు కేటాయించింది. సంబంధిత డాక్యుమెంట్లపై హెచ్‌సీయూ నాటి రిజిస్ట్రార్, శేరిలింగంపల్లి నాటి రెవెన్యూ అధికారులు సంతకాలు చేశారు.

**ఇద్దరిని అరెస్టు చేశాం: మాదాపూర్ డీసీపీ** భూముల వ్యవహారంలో ఆందోళన నిర్వహించిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు మాదాపూర్ డీసీపీ వెల్లడించారు. నిన్న మధ్యాహ్నం మూడున్నర గంటలకు టీజీఐఐసీకి చెందిన 400 ఎకరాల భూమిని చదును చేసేందుకు అధికారులు వచ్చారని, అదే సమయంలో హెచ్‌సీయూకు చెందిన కొందరు ఆందోళనకు దిగారని ఆయన తెలిపారు. జేసీబీని అడ్డుకునే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. పోలీసులపై పలువురు దాడి చేయడంతో మాదాపూర్ ఏసీపీకి గాయాలయ్యాయని అన్నారు. మొత్తం 53 మందిని అదుపులోకి తీసుకున్నామని, ఆ తర్వాత సొంత పూచీకత్తుపై విడుదల చేసినట్లు చెప్పారు. హెచ్‌సీయూకు సంబంధం లేని ఇద్దరిని అరెస్టు చేశామని తెలిపారు.

# తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు..



**హైదరాబాద్ - న్యూస్ టుడే : మార్చి 31 పల్లె వెలుగు** :- తెలంగాణలో రాగల నాలుగు రోజుల పాటు పలుచోట్ల పలుచోట్ల వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ద్రోణి ప్రభావం కారణంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది. రేపటి నుంచి వచ్చే నాలుగు రోజులు క్రమంగా రెండు నుంచి నాలుగు డిగ్రీల వరకు ఉషో?గ్రతలు తగ్గే అవకాశం ఉందని చెప్పింది. మంగళవారం నాడు నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో అక్కడకు ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తూ వర్షాలు కురిసే సూచనలున్నాయని తెలిపింది. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని.. వికారాబాద్, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగళ్లు కురుస్తాయని హెచ్చరించింది.

**అరెంజ్ అలెర్ట్** నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నల్గొండ, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురుస్తాయని అంచనా వేసింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. గురువారం వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగళ్లు పడే ఛాన్స్ ఉందంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. రంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ వివరించింది.

## మంత్రి వర్గ విస్తరణపై ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్య

తెలంగాణలో మంత్రి వర్గ విస్తరణపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ విస్తరణ గురించి మీడియా ఆయనను ప్రశ్నించగా, మంత్రి వర్గ విస్తరణపై తనకు ఎలాంటి సమాచారం లేదని ఆయన తెలిపారు. ఈ అంశంపై తాను ఇప్పుడే ఏమీ మాట్లాడబోనని పేర్కొన్నారు.

మరోవైపు, వచ్చే నెల మూడో తేదీన కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారం చేస్తారని వార్తలు వస్తున్నాయి. మంత్రివర్గ విస్తరణలో నలుగురికి అవకాశం ఉంటుందని సమాచారం. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి సుదర్శన్ రెడ్డి, నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మహబూబ్ నగర్ జిల్లా నుంచి వాకిటి శ్రీహరి, ఆదిలాబాద్ జిల్లా నుంచి గడ్డం వివేక్‌కు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ అధిషా'నం భావిస్తున్నట్లుగా సమాచారం.

# రేవంత్.. మీకు మానవత్వం లేదా?

## విద్యార్థినుల జుట్టు పట్టుకుని లాక్కెళ్తారా?

## భూములమ్మితే తప్ప పాలించే పరిస్థితి లేదా?

## కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్, మార్చి 31 ( నంది పత్రిక)** సెంట్రల్ యూనివర్సిటీ భూములను రక్షించాలంటూ ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జి చేయడాన్ని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా తప్పుపట్టారు. "సీఎం రేవంత్.. మీకు కనీస మానవత్వం లేదా? హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూముల రక్షణ కోసం విద్యార్థులు ఆందోళన చేస్తుంటే... వాళ్లను గొడ్డును బాదినట్లు బాదుతారా? అమ్మాయిలని చూడకుండా జుట్టు పట్టుకుని లాక్కెళ్తారా? ఇదేం పద్ధతి? భూములు అమ్మితే తప్ప రాష్ట్రాన్ని పాలించే పరిస్థితి లేదా? రాబోయే తరాలకు గజం భూమి కూడా ఉంచకుండా చేస్తారా? ఇదేం పాలన? అంతమాత్రానికి మీరెందుకు... కేఏ పాల్‌కు అప్పగించినా అదే పని చేస్తారు" అని తీవ్రంగా విమర్శించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. లాఠీచార్జి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని, మొత్తం ఘటనపై విచారణ జరపాలని సంజయ్ డిమాండ్ చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై లాఠీచార్జి జరుగుతుంటే విద్యా కమిషన్ ఏం చేస్తోందని నిలదీశారు. విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు భారతీయ జనతా పార్టీ సంపూర? మద్దతు ప్రకటిస్తోందని చెప్పారు. కాగా, తెలంగాణలో హరిత విధ్వంసం జరుగుతోందని సంజయ్ ఆరోపించారు. "కాళేశ్వరం ప్రాజెక్టు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం 25లక్షల చెట్లను నరికేసి, హరితహారం పేరుతో కొనోకార్పస్ కల్లోలం తెచ్చింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కంచ గచ్చిబౌలిలో చెట్లు నరికి ప్రక ృతిని నాశనం చేస్తోంది. గొడ్డలి మారలేదు.. పట్టిన చేతులే మారాయి. తెలంగాణాలో పాలన.. అటవీ నాశన మాఫియా చేతిలో బందీ అయింది" అని ఎక్స్ వేదికగా విమర్శించారు. కాగా, సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రధాని మోదీ ఫొటో పెట్టకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. గ్రూప్-1లో మెరిట్ విద్యార్థులకు అన్యాయం జరగకుండా విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

# హారతి ఇస్తుండగా మంటలు అంటుకుని కేంద్ర మాజీ మంత్రికి తీవ్ర గాయాలు

**గంగౌర్ పండుగ వేళ అగ్నిప్రమాదానికి గురైన గిరిజా వ్యాస్**
**దుపట్టాకు మంటలు అంటుకుని గాయాలు**
**ఆసుపత్రికి తరలించిన కుటుంబ సభ్యులు**



ప్రముఖ కాంగ్రెస్ మహిళా నేత, కేంద్ర మాజీ మంత్రి గిరిజా వ్యాస్ రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో తన నివాసంలో అగ్ని ప్రమాదానికి గురయ్యారు. గంగౌర్ పండుగ వేళ పూజ అనంతరం హారతి ఇస్తుండగా ప్రమాదవశాత్తు ఆమె దుస్తులకు మంటలు అంటుకున్నాయి. వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను ఉదయ్‌పూర్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఆమెకు పరీక్షలు నిర్వహించి, మెరుగైన చికిత్స కోసం అహ్మదాబాద్‌కు తరలించాలని సూచించారు. ఈ ఘటనపై గిరిజా వ్యాస్ సోదరుడు గోపాల్ శర్మ స్పందిస్తూ, హారతి సమయంలో ఆమె దుపట్టాకు మంటలు అంటుకున్నాయని, వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. గిరిజా వ్యాస్ త్వరగా కోలుకోవాలని రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన తన సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా ఒక ప్రకటన విడుదల చేశారు. గిరిజా వ్యాస్ గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో అనేక కీలక పదవులు నిర్వహించారు. ఆమె 1985 నుంచి 1990 వరకు ఎమ్మెల్యేగా, రాజస్థాన్ పర్యాటక శాఖ మంత్రిగా పనిచేశారు. 1991లో తొలిసారిగా లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఆ తరువాత 1996, 1999 సంవత్సరాలలో ఉదయపూర్ నియోజకవర్గం నుంచి, 2009లో చిత్తోర్‌గఢ్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించారు. అంతేకాకుండా, కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా, నేషనల్ కమిషన్ ఫర్ విమెన్ (%చీజఔ%) ఛైర్ పర్సన్‌గా కూడా ఆమె సేవలు అందించారు.

# ఆస్తి పన్ను వసూళ్లలో జీహెచ్ఎంసీ సరికొత్త రికార్డు

**గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రూ. 2 వేల కోట్లు దాటిన పన్ను వసూళ్లు**
**2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ. 2,012.36 కోట్లు వసూలైనట్లు వెల్లడి జీహెచ్ఎంసీ చరిత్రలో తొలిసారి రూ. 2 వేల కోట్లు వసూలు**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఆస్తి పన్ను వసూళ్లలో ఒక మైలురాయిని చేరుకుంది. నగర పరిధిలో పన్ను వసూళ్లు ఈ రోజు రూ. 2 వేల కోట్ల మార్కును అధిగమించాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 2,012.36 కోట్లు వసూలైనట్లు జీహెచ్ఎంసీ ఒక ప్రకటనలో తెలిపింది. జీహెచ్ఎంసీ చరిత్రలో ఆస్తి పన్ను వసూళ్లు రూ. 2 వేల కోట్లు దాటడం ఇదే మొదటిసారి అని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పేర్కొంది. వన్ టైమ్ సెటిల్మెంట్ (ఓటీఎస్) పథకం ద్వారా రూ. 465.07 కోట్లు వసూలయ్యాయని వెల్లడించింది.





ఉగాది శుభాకాంక్షలు...
రాయబారాది, జ్యోతి, రథ, వసంతోత్సవ ఆహ్వానం
శ్రీ చౌడేశ్వరిదేవి దేవస్థానం
నందవరం (గ్రా), బనగానపల్లె (మం), నంద్యాల (జిల్లా).
స్వస్తి శ్రీ విశ్వావసు నామ సంవత్సర శుద్ధ పాడ్యమి ఆదివారం నుండి సోమవారం వరకు
30-03-2025 నుండి 05-04-2025 వరకు




01-04-2025 : మంగళవారం : ఉదయం అమ్మవారికి కుంకుమార్చన, సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8గంటల వరకు అమ్మవారి రాయాభార మహోత్సవం, రాత్రి 10 గంటలకు పౌరణీక నాటక ప్రదర్శన.
02-04-2025 : బుధవారం : ఉదయం అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చన, పసుపు, కుంకుమ, పట్టు వస్త్రముల అలంకరణ, సాయంత్రం 5-00 గంటలకు శ్రీ అభయహస్త సేవాసమితి ధర్మవరం వారిచే శ్రీ అన్నమయ్య సంకీర్తన కార్యక్రమము జరుగను. రాత్రి 12 గంటల నుండి శ్రీ భాస్కరయ్య ఆచారి గారిచే అమ్మవారికి దిష్టిచుక్క పెట్టుట.
02-04-2025 : బుధవారం : రాత్రి 1గంట నుండి భాణాసంచ, మంగళవాద్యములు మరియు వివిధ సాంస్కృతికి కార్యక్రమాల నడుమ " శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి మహోత్సవము " అంగ రంగ వైభవముగా జరుగును.
03-04-2025 తేది : గురువారం : సాయంత్రం 4 గంటల అమ్మవారి రథోత్సవము (రథోత్సవం పోవడం)
04-04-2025 తేది : శుక్రవారం సాయంత్రం 4గంటలకు అమ్మవారి రథోత్సవము (రథోత్సవం రావడం)
05-04-2025 : శనివారం తేది: ఉదయం 7 గంటలకు వసంతోత్సవం జరుగును.




దాతలు డబ్బులు డి.డి.రూపంలోగాని, నగదు రూపంలోగాని దేవాలయ కార్యనిర్వాహణాధికారి చెల్లించి తగిన రశీదు పొందగలరు.
మహారాజ పోషకులు : రూ. 10,116/-లు ఆపైన
రాజ పోషకులు : రూ. 5,116/-లు
పోషకులు : రూ. 2,116/-లు
ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్, నందవరం.
A/c.No.91003445713,
IFSC Code No.APGB0003199

ఇట్లు : సదా అమ్మవారి సేవలో
జి.కామేశ్వరమ్మ
అసిస్టెంట్ కమీషనర్ & కార్యనిర్వాహణాధికారి
గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు ఆలయ అర్చకులు, వేద పండితులు & సిబ్బంది


# భారత్ పై దుందుడుకు వ్యాఖ్యలు చేసిన బంగ్లాదేశ్ తాత్కాలిక పాలకుడు మహ్మద్ యూనస్

బంగ్లాదేశ్ తాత్కాలిక పాలకుడు మహమ్మద్ యూనస్ చైనా పర్యటనలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈశాన్య భారతదేశంలోని ఏడు రాష్ట్రాలు భూపరివేష్టిత ప్రాంతాలని, బంగ్లాదేశ్ మాత్రమే సముద్రానికి సంరక్షకురాలు అని పేర్కొంటూ, తమ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టాలని చైనాను ఆహ్వానించారు. యూనస్ వ్యాఖ్యలు భారత రాజకీయ, రక్షణ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి.

యూనస్ మాట్లాడుతూ, "భారతదేశంలోని ఏడు రాష్ట్రాలకు సముద్ర మార్గం లేదు. ఈ ప్రాంతానికి బంగ్లాదేశ్ మాత్రమే సముద్ర సంరక్షకురాలు. కాబట్టి ఇది చైనా ఆర్థిక వ్యవస్థకు విస్తరణగా ఉపయోగపడుతుంది. ఇక్కడ వస్తువులు తయారు చేసి, చైనాకు తరలించవచ్చు. ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు కూడా ఎగుమతి చేయవచ్చు" అని అన్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆర్థిక సలహా మండలి సభ్యుడు సంజీవ్ సన్యాల్ ఈ వీడియోను ఎక్స్ (ట్విట్టర్)లో పంచుకుంటూ యూనస్ వ్యాఖ్యలపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు చైనా పర్యటనలో యూనస్ అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు.

# హెచ్‌సీఏ, ఎస్ఆర్‌హెచ్ వివాదం.. సీఎం సీరియస్

**విజిలెన్స్ విచారణకు ఆదేశం..**
**విచారణాధికారిగా కొత్తకోట**
**ఎస్ఆర్‌హెచ్‌ను వేధిస్తే సహించేది లేదని సీఎం హెచ్చరిక**
**ఉచితంగా కాదు.. డబ్బులకే అడిగాం.. హెచ్‌సీఏ వెల్లడి**
**ఇచ్చిన హామీని ఎస్ఆర్‌హెచ్ నిలబెట్టుకోలేదని ఆరోపణ**

**హైదరాబాద్, మార్చి 31** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ),ఆ సన్‌రైజర్స్ హైదరాబాద్(ఎసఆర్‌హెచ్) యాజమాన్యం మధ్య నెలకొన్న వివాదంపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్ అయ్యారు. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అందుకు కారకులైనవారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ వివాదంపై విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. కాంప్లిమెంటరీ పాసుల విషయంలో తమపై హెచ్‌సీఏ ఒత్తిడి తెస్తోందని, వేధింపులకు గురి చేస్తోందని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం ఆరోపించిన విషయం తెలిసిందే..! హెచ్‌సీఏ తీరు మారకపోతే.. హైదరాబాద్ నుంచి ఐపీఎల్ వేదికను మార్చుకుంటామని హెచ్చరించింది. దీంతో ఈ వివాదం ముదిరి.. సీఎం ద ృష్టికి వెళ్లింది. దీంతో.. ఆయన విచారణకు ఆదేశిస్తూ.. రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ కొత్తకోట శ్రీనివాసరెడ్డిని విచారణాధికారిగా నియమించారు. సమగ్ర విచారణ జరిపి, నివేదిక ఇవ్వాల్సిందిగా ఆయనను ఆదేశించారు. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని పాసుల కోసం ఎవరు ఇబ్బంది పెట్టినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూనిఫాం ఆఫీసర్లయినా, ఇతరులెవరైనా ఉపేక్షించేది లేదన్నారు. కాగా.. ఈ అంశంపై హెచ్‌సీఏ స్పందించింది. తాము కోటాకు మించి కాంప్లిమెంటరీ పాసులను ఎన్నడూ అడగలేదని పేర్కొంటూ.. సోమవారం ఓ ప్రకటనను విడుదల చేసింది. "హెచ్‌సీఏ క్లబ్ సెక్రటరీలకు ఇచ్చే పాసులు సరిపోక.. మరికొన్ని పాసులను డబ్బులిచ్చి కొనుగోలు చేయడానికి అవకాశమివ్వాలని కోరాం. అందుకు ఎస్ఆర్‌హెచ్ అంగీకరించింది. ఆ తర్వాత ఇలా ఈమెయిల్స్‌ను లీక్ చేయడం పద్ధతికాదు" అని ఆ ప్రకటనలో వివరించింది. స్టేడియంలో సీట్ల మార్పు సమయంలో.. ఆరెంజ్ రంగు సీట్లకు అయ్యే వ్యయంలో రూ.10 కోట్ల వరకు సీఎసఆర్ నిధుల కింద అందజేస్తామని సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు కమిటీ ముందు పేర్కొన్న ఎస్ఆర్‌హెచ్.. ఆ హామీని నిలబెట్టుకోలేదని ఆరోపించింది. ఆ నిధులను అడిగితే.. స్టేడియానికి రంగులు వేయడానికి ఖర్చుచేశామని చెప్పిన ఎస్ఆర్‌హెచ్.. పనుల వివరాలు మాత్రం చెప్పడం లేదని వివరించింది. ఇప్పటికైనా ఈమెయిల్ రాయబారాలను కట్టిపెట్టి, సమస్య పరిష్కారానికి హెచ్‌సీఏ కార్యవర్గంతో చర్చించేందుకు ముందుకు రావాలని ఎస్ఆర్‌హెచ్‌ను కోరింది.

# ఆఫ్ షోర్ మైనింగ్ టెండర్లు రద్దు చేయండి... ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ లేఖ

**ఆఫ్ షోర్ మైనింగ్ టెండర్లపై రాహుల్ స్పందన**
**సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుందని ఆందోళన**
**పర్యావరణ ప్రభావాలను అంచనా వేయకుండా**
**అనుమతులు ఎలా ఇస్తారని విమర్శలు**




కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవుల సముద్ర తీరాల్లో (ఆఫ్ షోర్ మైనింగ్) తవ్వకాలకు అనుమతిస్తూ జారీ చేసిన టెండర్లను రద్దు చేయాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ఆఫ్ షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు ప్రభావాలను క్షుణ?ంగా అంచనా వేయకుండా ప్రైవేట్ సంస్థలకు సముద్ర గనుల తవ్వకాల కేటాయింపులు చేయడం ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. "కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ తీరాల్లో సముద్ర గనుల తవ్వకాలకు కేంద్ర ప్రభుత్వం అనుమతించిన నిర?యాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను" అని ప్రధాన మంత్రికి రాసిన లేఖలో ఆయన పేర్కొన్నారు. పర్యావరణ ప్రభావాలను అంచనా వేయకుండా సముద్ర గనుల తవ్వకాల టెండర్లను జారీ చేసిన విధానానికి వ్యతిరేకంగా తీర ప్రాంత ప్రజలు నిరసన తెలుపుతున్నారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దీనివల్ల తమ జీవనోపాధి, జీవన విధానంపై ప్రభావం చూపుతుందని లక్షలాది మంది మత్స్యకారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని వివరించారు. 2023లో సవరించిన ఆఫ్ షోర్ ఏరియాస్ మినరల్ (డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్) చట్టంపై తీవ్ర అభ్యంతరాలు ఎదుర్కొన్నాయని రాహుల్ గాంధీ తెలిపారు. ఆఫ్ షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు, పగడపు దిబ్బలకు నష్టం మరియు చేపల నిల్వలు తగ్గిపోవడం వంటి ప్రతికూల ప్రభావాలు కలుగుతాయని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయని పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో భారీ అగ్ని ప్రమాదం

హైదరాబాద్‌లోని హయత్ నగర్‌లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. లక్ష్మీప్రియ కాలనీలో గల ఒక ప్లాస్టిక్ గోదాంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది రెండు ఫైరింజన్ల సహాయంతో మంటలను అదుపు చేస్తున్నారు. ఈ దురొటనలో దాదాపు రూ. 20 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు సమాచారం.

మంటల్లో కాలిపోయిన కారు నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెంశివారులో ఒక ఖరీదైన కారు అగ్నికి ఆహూతైంది. నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపై ప్రయాణిస్తుండగా కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.

# నాటి నిర్లక్ష్యానికి నేడు మూల్యం!

**గుంటూరు, మార్చి 31** రాజధాని అమరావతి విషయంలో గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యానికి ప్రస్తుత ప్రభుత్వం మూల్యం చెల్లించాల్సి వస్తోంది. ప్రభుత్వమేదైనప్పటికీ చెల్లించే డబ్బు ప్రజాధనం కావడమే ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే రాజధాని పరిధిలో జంగిల్ క్లియరెన్స్, సచివాలయ, ఐకానిక్ భవనాల వద్ద నీటి తొలగింపు పనులకు కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం.. ఇప్పుడు పైపులైను తొలగింపు పనులపై కూడా కోట్లు ఖర్చు చేయాల్సిన పరిస్థితి దాపురించింది.

**9 కి.మీ మేర దెబ్బతిన్న పైపులు** రాజధాని నిర్మాణంలో భాగంగా అప్పటి టీడీపీ ప్రభుత్వం భూగర్భ పైపులైను నిర్మాణం చేపట్టింది. గడచిన ఐదేళ్లలో వాటిని కూడా వైసీపీ సర్కారు పట్టించుకోకుండా వదిలేయడంతో నిర్వహణ కొరవడి పైపులు దెబ్బతిన్నాయి. సీడ్ యాక్సిస్ రోడ్డు నుంచి వెలగపూడి, ఐనవోలు వరకూ వేసిన 9 కి.మీ. మేర పైపులైను దెబ్బతింది. అత్యంత కీలకమైన పైపులైను దెబ్బతినడంతో దాన్ని తొలగించి, తిరిగి పైపులైను వేయాల్సిన పరిస్థితి రావడంతో ఖర్చు రెట్టింపయింది. దీనికి సంబంధించి కాంట్రాక్టు తీసుకున్న బీఎస్ఆర్ సంస్థ పది రోజులుగా ముమ్మరంగా పనులు నిర్వహిస్తోంది.

**వైసీపీ సర్కార్ నిర్లక్ష్యం!** 2014- 19 మధ్య అప్పటి టీడీపీ ప్రభుత్వం రాజధాని అమరావతి నిర్మాణ పనులు చేపట్టింది. దాదాపు 10వేల కోట్ల మేర ఖర్చు చేసి ప్రభుత్వ భవనాలతోపాటు మౌలిక సదుపాయాల కల్పన చేసింది. ఆ క్రమంలోనే రాజధాని పరిధిలో రహదారులు, అంతర్గత పైపులైను పనులు చేపట్టింది. 2019లో అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం ఆ పనులను పూర్తిగా పక్కనపెట్టేసి, నిర్లక్ష్యంగా వదిలివేసింది. దీంతో రాజధాని మొత్తం అడవిలా మారిపోయింది. ఆ అడవి కంప చెట్లను తొలగించడానికి ప్రభుత్వం అక్షరాల రూ.36.5 కోట్లు ఖర్చు చేయాల్సి వచ్చింది. అమరావతిలో ఐకానిక్ టవర్లుగా చెప్పుకుంటున్న సచివాలయ భవన సముదాయం, అసెంబ్లీ, హైకోర్టు భవనాలను పట్టించుకోకపోవడంతో వాటి పునాదుల్లో నీరు చేరింది.



ఐదేళ్లపాటు 18 అడుగుల లోతు మేర నీటిలో మునిగి ఉన్న నిర్మాణాలు పనికి వస్తాయో.. లేదో తెలుసుకోవడానికి నిపుణుల అధ్యయనాలు, పునాదుల్లో చేరిన నీటిని తొలగించడం కోసం కోట్లు ఖర్చు చేయాల్సి వచ్చింది. అవి రెండూ పూర్తవగానే పైపులైన్ల సమస్య తెరమీదకు వచ్చింది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com